25-09-25 Samayam_Layout 1 9/25/2025 3:17 AM Page 1

SAMAYAM

epaper.samayamdaily.net
APTEL/2006/18267
# సమయం
మన గొంతుకే.. మన పత్రిక
తెలుగు దినపత్రిక

సమయం
విలేకరులు కావలెను
ఫోన్ నెం : 99483 13985/ 89789 80131

సంపుటి: 18 | సంచిక: 365 | ఎడిటర్ : విక్రం కుమార్ | గురువారం 25 సెప్టెంబర్ 2025 | ప్రచురణ : హైదరాబాద్ | పేజీలు: 12 | వెల:రూ.5 |

## అమ్మవారి ఆశీస్సులతో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలో సాగాలి

అమ్మవారిని దర్శించుకోవడం దివ్యమైన అనుభూతి
దేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాలలో విజయవాడ ఒకటి
ఉపరాష్ట్రపతి సిపి రాధాకృష్ణన్



5

## ధ్వజారోహణంతో తిరుమల బ్రహ్మోత్సవాలు ప్రారంభం

శ్రీవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన చంద్రబాబు



5



గ్రూప్-1 విజేతలకు
## ఊరట

పునఃమూల్యాంకన ఆదేశాలపై స్టే
సింగిల్ జడ్జి ఉత్తర్వులు రద్దు చేసిన ధర్మాసనం
అక్టోబర్ 16కు విచారణ వాయిదా

.. వివరాలు 2లో






బీసీ రిజర్వేషన్లపై హైకోర్టులో
## పిటిషన్లు

- కొట్టివేసిన తెలంగాణ హైకోర్టు

.. 2లో



## గ్లోబల్ హెల్త్ కేర్ హబ్‌గా { హెచ్‌సీఏ హెల్త్‌కేర్' సంస్థ జీసీసీ ప్రారంభం }
# హైదరాబాద్

- సర్వీస్ ప్రారంభించిన శ్రీధర్ బాబు
- తెలంగాణను ఎంచుకోవడం గర్వకారణం

**హైదరాబాద్, సెప్టెంబర్ 24:** హైదరాబాద్‌ను 'గ్లోబల్ హెల్త్ కేర్ హబ్'గా తీర్చిదిద్దాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బా బు అన్నారు. ఆరోగ్య సంరక్షణలో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన 'హెచ్‌సీఏ హెల్త్‌కేర్' సంస్థ గ్లోబల్ క్యాపబిలిట సెంటర్ (జీసీసీ)ను ఆయన రాయదుర్గంలో బుధవారం లాంఛ నంగా ప్రారంభించారు. 'హెచ్‌సీఏ హెల్త్‌కేర్ ప్రధానంగా అమెరికా, యూకేలలో కార్యక లాపాలను నిర్వహిస్తోంది. ఈ సంస్థకు 190 ఆసుపత్రులు, 2,400 కేర్ సైట్లు ఉన్నాయి. మొత్తం 3.16 లక్షల మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. ఈ ఫార్చ్యూన్ 100 కంపెనీ వార్షిక ఆదాయం 70 బిలియన్ డాలర్లు అని ఈ సందర్భంగా ఆయన వివరించారు. ఇలాంటి దిగ్గజ సంస్థ అమెరికా వెలుపల భారత్‌లో తన మొదటి జీసీసీని ఏర్పాటు చేసేందుకు తెలంగాణను ఎంచుకోవడం మనందరికీ గర్వకారణం అన్నారు.

మిగతా 2 లో




2

ఇందిరమ్మ లబ్ధిదారులకు
## నిధులు

ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు రూ. 1612.37 కోట్లు విడుదల చేసినట్లు హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ తెలిపారు.

## బీహార్‌కు కేంద్రం వరాల జల్లు

ఎన్నికల దృష్ట్యా పలు ప్రాజెక్టులకు ఆమోదం
రూ.6వేల కోట్ల విలువైన రైల్వే, రహదారి అభివృద్ధి ప్రాజెక్టులు
దేశవ్యాప్తంగా ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో 5023 ఎంబీబీఎస్ సీట్ల పెంపు
కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు



4

అసెంబ్లీ ఎన్నికల వేళ బిహార్‌పై కేంద్ర ప్రభుత్వం వరాల జల్లు కురిపించింది. రాష్ట్రంలో సుమారు రూ.6వేల కోట్ల విలువైన రైల్వే, రహదారి అభివృద్ధి ప్రాజెక్టులకు ఆమోదం తెలిపింది. దీంతో పాటు దేశవ్యాప్తంగా వైద్యవిద్య సీట్ల పెంపునకు కేంద్రం ఆమోద ముద్ర వేసింది. ప్రధాని మోదీ అధ్యక్షతన జరిగిన ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ- సమావేశంలో తీసుకున్న కీలక నిర్ణయాలకు సంబంధించిన వివరాలను కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు.

## బీహార్ ఎన్నికలతో మోడీ పాలనకు ముగింపు

అభివృద్ధి, సంక్షేమాన్ని కోరుకుంటున్న ప్రజలు
ఎన్‌డీఏలో తారాస్థాయికి అంతర్గత కలహాలు
కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో ఖర్గే



4

## ఆర్టీసీలో ఏఐ వినియోగం

- మరింత వేగంగా సేవలకు నిర్ణయం
- ఏఐ వినియోగం కోసం ప్రత్యేక టీమ్ ఏర్పాటు
- యాజమాన్యానికి మంత్రి పొన్నం అభినందన

02





02

## పహల్గామ్ ఉగ్రవాదులకు సహకరించిన వ్యక్తి అరెస్ట్



## కృష్ణా జలాలపై పరస్పర విరుద్ధ ప్రకటనలు

- ఉత్తమ్, రేవంత్ మాటలకు పొలికేది
- చెరో మాట మాట్లాడుతూ పోతే ఎలా
- ఆల్మట్టి ఎత్తుపై ఎందుకు స్పందించరు
- కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ హరీష్ రావు

3 లో


టీడీపీ ప్రభుత్వ వేధింపులపై
## వైసీపీ డిజిటల్ బుక్

అధికారంలోకి వచ్చాక లెక్క తేలుస్తాం
పార్టీ కార్యాలయంలో ప్రారంభించిన జగన్
నారా లోకేశ్ రెడ్ బుక్‌కు కౌంటర్‌గా రూపకల్పన
తిరిగి అధికారంలోకి వచ్చాక లెక్కలు సరిచేస్తామన్న మాజీ సీఎం
ఫిర్యాదుల కోసం వెబ్‌సైట్, ఐవీఆర్ఎస్ నంబర్ ఏర్పాటు
15 నెలల కూటమి పాలనపై తీవ్ర విమర్శలు చేసిన జగన్

05

టీడీపీ కూటమిపై వైసీపీ రాజకీయ దాడిని ముమ్మరం చేసింది. తమ కార్యకర్తలపై అక్రమ కేసులు, వేధింపులను నమోదు చేసేందుకు 'డిజిటల్ బుక్' పేరుతో ఒక కొత్త కార్యక్రమాన్ని ప్రారంభించింది.





# గ్రూప్-1 విజేతలకు ఊరట

## పునఃమూల్యాంకన ఆదేశాలపై స్టే

## సింగిల్ జడ్జి ఉత్తర్వులు రద్దు చేసిన ధర్మాసనం

**హైదరాబాద్, సెప్టెంబర్ 24:** గ్రూప్-1 పరీక్షలను రద్దు చేయాలని సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పుపై హైకోర్టు స్టే విధించింది. ఈ అంశంలో టీజీపీఎస్సీకి హైకోర్టులో ఊరట లభించింది. సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పుపై హైకోర్టు డివిజన్ బెంచ్ స్టే విధించింది. గ్రూప్-1 నియామకాలు చేపట్టుకోవచ్చని స్పష్టం చేసింది. అనంతరం తదుపరి విచారణను వచ్చేనెల 16కి వాయిదా వేసింది.గ్రూప్-1 తుది మార్కుల జాబితా, జనరల్ ర్యాంకింగ్స్‌ను రద్దు చేస్తూ ఇటీవల సింగిల్ బెంచ్ తీర్పు వెలువరించింది. మెయిన్స్ జవాబు పత్రాలను 8 నెలల్లో పునఃమూల్యాంకనం చేయించాలని.. లేదంటే పరీక్షలను రద్దు చేసి మళ్లీ నిర్వహించాలని ఆదేశించింది. సింగిల్ బెంచ్ తీర్పుపై టీజీపీఎస్సీ డివిజన్ బెంచ్‌లో అప్పీల్ చేసింది. దీనిపై హైకోర్టులో బుధవారం విచారణ జరిగింది. పిటిషన్ విచారణ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఏజీ సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపించారు. తుది మార్కుల జాబితా, జనరల్ ర్యాంకింగ్ లిస్ట్‌ను సింగిల్ బెంచ్ రద్దు చేసింది. మెయిన్స్ పత్రాలను పునఃమూల్యాంకనం చేయాలని ఆదేశించింది. 8 నెలల్లోపు చేయకపోతే మెయిన్స్ పరీక్షలు మళ్లీ నిర్వహించాలని స్పష్టం చేసింది. 2011లో గ్రూప్-1 నిర్వహించారు. ఆ తర్వాత 2022లో నిర్వహిస్తే సుప్రీంకోర్టు రద్దు చేసింది. 14 ఏళ్ల తర్వాత గ్రూప్-1 నియామకాలు జరుగుతున్నాయి. ఈ సమయంలో ప్రక్రియను సింగిల్ బెంచ్ రద్దు చేసింది. తెలుగులో మెయిన్స్ జవాబులు రాసిన వారిపట్ల పక్షపాతం చూపించారనడానికి ఎలాంటి ఆధారాలు లేవని కోర్టుకు ఏజీ తెలిపారు. దీనిపై సీజే జస్టిస్ అపరేశ్‌కుమార్ సింగ్ స్పందిస్తూ మాల్ ప్రాక్టీస్, పేపర్ లీక్‌లాంటి ఘటనలు ఏమైనా చోటు-చేసుకున్నాయా? పక్షపాతం చూపించారనడానికి ఏమైనా ఆధారాలున్నాయా? అని ఏజీని ప్రశ్నించారు. ఎలాంటి ఆధారాలు చూపించలేకపోయారని ఆయన తెలిపారు. ఏపీలో నిర్వహించిన గ్రూప్స్ పరీక్షల్లో తెలుగులో రాసిన అభ్యర్థులు తక్కువగా ఎంపికయ్యారని చెప్పారు. కోఠి మహిళా విశ్వవిద్యాలయంలో పురుషులకు వాష్‌రూమ్‌లు లేవని.. అందుకే ఆ రెండు కేంద్రాల్లో మహిళలకు మాత్రమే కేటాయించామని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. దివ్యాంగులను దృష్టిలో ఉంచుకుని వాళ్లకు సమీపంలోని కేంద్రాలు కేటాయించామన్నారు. ప్రిలిమ్స్, మెయిన్స్‌కు వేర్వేరు హాల్ టికెట్లు-జారీ చేయడాన్ని సైతం తప్పుబట్టారని ఏజీ తెలిపారు. హాల్ టికెట్ల జారీ విషయంలో టీజీపీఎస్సీకి అధికారం ఉంటుందని.. పరీక్ష కేంద్రాల కేటాయింపును తప్పుబట్టలేమని సీజే అన్నారు. అనంతరం సింగిల్ బెంచ్ తీర్పుపై స్టే విధిస్తూ డివిజన్ బెంచ్ ఆదేశాలు ఇచ్చింది. తుది తీర్పునకు లోబడే నియామకాలు ఉంటాయని సీజే జస్టిస్ ఏకే సింగ్ స్పష్టం చేశారు. డివిజన్ బెంచ్ స్టే విధించడంతో గ్రూప్-1 ర్యాంకర్లకు ఊరట లభించింది. ఈ తీర్పుతో పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు.

# బీసీ రిజర్వేషన్లపై హైకోర్టులో పిటిషన్లు

## కొట్టివేసిన తెలంగాణ హైకోర్టు

**హైదరాబాద్, సెప్టెంబర్ 24:** బీసీ రిజర్వేషన్లపై దాఖలైన పిటిషన్లను తెలంగాణ హైకోర్టు కొట్టి వేసింది. 42 శాతం రిజర్వేషన్లు బీసీలకు కేటాయిస్తూ ప్రభుత్వం తెస్తున్న జీవోపై హైకోర్టులో రెండు పిటిషన్లు దాఖలయ్యాయి. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సరికాదని పిల్ దాఖలు కాగా.. బుధవారం హైకోర్టులో విచారణ జరిగింది. ఈ క్రమంలో పిటిషనర్లపై న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. పత్రికల్లో కథనాల ఆధారంగా పిల్ ఎలా వేస్తారని హైకోర్టు ధర్మాసనం ప్రశ్నించింది. సుప్రీంకోర్టు నిబంధనల ప్రకారం పత్రికల్లో వచ్చిన వార్తలను పరిగణలోకి తీసుకోలేమని స్పష్టం చేస్తూ.. రిజర్వేషన్ల అంశంపై దాఖలైన పిటిషన్లను కొట్టివేస్తూ హైకోర్టు ఉత్తర్వుల జారీ చేసింది. రిజర్వేషన్లు 50శాతం మించకుండా ఆదేశాలు ఇవ్వాలని, 42శాతం బీసీ రిజర్వేషన్లపై ప్రభుత్వ చేస్తున్న ప్రయత్నాలు అడ్డుకోవాలని హైకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. రిజర్వేషన్లు 50 శాతానికి మించితే స్థానిక సంస్థల్లో ఇతర వర్గాలకు అన్యాయం జరుగుతుందని పిటిషనర్లు పేర్కొన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్స్ ఇస్తే 50 శాతం దాటుతుందని.. సుప్రీంకోర్టు తీర్పు, పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం 50 శాతం మించకూడదని పిటిషన్లు వేశారు. దీనిపై విచారణ జరిపిన హైకోర్టు.. ఆ రెండు పిటిషన్లను కొట్టివేసింది.

# బీఆర్ఎస్‌లోకి శంషాబాద్ బీజేపీ నేత



**హైదరాబాద్, సెప్టెంబర్ 24:** శంషాబాద్ మున్సిపాలిటీలో బీజేపీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. మున్సిపాలిటీలో బీజేపీ సీనియర్ నాయకుడిగా ఉన్న కొలను ప్రదీప్ రెడ్డి బీఆర్ఎస్‌లో చేరారు. తెలంగాణ భవన్‌లో పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయనకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. శంషాబాద్ ప్రాంతంలో ప్రదీప్ రెడ్డికి ఉన్న మంచి పేరు, ప్రజల్లో ఆయనకు ఉన్న ఆదరణ పార్టీకి మరింత బలం చేకూరుస్తుందని ఈ సందర్భంగా కేటీఆర్ అన్నారు. కొలను ప్రదీప్ రెడ్డితో పాటు ఆయన అనుచరులు, అభిమానులు కూడా బీఆర్ఎస్‌లో చేరారు.

# ఈడీ విచారణకు సోనూసూద్

**న్యూఢిల్లీ,సెప్టెంబర్24 :** బాలీవుడ్ నటుడు సోనూ సూద్ బుధవారం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ విచారణకు హాజరయ్యారు. నిషేధిత బెట్టింగ్ యాప్‌లకు ప్రచారం చేసిన కేసులో విచారణకు రావాలని ఈడీ గతంలో సోనూ సూద్‌కి సమన్లు జారీ చేసింది. అయితే కొన్నిరోజులుగా పంజాబ్‌లోనే ఉండి వరద బాధితులకు అండగా నిలిచిన సోనూ తాజాగా ఢిల్లీలోని ఈడీ కార్యాలయానికి చేరుకున్నారు. విచారణలో భాగంగా.. బెట్టింగ్ యాప్‌ల ప్రచారం వాటితో సోనూ సూద్‌కి ఉన్న సంబంధాలు ప్రచారానికి తీసుకున్న డబ్బుల గురించి అధికారులు ఆయనను ప్రశ్నిస్తున్నట్లు- సమాచారం. ఈ కేసులో ఇప్పటికే పలువురు సినీ, క్రీడా ప్రముఖులను ఈడీ విచారించింది. ఇటీ-వల సురేశ్ రైనా, యువరాజ్ సింగ్, నటి మంచు లక్ష్మి, నటు-డు విజయ్ దేవరకొండ, రానా కూడా విచారణకు హాజరయ్యారు. చట్టవిరుద్ధమైన బెట్టింగ్ కార్యకలాపాలను ప్రోత్సహించడం, నల్లధనం లావాదేవీలకు సంబంధించిన ఆరోపణలపై ఈడీ దర్యాప్తు చేస్తోంది. ఇందులో భాగంగానే పలువురు సెలబ్రిటీలను ఈడీ ప్రశ్నిస్తోంది.

# గ్లోబల్ హెల్త్ కేర్ హబ్‌గా హైదరాబాద్

మొదటి పేజీ తరువాయి

ఇది హైదరాబాద్‌కు ఉన్న ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, అత్యుత్తమ నైపుణ్యం కలిగిన మానవ వనరులకు నిదర్శనం అని పేర్కొన్నారు. 4 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు- చేసిన ఈ కేంద్రంలో హెచ్ సీఏ హెల్త్ కేర్ 75 మిలియన్ డాలర్ల (సుమారు రూ. 620 కోట్లు-) పెట్టుబడి పెట్టనుందని తెలిపారు. ఈ జీసీసీ కేవలం ఉపాధి అవకాశాలను సృష్టించడమే కాకుండా ఆరోగ్య సంరక్షణలో నాణ్యత, నూతన ఆవిష్కరణలను ప్రోత్సహిస్తుందన్నారు. ఐటీ-, సప్లై చైన్, ప్రొక్యూర్‌మెంట్, మానవ వనరులు, ఫైనాన్స్, అకౌంటింగ్ తదితర విభాగాల్లో ప్రస్తుతం 1200 మందికి, 2026 నాటికి 3 వేల మందికి కొత్తగా ఉద్యోగాలు లభిస్తాయని చెప్పారు. హైదరాబాద్ గ్లోబల్ హెల్త్‌కేర్, ఫార్మాస్యూటికల్స్, లైఫ్ సైన్సెస్ రంగాలకు ముఖద్వారంగా ఎదుగుతోందని, ప్రపంచ స్థాయి ఆసుపత్రులు, 800కు పైగా ఫార్మా కంపెనీలు, ప్రముఖ గ్లోబల్ లైఫ్ సైన్సెస్ జీసీసీలు, అత్యుత్తమ ఆరోగ్య సంరక్షణ మౌలిక సదుపాయాలతో గ్లోబల్ హెల్త్ కేర్ హబ్ గా రూపాంతరం చెందుతోందని వివరించారు. అత్యున్నత ప్రమాణాలను పాటిస్తూనే సరసమైన ఆరోగ్య సంరక్షణను ప్రపంచానికి అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ సీఎస్ సంజయ్ కుమార్, తెలంగాణ లైఫ్ సైన్సెస్ డైరెక్టర్ శక్తి నాగప్పన్, ఐటీ- సలహాదారు సాయికృష్ణ, హెచ్ సీఏ హెల్త్ కేర్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్, చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ మైక్ మార్క్, గ్లోబల్ క్యాపబిలిటీ- సెంటర్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఎమిలీ డంకన్, హైదరాబాద్ సెంటర్ హెడ్, వైస్ ప్రెసిడెంట్ అతుల్ కపూర్ తదితరులు పాల్గొన్నారు. హెచ్ సి ఏ హెల్త్‌కేర్ ఓ ప్రముఖ అమెరికన్ హెల్త్‌కేర్ సర్వీసెస్ ప్రొవైడర్‌గా హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తుంది. 4 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించబడిన ఈ కేపబిలిటీ- సెంటర్‌లో ఆర్టిఫిషియల్ ఇం-టె-లిజెన్స్ , మెషిన్ లెర్నింగ్, డేటా సైన్స్, అనలిటిక్స్ రంగాలలో ప్రతిభావంతులను తీర్చిదిద్దడంపై దృష్టి సారించనుంది. కాగా జీసీసీ, హెచ్ సి ఏ హెల్త్‌కేర్ కెపబిలిటీ సెంటర్ గ్లోబల్ ఆపరేషన్స్‌కు కీలకమైన హబ్‌గా పని చేస్తుంది. టెక్నలాజికల్ ఆవిష్కరణలను ప్రోత్సహించి అధిక నాణ్యత గల హెల్త్‌కేర్ అందించేందుకు ఈ సెంటర్ దన్నుగా పని చేయనుంది. 2025 చివరి నాటికి హెచ్‌సీఏ హెల్త్ కేర్ గ్లోబర్ కేపబిలిటీ- సెంటర్ హైదరాబాద్‌లో 75 మిలియన్ డాలర్ల పెట్టుబడి లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ఒక్క ఏడాదిలోనే 1,200 మందికి ఉద్యోగ అవకాశాలు 2026 నాటికి మరో 3 వేల మందికి జాబ్స్ రానున్నాయి.



# ఆర్టీసీలో ఏఐ వినియోగం

## మరింత వేగంగా సేవలకు నిర్ణయం • ఆర్టీసీకి మంత్రి పొన్నం అభినందన




**హైదరాబాద్,సెప్టెంబర్ 24:** అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో తమ సేవలను మెరుగు పరుచుకునేందుకు ఆర్టిసి మరో గొప్ప అడుగు వేసింది. అన్ని రంగాలను ప్రభావితం చేస్తున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ను విస్తృతంగా వినియోగించాలని నిర్ణయించింది. తమ ఉత్పాదకత పెంపు, సిబ్బంది పనితీరు, ఆరోగ్య స్థితి పర్యవేక్షణ, ఖర్చుల తగ్గింపు, రద్దీకి అనుగుణంగా సర్వీసుల ఏర్పాటుతో పాటు- సేవలను మరింత ప్రజానుకూలంగా తీర్చిదిద్దడమే ఈ నిర్ణయానికి ప్రధాన ఉద్దేశం. దేశంలోనే తొలిసారిగా ఎఐ వినియోగించిన ప్రజా రవాణా సంస్థగా తెలంగాణ ఆర్‌టిసి నిలిచింది. ఎఐ ప్రాజెక్టు అమలుకు హన్స ఈక్విటీ- పార్ట్‌నర్స్ ఎల్‌ఎల్‌పి అనే సంస్థ ఆర్‌టిసికి తోడ్పాటు- అందిస్తోంది. సాంకేతిక పరిజ్ఞానం, నైపుణ్యం, ప్రణాళికాబద్ధమైన అమలు వ్యూహాలను అందించి, అన్ని డిపోల్లో సులభంగా అమలు జరిగేలా ఆ సంస్థ సహకరిస్తోంది. సంస్థలో ఎఐ వినియోగం కోసం ఒక ప్రత్యేక టీంను యాజమాన్యం ఏర్పాటు చేసింది. సాంకేతిక పరిజ్ఞానంపై ఆసక్తి, అవగాహన ఉన్న అధికారులను గుర్తించి ఆ టీంలో ప్రాధాన్యం ఇచ్చింది. ఎఐ వాడకంపై ఆ టీమ్‌కు హన్స ఈక్విటీ- పార్ట్‌నర్స్ శిక్షణ ఇస్తోంది. ఎఐ ప్రాజెక్టులో భాగంగా మొదట 40 వేల మంది సిబ్బంది ఆరోగ్య స్థితిని పర్యవేక్షిస్తున్నారు. గ్రాండ్ హెల్త్ ఛాలెంజ్ లో భాగంగా ఉద్యోగులకు చేసిన వైద్య పరీక్షల ఆధారంగా ఆరోగ్య పరిస్థితిని ఎఐ, మెషిన్ లెర్నింగ్ సహకారంతో అంచనా వేస్తున్నారు. మొదట పైలట్ ప్రాజెక్టుగా ఆరు డిపోల్లో అమలు చేయగా మంచి ఫలితాలు వచ్చాయి. ప్రస్తుతం అన్ని డిపోల్లోనూ ఈ ప్రాజెక్టును అమలు చేస్తున్నారు. త్వరలోనే ఎఐ ద్వారా ఆటోమెటిక్ షెడ్యూలింగ్‌ను సంస్థ ప్లాన్ చేస్తోంది. రోజు, తిథి, పండుగులు, వారాల్లో ఎఐ మెషిన్ లెర్నింగ్ సహకారంతో ప్రయాణికుల రద్దీని అంచనా వేసి ఆ మేరకు బస్సులను సంస్థ ఏర్పాటు- చేయనుంది. ఆర్‌టిసిలో ఎఐ ప్రాజెక్ట్ అమలు తీరు గురించి డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ సచివాలయంలో ఇటీవల రవాణా, బిసి సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్‌కి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సంస్థ ఉన్నతాధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, ఆర్‌టిసి ఎండి, విసి సజ్జనార్, ఆర్‌టిసి ఉన్నతాధికారులు పాల్గొన్నారు.తమ పనితీరు మెరుగుపరచుకోడానికి ఎఐని వినియోగించుకోవడం పై మంత్రి పొన్నం ప్రభాకర్ సంతోషం వ్యక్తం చేశారు. ఆర్‌టిసి ఉన్నతాధికారుల కృషిని అభినందించారు.ప్రపంచంలో ప్రస్తుతం ఎఐ ప్రభావితం చేయని రంగమే లేదని, రవాణా వ్యవస్థలో మార్పులను గుర్తించి ప్రజల రవాణా అవసరాలకు అనుగుణంగా ఎఐని వినియోగించుకోవాలని భావించడం గొప్ప విషయమని ఆయన అన్నారు. ఈ ఎఐ ప్రాజెక్ట్ అమలుకు సమష్టిగా పనిచేసి ఆర్‌టిసి మరింత అభివృద్ధి సాధించేలా అధికారులందరూ కృషి చేయాలని సూచించారు. సంస్థ అభివృద్ధిలో భాగస్వాములుగా పనిచేస్తూ 2021 నుంచి కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద ఎస్‌డిపి అమలు, ఎఐ ప్రాజెక్ట్ రూపకల్పనలో విశేషంగా తోడ్పడిన హన్స ఈక్విటీ-పార్ట్‌నర్స్ ఎల్‌ఎల్‌పికి చెందిన త్రినాథబాబు, సునీల్ రేగుళ్లను మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేకంగా అభినందించి, సన్మానించారు. సంస్థను భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా బలోపేతం చేసేందుకే ఎఐ ప్రాజెక్టు అమలు చేస్తున్నామని ఆర్‌టిసి ఎండి సజ్జనార్ తెలిపారు. ఎఐ వినియోగం వల్ల సేవల్లో మరింత వేగం, కచ్చితత్వం, స్పష్టత ఉంటు-ందని ఆయన వివరించారు. ప్రయాణికుల అవసరాలు, ట్రాఫిక్ పరిస్థితులను బట్టి స్మార్ట్ షెడ్యూలింగ్ సాధ్యమవుతుందని చెప్పారు. ప్రజా రవాణా రంగంలో సాంకేతికతను వినియోగించి దేశంలోనే తొలి మోడల్‌గా టిజిఎస్ ఆర్‌టిసి నిలవడం గర్వకారణమని అన్నారు.ఈ సమావేశంలో సంస్థ ఈడీలు మునిశేఖర్, ఖుష్రోషా ఖాన్, వెంకన్న, రాజశేఖర్, సిటిఎం శ్రీదేవి, సిపిఎం ఉషాదేవి, సిఈఐటి శ్రీదేవి తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఆత్మహత్య చేసుకున్న నీట్ టాపర్

**ముంబై,సెప్టెంబర్ 24:** మెడిసిన్ చదవడం ఇష్టం లేక టాప్ విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన మహారాష్ట్రలోని చంద్రాపూర్ జిల్లాలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... అనురాగ్ అనిల్ బోకర్ అనే విద్యార్థి నీట్ ఎగ్జామ్‌లో 99.9 శాతం మార్కులు వచ్చాయి. నీట్‌లో ఓబిసి కేటగిరిలో 1475 ర్యాంకు సాధించాడు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రం గోరఖ్‌పూర్ ప్రాంతంలో ఓ ఎంబిబిఎస్ కాలేజీలో అడ్మిషన్ పొందేటందుకు వెళ్లాల్సి ఉండగా అతడు ఇంట్లోనే ఉరేసుకున్నాడు. తాను వైద్య వైద్య అభ్యసించడం ఇష్టం లేకనే ఆత్మహత్య చేసుకున్నానని సూసైడ్ లేఖలో పేర్కొన్నాడు.



# ఇందిరమ్మ లబ్దిదారులకు నిధులు

## రూ. 1612.37 కోట్ల రూపాయలను విడుదల

**హైదరాబాద్,సెప్టెంబర్ 24 :** ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా లబ్ధిదారులకు రూ. 1612.37 కోట్ల రూపాయలను విడుదల చేసినట్లు- హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరక్టర్ వి.పి.గౌతం తెలిపారు. అర్హులైన పేదలందరికీ సొంత ఇంటి వసతి కల్పించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తున్నదనీ, ఈ పథకంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 2.12 లక్షల ఇళ్ల పనులు ప్రారంభం కాగా, ఇంతవరకు సుమారు ఒక లక్షా యాభై వేలకు పైగా చెల్లింపులు చేసినట్లు-ఆయన బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇంటి నిర్మాణపు పనుల దశలను బట్టి లబ్ధిదారులకు విడతల వారీగా మొత్తం 5 లక్షల రూపాయలను వారి ఖాతాల్లో నేరుగా జమ చేస్తున్నామని వివరించారు.లబ్ధిదారుల్లో ఎవరికైనా బిల్లు మొత్తం జమ కానిపక్షంలో, వారు తమ అక్కౌంట్ ఉన్న బ్యాంకుకు వెళ్లి ఆధార్ నెంబర్ ను ఖాతాకు అనుసంధానించుకోవాలని ఆయన సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 12 వేల పైచిలుకు గ్రామాలు, సుమారు 4 వేల మున్సిపల్ వార్డుల్లో ఇందిరమ్మ ఇండ్ల పనులు జోరుగా సాగుతున్నాయని, అనేక ప్రాంతాల్లో ప్రతినిత్యం ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశ కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. పూర్తి పారదర్శకమైన విధానంతో, అధునాతన టెక్నాలజీని వినియోగించుకుంటూ ప్రతి సోమవారం నాడు లబ్ధిదారుల ఖాతాలకు నేరుగా డబ్బులు జమ చేస్తున్నామన్నారు. అందులో భాగంగా ఈ వారంలోనే (24 ÷ూ।÷ౌ నాటికి) రికార్డు స్థాయిలో 17 వేల ఇండ్ల పురోగతికి సంబంధించిన బిల్లుల నిమిత్తం రూ.188.35 కోట్లను లబ్ధిదారులకు విడుదల చేసినట్లు తెలిపారు.

# పహల్గామ్ ఉగ్రవాదులకు సహకరించిన వ్యక్తి అరెస్ట్

**శ్రీనగర్,సెప్టెంబర్ 24:** జమ్ముకాశ్మీర్ లోని పహల్గామ్ ఉగ్రవాద దాడి కేసులో టెర్రరిస్టులకు సహకరించిన వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఏప్రిల్ 22న పహల్గామ్ సమీపంలోని బైసాన్ లోయలో 26 మంది పర్యాటకులను ఉగ్రవాదులు దారుణంగా హత్య చేసిన సంఘటన తెలిసిందే. అయితే, ఈ దాడి చేసిన ఉగ్రవాదులకు సహకరించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న లష్కరే తోయిబా కార్యకర్తను బుధవారం జమ్మూ కాశ్మీర్ పోలీసులు అరెస్టు చేశారు. ఆపరేషన్ మహాదేవ్ సమయంలో స్వాధీనం చేసుకున్న ఉగ్రవాదుల ఆయుధాలు, ఇతర సామగ్రిని వివరంగా విశ్లేషించిన తర్వాత.. ఉగ్రవాదుల కదలికను సులభతరం చేయడంలో అతని పాత్ర ఉందని నిర్ధారించిన పోలీసులు అతడిని అరెస్టు చేసినట్లు తెలిపారు. నిందితుడిని కుల్గాం జిల్లాకు చెందిన 26 ఏళ్ల మహ్మద్ యూసుఫ్ కటారియాగా గుర్తించారు. అతను సీజనల్ టీచర్‌గా పని చేస్తున్నాడని అధికారిక వర్గాలు తెలిపాయి. కటారియా సహచరులను గుర్తించేందుకు, విస్తృత ఎల్‌ఇటి నెట్‌వర్క్‌ను నిర్వీర్యం చేసేందుకు తదుపరి దర్యాప్తు జరుగుతోందని పోలీసులు తెలిపారు.

# తెలంగాణ తల్లి ఫ్లైఓవర్‌గా తెలుగుతల్లి ఫ్లై ఓవర్

## జీహెచ్ఎంసీ స్టాండింగ్ కౌన్సిల్ తీర్మానం



**హైదరాబాద్, సెప్టెంబర్ 24:** తెలుగుతల్లి ఫ్లై ఓవర్ పేరును తెలంగాణ తల్లి ఫ్లై ఓవర్‌గా మార్చాలని జిహెచ్ఎంసి నిర్ణయించింది. తెలంగాణ తల్లి ఫ్లైఓవర్ గా నామకరణం చేస్తూ కార్పొరేషన్‌కు సిఫార్సు చేయాలని జీహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సమావేశం ఆమోదించింది. నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అధ్యక్షతన బుధవారం స్టాండింగ్ కమిటీ సమావేశం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూంలో జరిగింది. కమిటీ సమావేశంలో 14 ఎజెండా అంశాలు, 10 టేబుల్ ఐటమ్‌లకు స్టాండింగ్ కమిటీ- ఆమోదం తెలిపింది. ఈ సమావేశంలో జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్‌వి కర్ణన్, స్టాండింగ్ కమిటీ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

25-09-25 Samayam_Layout 1 9/25/2025 3:17 AM Page 3



# బీజేపీ క్రమంగా బలపడుతోంది

మొదటి పేజీ తరువాయి

ఇచ్చారని కాంగ్రెస్, కేసీఆర్ తెచ్చారని బీఆర్ఎస్ చెబుతున్నాయని.. కానీ, పార్లమెంట్‌లో బిల్లుకు బీజేపీ మద్దతు ఇవ్వడం వల్లే తెలంగాణ వచ్చిందని ఆయన స్పష్టం చేశారు. ఉద్యమ సమయంలో ఆత్మహత్యలకు కాంగ్రెస్ కారణమని ఆరోపించారు. గత పదేళ్లుగా పాలకులు మాటలతో మభ్యపెట్టారని, కాంగ్రెస్ ఇచ్చిన ఏ ఒక్క డిక్లరేషన్ కూడా అమలు కాలేదని విమర్శించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించాయని, గ్రూప్–1 పోస్టులను భర్తీ చేయలేకపోతున్నాయని అన్నారు. అలాగే బీసీలను కాంగ్రెస్ మోసం చేసిందని, అయితే కేంద్రంలో మోడీ ప్రభుత్వం విశ్వకర్మ పథకం తెచ్చిందని తెలిపారు. 42 శాతం రిజర్వేషన్లకు బీజేపీ మద్దతు ఇస్తుందని, జీఓ ఇస్తే తాము కూడా మద్దతు ఇస్తామని హామీ ఇచ్చారు. జీఎస్టీ వల్ల అన్ని వర్గాల ప్రజలకు లాభం చేకూరిందని, నిత్యావసరాలు తక్కువ ధరలకు దొరకడానికి మోడీయే కారణమని చెప్పారు. ఆయుష్మాన్ భారత్, కిసాన్ సమ్మాన్ వంటి కేంద్ర పథకాలు తెలంగాణలో ప్రజలకు చేరడం లేదని ఆరోపించారు. రాష్ట్రానికి 12 లక్షల కోట్ల రూపాయలు వచ్చాయని తెలిపారు. ఇంకా.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని లోటు– చేసిందని, ఇప్పుడు కాంగ్రెస్



కూడా అదే పని చేస్తుందని విమర్శించారు. ఎరువుల కొరత రాష్ట్ర ప్రభుత్వ పరిపాలనా లోపమేనని అన్నారు. ఆఫీస్ బేరర్లు హైదరాబాద్‌ను వదిలి గ్రామాలకు వెళ్లి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని, కేంద్రం చేస్తున్న పనులను ప్రజలకు వివరించాలని పిలుపునిచ్చారు. ఇక రాష్ట్రంలోని స్థానిక ఎన్నికలను ఆపొద్దని, వాటిలో బీజేపీ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కిషన్ రెడ్డి నాయకత్వంలో వంద శాతం బీజేపీ గెలుస్తుందని తెలిపారు. రేవంత్ రెడ్డికి ఆట చేతగాక కిషన్ రెడ్డిపై మాట్లాడుతున్నారని విమర్శించారు.

# గిగ్ వర్కర్లకు ద్రోహం చేసిన కాంగ్రెస్

- ఎన్నికల ముందు హామీ ఇచ్చి మోసం
- వారి సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తాం
- గిగ్ వర్కర్లకు కేటీఆర్ భరోసా



**హైదరాబాద్, సెప్టెంబర్ 24 :** గిగ్ వర్కర్స్‌కు కాంగ్రెస్ పార్టీ తీరని ద్రోహం చేసిందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ అన్నారు. అభయ హస్తం డిక్లరేషన్‌లో గిగ్, ప్లాట్‌ఫాం కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ప్రచారంలో గిగ్ వర్కర్స్ కోసం ప్రత్యేక డిక్లరేషన్ విడుదల చేసిన కాంగ్రెస్ పార్టీ.. అధికారంలోకి వచ్చాక వారిని పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. తెలంగాణ గిగ్ అండ్ ప్లాట్‌ఫాం వర్కర్స్ యూనియన్ సభ్యులు బుధవారం తెలంగాణ భవన్‌లో కేటీఆర్‌ను కలిశారు. తాము ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల్లో ఒక్కటి కూడా అమలు చేయడం లేదని అన్నారు. గిగ్ వర్కర్స్‌కు అండగా ఉంటామన్న కేటీఆర్... వారి సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వాన్ని నిలదీస్తామని చెప్పారు. కాంగ్రెస్ హామీ ఇచ్చినట్లు– గిగ్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు–, బీమాతో కూడిన సామాజిక భద్రత, సరైన వేతనాలతో పాటు– మరణించిన కార్మికులకు పరిహారం చెల్లింపు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ హామీల అమలు బాధ్యతను తీసుకుంటానన్న రాహుల్ గాంధీ, వీరి సమస్యలపై వెంటనే స్పందించాలన్నారు. కరోనా వంటి క్లిష్ట పరిస్థితుల్లోనూ ప్రజలకు సేవలు అందించిన గిగ్ వర్కర్లకు కాంగ్రెస్ ద్రోహం చేస్తోందని విమర్శించారు. గిగ్, ప్లాట్‌ఫాం కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేక చట్టం తీసుకొస్తే భారత రాష్ట్ర సమితి పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని కేటీఆర్ తెలిపారు.గిగ్, ప్లాట్‌ఫారమ్ కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేక చట్టాన్ని తీసుకువస్తే బీఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని కేటీ–ఆర్ తెలిపారు. కేవలం ఓట్ల కోసం హామీలు ఇచ్చి విస్మరించడం కాంగ్రెస్ పార్టీకి అలవా–టైపోయిందని, కాంగ్రెస్ కు చిత్తశుద్ధితో ఉంటే గిగ్ వర్కర్లకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. గిగ్ కార్మికుల సంక్షేమాన్ని కేవలం ప్రకటనలకే పరిమితం చేయకుండా, వారి భద్రత, గౌరవం, హక్కులను కాపాడటం ప్రభుత్వ నైతిక, రాజకీయ బాధ్యత అని కేటీఆర్ స్పష్టం చేశారు. 'గిగ్ వర్కర్స్'కు కాంగ్రెస్ తీరని ద్రోహం చేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ–ఆర్ అన్నారు. అభయహస్తం డిక్లరేషన్‌లో గిగ్, ప్లాట్‌ఫారమ్ కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే రేవంత్ సర్కార్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. దురదృష్టవశాత్తు ప్రాణాలు కోల్పోయిన గిగ్ వర్క్లంల్గ÷న అహ్మద్ బిన్ అబ్దుల్ ఖుదర్, శ్యామ్ సుందర్, లొకుర్తి నరేశ్‌లకు ప్రభుత్వం ప్రకటించిన ...5 లక్షల ప్రమాద బీమా పరిహారం ఇప్పటికీ అందలేదని తెలిపారు. వీరి కుటుంబాలు అవసరమైన అన్ని పత్రాలను సమర్పించినప్పటికీ పరిహారం అందలేదన్నారు. కరోనా వంటి క్లిష్ట పరిస్థితుల్లోనూ ప్రజలకు సేవలు అందించిన గిగ్ వర్కర్లకు కాంగ్రెస్ ద్రోహం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. మరణించిన గిగ్ వర్కర్స్ కుటు–ంబాలకు తక్షణమే ...5 లక్షల పరిహారాన్ని చెల్లించడంతో పాటు గిగ్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డును వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

# కేసీఆర్ మళ్లీ సీఎం అవుతారని అనుకున్నారు


**హైదరాబాద్, సెప్టెంబర్ 24 :** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అధికారం చేజిక్కించుకోకపోవడంపై ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల సమయంలో తెలంగాణ ప్రజలంతా స్థానికంగా ఉన్న తమ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఓడిపోయినా.. కేసీఆర్ మాత్రం మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని అనుకున్నారని తెలిపారు. అయితే, అందరూ అలాగే అనుకోవడంతో కేసీఆర్ సీఎం కాలేకపోయారని కేటీఆర్ చెప్పుకొచ్చారు. బంగారుపల్లెంలో పెట్టి ఇచ్చిన తెలంగాణను కాంగ్రెస్ నేతలు ఆగమాగం చేశారని మండిపడ్డారు. దేవుని పేరు చెప్పి ఓట్లు– వేసుకోవడం ఒక్కటే బీజేపీకి తెలుసన్న కేటీఆర్.. దేవుని పేరు చెప్పారనే కరీంనగర్ ఎంపీగా బీజేపీ అభ్యర్థిని గెలుపించారని అన్నారు. కాంగ్రెస్ దొంగ మాటలు హైదరాబాద్ ప్రజలు నమ్మలేదని.. కానీ ఊళ్లలో నమ్మి మోసపోయారని కేటీ–ఆర్ వ్యాఖ్యానించారు. బుధవారం కరీంనగర్ కు చెందిన ప్రముఖ డాక్టర్ దంపతులు రోహిత్ రెడ్డి,



గౌతమి రెడ్డిని కేటీ–ఆర్ సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. హైదరాబాద్ లోని తెలంగాణ భవన్లో వారిద్దరికీ గులాబీ కండువా కప్పి పార్టీలో చేర్చుకున్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు.

# కృష్ణా జలాలపై పరస్పర విరుద్ధ ప్రకటనలు

### కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ హరీష్ రావు



**హైదరాబాద్, సెప్టెంబర్ 24:** కృష్ణా జలాల వాటపై సీఎం రేవంత్ రెడ్డి ఒక మాట, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మరో మాట మాట్లాడుతున్నారని హరీశ్‌రావు మండిపడ్డారు. కృష్ణా జలాల విషయంలో పూట పూటకో మాట, ఘడియ ఘడియకో లెక్క ఉందన్నారు. 299 టీఎంసీ కృష్ణా జలాల్లో వాటా ఒప్పుకొని తెలంగాణకు ద్రోహం చేసింది కాంగ్రెస్ పార్టీనే. చారిత్రక తప్పిదం చేసింది మీరు, తెలంగాణ సాగు నీటి రంగం చరిత్రలో ద్రోహులు మీరు. సమ్మక్క సాగర్ పూర్తి చేసింది బీఆర్ఎస్, డబ్బా ప్రచారం చేసుకుంటున్నది కాంగ్రెస్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీశ్ రావు నిప్పులు చెరిగారు. హంతకుడే సంతాప సభ పెట్టినట్లు కాంగ్రెస్ పార్టీ తీరు ఉందని హరీశ్‌రావు విమర్శించారు. ఒకవైపు చంద్రబాబుకు భయపడి బనకచర్లపై మౌనం వహించారు. కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ ఉందని ఆలమట్టి ఎత్తుపై మౌనం వహిస్తున్నారని నిలదీశారు. రేవంత్ రెడ్డికి సొంత రాష్ట్ర ప్రయోజనాల కంటే, పక్క రాష్ట్ర ప్రయోజనలే ఎక్కువా అన్నారు. కృష్ణా జలాల్లో వాటా విషయంలో నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి మల్లా పాత పాటే పాడిండు. ఉత్తర కుమార ప్రగల్భాలే పలికిండు. బేసిన్ల గురించి బేసిక్స్ తెల్వదు, నీళ్ల వాటా గురించి నీళ్లు నములుతారు. కనీస అవగాహన లేని, తెలంగాణ సోయి లేని ఇట్లాంటి దద్దమ్మలు మనకు ముఖ్యమంత్రి, నీళ్ల మంత్రి కావడం మన దౌర్భాగ్యం. ఉత్తం కుమార్ రెడ్డి నిన్న ఏం మాట్లాడిండు.. కృష్ణా జలాల్లో 763 టీ–ఎంసీలు ఇవ్వాలని డిమాండ్ చేసినం అని గొప్పగ చెప్పిండు. రైట్ షేర్ కోసం నేనే స్వయంగా ట్రిబ్యునల్ ముందు అటెండ్ అయినట్లు చెప్పుకున్నడు అని హరీశ్‌రావు గుర్తు చేశారు. వీళ్ల అజ్ఞానం వల్ల తెలంగాణ రాష్ట్రం హక్కుగా రావాల్సిన నీటి వాటాను కోల్పోయే పరిస్థితి ఉందని హరీష్ రావు అన్నారు. ముఖ్యమంత్రి చెప్పింది కరెక్టా? లేదా నీళ్ల మంత్రి చెప్పింది కరెక్టా? అసలు ఎవరిది కరెక్టు? కనీస అవగాహన లేకుండా ఎట్ల మాట్లాడుతున్నరు. రాష్ట్రం మీద ప్రేమ లేదు. నీటి ప్రయోజనాల మీద పట్టు– లేదు. ద్రోహం చేసినోళ్లే సుద్దులు చెబుతున్నారు. 299:512 హక్కుల విషయంలో మేం సంతకం పెట్టినం అని నిరూపిస్తే నేను పదవికి రాజీనామా చేస్తా, లేదంటే నువ్వు చేస్తవా ఉత్తం? అని హరీశ్‌రావు సవాల్ విసిరారు. జులై 14, 2014 నాడు కృష్ణాలో 299 అన్యాయం అని కేంద్రానికి లేఖ రాసినం. రాష్ట్రం వచ్చిన 42 రోజుల్లోనే.. ఆనాటి కాంగ్రెస్ మాకు అన్యాయం చేసింది, కొత్త ట్రిబ్యునల్ వేసి నదీ పరివాహక ప్రాంతం ఆధారంగా కేంద్రాన్ని కోరామని హరీశ్‌రావు గుర్తు చేశారు. నీళ్ల దోపిడిని అడ్డుకోకపోతే రేవంత్ రెడ్డి చరిత్ర హీనుడిగా మిగిలిపోక తప్పదుఇప్పుడు అక్కడున్న బిజేపీ ప్రభుత్వంతో దోస్తీ కట్టి, 50 ఎకరాలకు ఎన్‌వోసీ తెచ్చి, మొత్తం ప్రాజెక్టునే కట్టినట్లు బిల్డప్ ఇస్తున్నరు. ఆల్మట్టి డ్యాం ఎత్తును 519 అడుగుల నుంచి 524 అడుగులకు పెంచాలని కర్ణాటక మంత్రిమండలి నిర్ణయం తీసుకుంటే ఏం చేస్తున్నారు.కృష్ణా జలాల్లోని తెలంగాణ హక్కును బొందపెట్టి ఉమ్మడి మహబూబ్ నగర్, నల్గొండ, రంగారెడ్డిలను ఎడారులుగా మార్చేందుకు కర్నాటక కాంగ్రెస్ పన్నుతున్న కుట్ర ఇది. తెలంగాణ నీటి హక్కులను కాపాడలేని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిచరిత్ర హీనుడిగా మిగిలిపోక తప్పదని హరీశ్‌రావు హెచ్చరించారు.



# బతుకమ్మ ఉత్సవాలు..
# బతుకమ్మకుంట ప్రారంభోత్సవం

### భారీగా ఏర్పాట్లు చేయండి: సిఎస్ ఆదేశం

**హైదరాబాద్, సెప్టెంబర్ 24:** ఈనెల 29 న సరూర్ నగర్ స్టేడియంలో నిర్వహించే భారీ బతుకమ్మ కార్యక్రమంతో పాటు 26న రాష్ట్ర ముఖ్యమంత్రిచే బతుకమ్మకుంట ప్రారంభోత్సవ కార్యక్రమాలను విజయవంతం చేయడానికి సమన్వయంతో కృషి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు అధికారులను ఆదేశించారు. 29న నిర్వహించే కార్యక్రమం గిన్నిస్ బుక్ రికార్డ్ లో నమోదయ్యే అవకాశం ఉన్నందున విస్తృత ఏర్పాట్లు– చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న బతుకమ్మ ఉత్సవాల ఏర్పాట్లపై సంబంధిత ఉన్నతాధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా సి.ఎస్. మాట్లాడుతూ, అంబర్ పేట్ లో ప్రభుత్వం పునరుద్ధరించిన బతుకమ్మ కుంటను రాష్ట్ర ముఖ్యమంత్రి 26 న ప్రారంభిస్తారని, ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో బతుకమ్మలతో హాజరవుతున్నందున తగు ఏర్పాట్లను చేపట్టాలని జీహెచ్ఎంసీ, హైడ్రా అధికారులను ఆదేశించారు. బతుకమ్మ కుంట ప్రారంభోత్సవ కార్యక్రమానికి సంబంధించి ఆహ్వానాలను ప్రజాప్రతినిధులు, వీఐపీ లకు సకాలంలో పంపించాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ను ఆదేశించారు. సాయంత్రం 4 గంటల నుండే పెద్ద సంఖ్యలో మహిళలు బతుకమ్మ కుంటకు చేరుకునే అవకాశమున్నందున శానిటేషన్, తగు బందోబస్తు, తాగునీటి సదుపాయం తదితర మౌలిక సదుపాయాలను కల్పించాలని అన్నారు. అదేవిధంగా, 29 న సరూర్ నగర్ స్టేడియంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గిన్నెస్ బుక్ రికార్డ్ బతుకమ్మ కార్యక్రమంలో దాదాపు 10 వేలకు పైగా మహిళలు బతుకమ్మలతో హాజరవుతారని వెల్లడించారు. సరూర్ నగర్ స్టేడియంలోనూ మహిళలకు మౌలిక సదుపాయాల ఏర్పాటుతో పాటు స్టేజి ఏర్పాట్లు–, విద్యుదీకరణ, శానిటేషన్ లను చేపట్టాలని రామకృష్ణా రావు స్పష్టం చేశారు. వీటితో పాటు–, 27 న ట్యాంక్ బండ్ పై సాయంత్రం బతుకమ్మ కార్నివల్, 29 న పీపుల్స్ ఎ÷–లాజా, 30 న ట్యాంక్ బండ్ పై పలు కార్యక్రమాలను ఏర్పాటు చేశామని టూరిజం శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ వెల్లడించారు. ఈ కార్యక్రమాలన్నింటినీ విజయవంతం చేయడానికి సంబంధిత శాఖలన్నీ సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ఈ టెలి కాన్ఫరెన్స్ లో రోడ్లు భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, నగర పోలీస్ కమిషనర్ సి.వీ. ఆనంద్, ఆర్టీసీ ఎం.డీ సజ్జనార్, హైడ్రా కమిషనర్ రంగనాథ్, జీహెచ్ ఎంసీ కమిషనర్ కర్ణన్, ఫైర్ సర్వీసుల డీజీ నాగిరెడ్డి, టూరిజం ఎండీ వల్లూరు క్రాంతి, హైదరాబాద్, రంగా రెడ్డి జిల్లాల కలెక్టర్లు హరిచందన, నారాయణ రెడ్డి, సమాచార పౌర సంబంధాల స్పెషల్ కమిషనర్ ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

# వర్షాల హెచ్చరిక నేపథ్యం

### గిన్నిస్ బతుకమ్మ వేదిక సరూర్‌నగర్‌కు మార్పు

**హైదరాబాద్, సెప్టెంబర్ 24:** బతుకమ్మ ఉత్సవాలను ఎల్‌బి స్టేడియం నుంచి సరూర్‌నగర్ స్టేడియానికి మార్చారు. ఈనెల 28 న ఎల్.బీ. స్టేడియంలో నిర్వహించ తలపెట్టిన గిన్నిస్ బుక్ రికార్డ్ బతుకమ్మ ఈవెంట్ ను 29 వ తేదీకి వాయిదా వేసినట్లు– రాష్ట్ర పర్యాటక శాఖ తెలియచేసింది. ఈ వరల్డ్ బుక్ రికార్డ్ బతుకమ్మ ఉత్సవాన్ని ఎల్.బీ. స్టేడియంలో కాకుండా సరూర్ నగర్ స్టేడియంలో నిర్వహిస్తున్నట్టు– తెలిపింది. సరూర్ నగర్ లో సెప్టెంబర్ 29 న నిర్వహించే అతిపెద్ద బతుకమ్మ ఉత్సవానికి పెద్ద సంఖ్యలో మహిళలు హాజరవుతారని తెలిపింది. వరసగా వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపిన నేపథ్యంలో ఎల్.బి స్టేడియం నుండి సరూర్ నగర్ స్టేడియంకు మార్చినట్లు– ఒక ప్రకటనలో పర్యాటక శాఖ తెలియచేసింది.

# ఉరి తీస్తున్నారంటేనే అత్యవసర కేసు

### మిగతావేవీ అత్యసవరంగా పరిగణించం ● సుప్రీం కోర్టు స్పష్టీకరణ

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 24:** అత్యవసర విచారణకు సంబంధించి దాఖలు చేసిన ఓ పిటిషన్‌పై సర్వోన్నత న్యాయస్థానం అసహనం వ్యక్తం చేసింది. ఎవరినైనా ఉరి తీస్తున్నారంటే తప్ప మరే కేసునూ అదేరోజున అత్యవసరంగా విచారించబోమని జస్టిస్ సూర్యకాంత్ ధర్మాసనం స్పష్టం చేసింది. న్యాయమూర్తులపై ఉండే ఒత్తిడి, పని గంటల గురించి ఎవరైనా ఆలోచిస్తున్నారా? అని ప్రశ్నించింది. తాము ఎన్ని గంటలు నిద్రపోతున్నామో తెలుసా? అంటూ ఆగ్రహం వ్యక్తంచేసింది. బుధవారం ధర్మాసనం అత్యవసర జాబితా కోసం కేసులను పరిశీలిస్తున్న నేపథ్యంలో శోభా గుప్తా అనే న్యాయవాది ఓ పిటిషన్‌ను న్యాయస్థానానికి అందజేశారు. రాజస్థాన్‌లోని ఒక నివాసగృహాన్ని ఈరోజు వేలం వేయనున్నారని.. ఈ రోజు విచారణ జరపకపోతే ఇల్లు చేజారిపోతుందని పేర్కొన్నారు. అందువల్ల దానిపై అత్యవసర విచారణ జరపాలని సుప్రీంకోర్టును కోరారు. దీనిపై స్పందిస్తూ.. జస్టిస్ సూర్యకాంత్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఒకరి స్వేచ్ఛ ప్రమాదంలో ఉంటే తప్ప తాము అత్యవసరంగా విచారణ చేపట్టబోమని స్పష్టంచేశారు. అనంతరం ఇల్లు వేలం నోటీసు ఎప్పుడు జారీ చేశారని జస్టిస్ సూర్యకాంత్ న్యాయవాదిని అడిగారు. గత వారం వేలం నోటీసు జారీ చేశారని.. బకాయి ఉన్న మొత్తంలో ఇప్పటికే సగం చెల్లించారని లాయర్ కోర్టుకు తెలియజేశారు. దీంతో శుక్రవారం ఈ పిటిషన్‌ను జాబితాలో చేర్చాలని న్యాయమూర్తి సూచించారు.

# బీసీ రిజర్వేషన్లపై దాగుడుమూతలు

### కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ శ్రీనివాసగౌడ్

**హైదరాబాద్, సెప్టెంబర్ 24:** బీసీ రిజర్వేషన్ల బిల్లు గురించి ఢిల్లీ పెద్దలను సీఎం రేవంత్‌రెడ్డి ఏనాడూ అడగలేదని భారత రాష్ట్ర సమితి నేత, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ విమర్శించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ నేతలు మొదట చట్ట సవరణ అన్నారని.. తర్వాత ఆర్డినెన్స్.. ఇప్పుడు జీవో అంటున్నారన్నారు. బిల్లుల పేరుతో బీసీలను అవమానిస్తే ఊరుకునేది లేదని చెప్పారు. 42 శాతం రిజర్వేషన్లను చట్టబద్ధంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. బీసీలు అడగకపోయినా.. కాంగ్రెస్ పార్టీయే హామీ ఇచ్చిందని పేర్కొన్నారు. రిజర్వేషన్ల అమలుపై ఆ పార్టీ మోసం చేస్తోందని దుయ్యబట్టారు. ఈ అంశం విద్య, ఉద్యోగాల్లో లక్షల మంది జీవితాలతో ముడిపడి ఉంది. జీవో ఇచ్చి కేవలం రాజకీయ పదవులకే సరిపెడితే ఊరుకునేది లేదు. రాజకీయ పదవుల్లోనూ బీసీలకు పూర్తి న్యాయం చేయలేదు. బిల్లు ఆమోదం కోసం ఢిల్లీలో ధర్నాలు చేశారు. కానీ.. ఎవరినీ అడగలేదు. విజయోత్సవ సభ పెడుతున్నామని ఎందుకు వెనక్కి తగ్గారని శ్రీనివాస్ గౌడ్ ప్రశ్నించారు. మీడియా సమావేశంలో మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ మధుసూధనాచారి తదితరులు పాల్గొన్నారు.

## సంపాదకీయం




# పన్నుల తగ్గింపు.. సంస్కరణ అవుతుందా?

జిఎస్టీ తగ్గింపును సంస్కరణలుగా చెప్పుకుంటూ....ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటు. ఇది ఎలా సంస్కరణ అవుతుందో ప్రధాని మోడీ, ఆయనను కీర్తిస్తున్న వారు చెప్పాలి. ప్రజలు కట్టే పన్నులతో అభివృద్ధి చేశామని చెబుతున్న వారు ఎంతగా వంచిస్తున్నారో అర్థం చేసుకోవాలి. ఎంపిలు, ఎమ్మెల్యేల జీతాలు తగ్గిస్తే సంస్కరణ అనుకోవాలి. వారికి పెన్షన్లు తొలగిస్తే అది కూడా ఓ సంస్కరణగా భావించవచ్చు. గవర్నర్ వ్యవస్థను తొలగిస్తే సంస్కరణ అనుకోవాలి. ఆరోవేలుగా ఉన్న శాసనస మండలులను రద్దు చేస్తే అదీ ఓ సంస్కరణ అనుకోవాలి. అలాగే ఎంపిటిసి, జడ్పీటిసిలను రద్దు చేసినా ఓ సంస్కరణగానే గుర్తించాలి. ఇకపోతే ఉచిత పథకాలను రద్దుచేస్తే సంస్కరణలు అనుకోవచ్చు. కానీ ఇవేవీ చేయకుండా 8ఏళ్ల క్రితం జిఎస్టీని తీసుకుని వస్తూ..ఒకే దేశం ఒకే పన్ను అంటూ గొప్పలు చెప్పుకుని ప్రజలను పన్నుల రూపంలో పీల్చి పిప్పి చేశారు. కానీ ఏనాడు తగ్గించమని అడిగినా ససేమిరా అన్నారు. హెల్త్ స్కీమ్‌లు, ఇన్సూరెన్స్‌ల పైన వేసిన జిఎస్టీని తగ్గించమని పార్లమెంట్ వేదికగా కోరితే నిర్ద్వందంగా తిరస్కరించిన ఘనత ఆర్థికమంత్రి నిర్మ లా సీతారామన్‌ది. కనీసం ఆలోచిస్తామని కూడా చెప్పలేదు. స్వయంగా కేంద్రమంత్రి గడ్కరీ కోరినా నో చెప్పారు. అలాంటి వారు ఇవాళ ప్రజల్లో వ్యతిరేకత వస్తున్న తరుణంలో జిఎస్టీ స్లాబులను తగ్గించారు. ఇదికేవలం పెంచిన దాంటలో తగ్గింపు మాత్రమే. ఇది సంస్కరణ ఎలా అవుతుందో చెప్పాలి. మోడీని సమర్థిస్తూ..నిత్యం కీర్తిస్తున్న చంద్రబాబు సైతం గొప్ప ఆర్థిక సంస్కరణగా చెప్పుకోవడం, అసెంబ్లీలో తీర్మానం చేయడం విడ్డూరం కాక మరోటి కాదు. ఉమ్మడి ఎపిలో బియ్యం ధరలను పెంచిన చంద్రబాబు ఇప్పుడు ఎందుకు పెంచడం లేదో చెప్పాలి. ఏళ్ల తరబడి ప్రజలను పీల్చి పిప్పి చేసిన అనంతరం వస్తు సేవల పన్ను విధానంలో కేంద్ర ప్రభుత్వం అట్టహాసంగా తీసుకువచ్చిన మార్పుల తీరు చూస్తుంటే ఎంతగా రాజకీయ చతురత చూపాలనుకుంటున్నారో అర్థం చేసుకోవచ్చు. ఈ చర్యతో భారీ మొత్తంలో పన్నులు తగ్గాయని, సామాన్యులు పండగ చేసుకోవచ్చని పాలకులు చెబుతున్న ప్పటికీ వాటి ఫలితాలు సామాన్యులకు అందడంపై సందేహాలు నెలకొన్నాయి. అయినా ఇంతకాలం ఎందుకు పండగ చేసుకోనీయలేదన్న ప్రశ్నలకుకూడా సమాధానం రావాలి. ఈ నెల 22వ తేదీ నుండి నూతన జిఎస్‌టి విధానం అమలులోకి రాగా, ఒక రోజు ముందు దేశ ప్రజలనుద్దేశించి మాట్లాడిన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ దసరా, దీపావళి పండగ సీజన్‌ను 'జిఎస్‌టి సేవింగ్స్ ఫెస్టివల్'గా అభివర్ణించడం మసిపూసి మారేడు కాయ చేయడం అంటారు. ఎన్‌డిఎ కూటమిలో భాగస్వామిగా ఉన్న రాష్ట్ర ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్రమోడీని అభినందిస్తూ అసెంబ్లీ ఉభయ సభల్లోనూ తీర్మానాలు చేసింది. శాసనసభలో జిఎస్‌టి 2.0 వల్ల కలిగే ప్రయోజనాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సుదీర్ఘ ప్రసంగం చేశారు. అయితే, ప్రధాని నరేంద్రమోడీగానీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గానీ ఇన్ని సంవత్సరాల పాటు ప్రజలపై మోపిన భారాన్ని గురించి ఒక్క మాట కూడా మాట్లాడకపోవడం గమనార్హం. అలాగే ఒక కుటుంబానికి కలిగే ప్రయోజనం ఎంతో కూడా వారు చెప్పలేదు. నిజానికి, ఏ వస్తువుపై ఎంత ధర తగ్గుతుందన్న నిర్దిష్టమైన వివరాలను కూడా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెల్లడించడంలేదు. ఇప్పటికీ షాపుల వారు మాత్రం పాత ధరలనే అమ్ముతున్నారు. జిఎస్టీ మార్పులపై ప్రకటన చేయడం లేదు. టీవీ షోరూమ్‌లు, కార్ల షోరూమ్‌లలో మాత్రం కొంత హడావిడి కనిపిస్తోంది. ఏకీకృత పన్ను విధానం పేరుతో కార్పొరేట్ల ప్రయోజనాల కోసం జిఎస్‌టిని 2017లో దేశంపై నరేంద్రమోడీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం రుద్దింది. దశాబ్దాలుగా అనుసరించిన ఉదారవాద ఆర్థిక విధానాల ఫలితంగా సామాన్యుడి కొనుగోలు శక్తి గణనీయంగా తగ్గింది. జిఎస్‌టిలో ఉన్న సంక్లిష్టత, అపరిమిత శ్లాబుల కారణంగా నిత్యావసర ధరలు భారీగా పెరిగి దేశ వ్యాప్తంగా గగ్గోలు చెరేగింది. ప్రతిపక్షాలు దీనిని గబ్బర్‌సింగ్ ట్యాక్స్‌గా అభివర్ణించాయి. మరోవైపు చిన్న, మధ్య తరగతి పరిశ్రమలు మూతపడి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు భారీగా తగ్గాయి. అదే సమయంలో ట్రంప్ టారిఫ్‌ల ప్రభావమూ పడింది. దీంతో ప్రజల ప్రయోజనాలు ఎలా ఉన్నప్పటికీ కార్పొరేట్ల కోసమైనా దేశీయ మార్కెట్‌ను పెంచడం కోసం జిఎస్‌టిని తగ్గించక తప్పనిస్థితి ఏర్పడింది. వారికి లాభం చేకూర్చాలంటే జిఎస్టీ తగ్గించాలన్న పరిస్థితి ఎదురయ్యింది. దీనికితోడు చుట్టుపక్కల దేశాల్లో ప్రజల్లో అసహనం పెల్లుబికింది. ఇవన్నీ గమనించిన ఏలినవారు జిఎస్టీ తగ్గించడం తప్పదని గుర్తించారు. కార్పోరేట్లు కూడా ధరల తగ్గింపు గురించి ఇచ్చిన సూచనలు పాటించారని అర్థం అవుతోంది. అదే సమయంలో ధరలను నేరుగా తగ్గించే అవకాశాలను మాత్రం పరిశీలించడం లేదు. స్టీలు, సిమెంట్, ఔషధాల ధరలను తగ్గించడం లేదు. ప్రభుత్వ లెక్కల ప్రకారమే 55 లక్షల కోట్ల రూపాయలను గత ఏడు సంవత్సరాల్లో జిఎస్‌టి ద్వారా ప్రజల మూలుగలు పిండి మోడీ సర్కారు వసూలు చేసింది. దేశంలో కోట్లాది మందికి ఉపాధి కల్పించే చేనేత రంగానికి అవసరమయ్యే ముడి సరుకులను అదే శ్లాబులో ఉంచారు. కొన్ని రకాల ఔషధాలను జీరో శ్లాబులో ఉంచినట్లు చెబుతున్నప్పటికి, వాటి తయారీకవసరమైన ముడి పదార్థాలపై పన్ను విధించారు. జిఎస్‌టి అమలులోకి వచ్చిన 24 గంటల తరువాత కూడా పాలతో పాటు– నిత్యావసర వస్తువుల ధరలు తగ్గలేదు. పాత స్టాక్‌కు తగ్గింపు వర్తించదని అంటున్నారు. పలు సంస్థలు తమ ఉత్పత్తుల ధరలను కొద్ది రోజుల కిందటే పెంచా యి. వీటిపై జిఎస్‌టిని తగ్గించినా,పెద్దగా ఫలితం కనిపించడంలేదు. సామాన్యుడికి ప్రయోజనం కలిగించాలన్న చిత్తశుద్ధి ప్రభుత్వానికి ఏమాత్రం ఉన్నా జిఎస్‌టి రేట్ల తగ్గింపు వివరాలను నిర్దిష్టంగా సరుకుల వారీగా ప్రకటించాలి. అలాగే కరోనా తరవాత ఇబ్బడిముబ్బడిగా పెంచిన ఔషధాల ధరలను తగ్గించాలి. రాజకీయనాయకులు జీతభత్యాలను వెంటనే తగ్గించాలి. రాజకీయ నాయకులకు పెన్షన్లు ఎత్తేయాలి. ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పన వంటి చర్యలను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలి. అప్పుడే దేశీయ ఉత్పత్తులకు, ఎంఎస్‌ఎంఇలకు ఊతం లభిస్తుంది. ఈవిషయాలపై స్పష్టత ఇస్తే..అందుకు అడుగులు వేస్తే వాటిని మాత్రమే సంస్కరణలు అనవచ్చు.

# బీహార్‌కు కేంద్రం వరాల జల్లు

- ఎన్నికల దృష్ట్యా పలు ప్రాజెక్టులకు ఆమోదం
- రూ.6వేల కోట్ల విలువైన రైల్వే, రహదారి అభివృద్ధి ప్రాజెక్టులు
- దేశవ్యాప్తంగా ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో 5023 ఎంబీబీఎస్ సీట్ల పెంపు
- కేంద్ర కేబినేట్ కీలక నిర్ణయాలు



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 24:** అసెంబ్లీ ఎన్నికల వేళ బిహార్‌పై కేంద్ర ప్రభుత్వం వరాల జల్లు కురిపించింది. రాష్ట్రంలో సుమారు రూ.6వేల కోట్ల విలువైన రైల్వే, రహదారి అభివృద్ధి ప్రాజెక్టులకు ఆమోదం తెలిపింది. దీంతో పాటు దేశవ్యాప్తంగా వైద్యవిద్య సీట్ల పెంపునకు కేంద్రం ఆమోద ముద్ర వేసింది. ప్రధాని మోదీ అధ్యక్షతన జరిగిన ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ– సమావేశంలో తీసుకున్న కీలక నిర్ణయాలకు సంబంధించిన వివరాలను కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. బిహార్‌లో రైల్వేకు సంబంధించి రూ.2192 కోట్లతో భక్తియార్‌పుర్–రాజ్‌గిర్–తిలయ్యా డబ్లింగ్ పనులకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇక సాహెబ్‌గంజ్–అరెరాజ్–బెతియా మధ్య రూ.3822 కోట్లతో 78.9 కి.మీ నాలుగు వరుసల జాతీయ రహదారి నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ గ్రీన్‌ఫీల్డ్ ప్రాజెక్టుతో రాజధాని పట్నా–బెతియా మధ్య కనెక్టివిటీ– మెరుగు పడుతుందని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. వీటితోపాటు– దేశీయ నౌకా నిర్మాణం, సముద్ర రంగాల పునరుజ్జీవనానికి కేంద్రం ఆమోదం తెలిపింది. ఇందుకోసం రూ.69,725 కోట్ల ప్యాకేజీకి కేబినెట్ ఆమోదముద్ర వేసింది. దేశవ్యాప్తంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ వైద్య కళాశాలలను బలోపేతం చేయడంలో భాగంగా కేంద్ర కేబినెట్ మరో నిర్ణయం తీసుకుంది. కొత్తగా 5వేల పీజీ సీట్లకు ఆమోదం తెలిపింది. వీటితోపాటు– కేంద్ర ప్రాయోజిత కార్యక్రమం మూడో ఫేజ్ కింద 2028–29 నాటికి ఇప్పటికే ఉన్న ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో 5023 ఎంబీబీఎస్ సీట్లను పెంచాలని నిర్ణయించింది. ఈ పథకం అమలుకు సంబంధించి కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ పూర్తి మార్గదర్శకాలు జారీ చేయనుంది. దేశంలో పోస్ట్ గ్రాడ్యుయేట్, అండర్ గ్రాడ్యుయేట్ వైద్య విద్య సీట్లలో భారీ పెంపునకు కేంద్రమంత్రివర్గం ఆమోదం తెలిపింది. 5,023 ఎంబీబీఎస్ సీట్లను పెంచడానికి, ప్రస్తుత ప్రభుత్వ వైద్య కళాశాలల అప్‌గ్రేడ్ కోసం సెంట్రల్ స్పాన్సర్డ్ స్కీమ్ విస్తరణకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ఫలితంగా దేశంలో వైద్య విద్య సామర్థ్యాన్ని గణనీయంగా పెంచేందుకు వీలవుతుంది సెంట్రల్ స్పాన్సర్డ్ స్కీమ్ 3వ దశ కింద ప్రస్తుత ప్రభుత్వ వైద్య కళాశాలల అప్‌గ్రేడేషన్ ద్వారా 5,000 కొత్త పోస్ట్‌గ్రాడ్యుయేట్ సీట్లు–, 5,023 ఎంబీబీఎస్ సీట్లు– పెంచేందుకు ఆమోదం తెలిపింది. తాజా మార్పులతో దేశవ్యాప్తంగా ఎంబీబీఎస్ సీట్లు– 1,18,190కి, పీజీ సీట్లు– 74,306కి చేరుకుంటాయి. మొత్తం రూ.15,034.50 కోట్ల బడ్జెట్ (2025–26 నుంచి 2028–29 వరకు)తో ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తారు. ఇందులో కేంద్రం వాటా రూ.10,303.20 కోట్లు– కాగా.. రాష్ట్రాల వాటా రూ.4,731.30 కోట్లు. ఈ విస్తరణ వైద్యులు, స్పెషలిస్టుల సంఖ్యను పెంచి గ్రామీణ, వెనుకబడిన ప్రాంతాల్లో ఆరోగ్య సేవలను మెరుగుపరుస్తుంది. ఇది విద్యార్థులకు మరిన్ని వైద్య వృత్తి అవకాశాలు, ఉద్యోగాలు సృష్టించడంతోపాటు– భారతదేశాన్ని సరసమైన ఆరోగ్య సేవల గ్లోబల్ హబ్‌గా మార్చుతుంది. ఇప్పటికే దేశంలో 808 మెడికల్ కళాశాలలో 1,23,700 ఎంబీబీఎస్ సీట్లు– ఉన్నప్పటికీ, డిమాండ్‌కు తగ్గట్టు సామర్థం పెంచడం అవసరమని ప్రభుత్వం గుర్తించింది. ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఈ మార్పుల అమలుకు మార్గదర్శకాలు వెంటనే జారీ చేస్తుంది. ఈ నిర్ణయం యూనివర్సల్ హెల్త్ కవరేజ్ లక్ష్యాన్ని సాకారం చేస్తూ, దేశ ఆరోగ్య వ్యవస్థను బలోపేతం చేస్తుందని నిపుణులు అంటున్నారు.

# విజయవాడలో ఉపరాష్ట్రపతి పర్యటన

- ఘనంగా స్వాగతం పలికిన గవర్నర్, చంద్రబాబు తదితరులు
- ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మను దర్శించుకున్న రాధాకృష్ణన్
- పున్నమి ఘాట్‌లో విజయవాడ ఉత్సవ్‌కు హాజరు
- ఆంధ్రప్రదేశ్ దేశానికి అన్నపూర్ణ అంటూ కితాబు




**విజయవాడ,సెప్టెంబర్ 24:** తొలిసారి విజయవాడకు వచ్చిన ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ విజయవాడ కనక దుర్గమ్మను దర్శించుకున్నారు. బుధవారం ఇంద్రకీలాద్రి ఆలయానికి చేరుకున్న ఉపరాష్ట్రపతికి ఎండోమెంట్ కమిషనర్ సీహెచ్ రామచంద్ర మోహన్, మంత్రి పార్థసారథి, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ, మున్సిపల్ కమిషనర్ ధ్యాన్చంద్, బోర్ర గాంధీ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ– సభ్యులను, మీడియా మిత్రులను కలిసి వైస్ ప్రెసిడెంట్ షేక్ హ్యాండ్ ఇచ్చారు. ఆపై ఇంద్రకీలాద్రి అమ్మవారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. అమ్మవారి దర్శనానంతరం వేద పండితుల చేత వేద ఆశీర్వచరం పొందారు. తరువాత అమ్మవారి లడ్డూ ప్రసాదాన్ని, చిత్రపటాన్ని ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్‌కు ఆలయ ఈవో అందజేశారు. తరవాత ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ పున్నమి ఘాట్‌లో నిర్వహిస్తున్న విజయవాడ ఉత్సవ్‌లో పాల్గొన్నారు. ఉపరాష్ట్రపతి అయ్యాక తొలిసారి విజయవాడ పర్యటనకు రావడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. ఆంధ్రప్రదేశ్ దేశానికి అన్నపూర్ణలాంటిది. ఈ రాష్ట్రం అన్ని రంగాల్లో దూసుకెళ్తోంది. విజయవాడ హాట్ సిటీ–.. కూల్ పీపుల్. ఇది అభివృద్ధి చెందిన గొప్ప నగరంగా మారాలి. చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం వికసిత్ ఆంధప్రదేశ్ దిశగా దూసుకెళ్తోంది. ఈ పర్యటనను నా జీవితంలో మరిచిపోలేను. తెలుగువారి సంస్కృతి, సంప్రదాయాలు చాలా గొప్పవి. ప్రజలందరికీ దుర్గమ్మ ఆశీస్సులు ఉండాలి.. జై ఆంధప్రదేశ్‘ అని ఉపరాష్ట్రపతి అన్నారు. అంతకుముందు విజయవాడ పర్యటన నిమిత్తం గన్నవరం ఎయిర్‌పోర్ట్‌కు చేరుకున్న ఉపరాష్ట్రపతికి గవర్నర్ నజీర్, సీఎం చంద్రబాబు నాయుడు స్వాగతం పలికారు. అనంతరం అక్కడి నుంచి దుర్గమ్మ సన్నిధికి చేరుకుని అమ్మవారిని దర్శించుకున్నారు. అక్కడి నుంచి బయలుదేరి విజయవాడ ఉత్సవ్‌లో పాల్గొననున్నారు. మరోవైపు ఉపరాష్ట్రపతి దుర్గమ్మ దర్శనం నేపథ్యంలో ఆలయంలో వీఐపీ, వీవీఐపీ దర్శనాలు నిలుపుదల చేశారు. ఇంద్రకీలాద్రి అమ్మవారి ఆలయంలో బుధవారం మధ్యాహ్నం మూడు గంటల నుంచి 6 గంటల వరకు వీఐపీ దర్శనాలు రద్దు చేశారు. వీఐపీలు, వీవీఐపీలు తమకి సహకరించాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ విజ్ఞప్తి చేశారు.

# బీహార్ ఎన్నికలతో మోడీ పాలనకు ముగింపు

- అభివృద్ధి, సంక్షేమాన్ని కోరుకుంటున్న ప్రజలు
- నితీశ్ కుమార్‌ను భారంగా భావిస్తున్న బిజెపి
- ఎన్‌డిఎలో తారాస్థాయికి అంతర్గత కలహాలు
- కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో ఖర్గే



**పాట్నా, సెప్టెంబర్ 24:** బిహార్ అసెంబ్లీ ఎన్నికలు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అవినీతి పాలన ముగింపునకు నాంది పలుకుతాయని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అన్నారు. బిహార్ ప్రజలు బీజేపీ రెలిజియస్ పోలరైజేషన్‌పై ఏమాత్రం ఆసక్తిగా లేరని, అభివృద్ధి, సంక్షేమంతో కూడిన రాజకీయాలను కోరుకుంటున్నారని చెప్పారు. బిహార్‌లోని ఎన్డీయేలో అంతర్గత కలహాలు చాలా స్పష్టంగా కనిపిస్తున్నా యని, ముఖ్యమంత్రి నితీష్‌కుమార్‌ను ఒక భారంగా బీజేపీ భావిస్తోందని అన్నారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల వ్యూహాన్ని ఖరారు చేసేందుకు, ఓట్ చోరీ అంశంపై బీజేపీని మరింత ఇరకాటంలో పెట్టే విషయమై చర్చించేందుకు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం బిహార్ రాజధాని పాట్నాలోని కాంగ్రెస్ ప్రధాన కార్యాలయమైన సదాకత్ ఆశ్రమంలో బుధవారంనాడు నిర్వహించారు. ఖర్గే అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో పార్టీ నేత రాహుల్ గాంధీ, కోశాధికారి అజయ్ మాకెన్, ప్రధాన కార్యదర్శులు కేసీ వేణుగోపాల్, సచిన్ పైలట్, బిహార్ కాంగ్రెస్ చీఫ్ రాజేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. శాశ్వత, ప్రత్యేక ఆహ్వానితులు, పార్టీ ముఖ్యమంత్రులు, పీసీసీ అధ్యక్షులు, సీఎల్‌పీ నేతలు హాజరయ్యారు. జాతీయంగా, అంతర్జాతీయంగా దేశం పెక్కు సవాళ్లు ఎదుర్కొంటున్న తరుణంలో సీడబ్ల్యూసీ సమావేశం జరుగుతోందని ఖర్గే ఈ సందర్భంగా అన్నారు. మోదీ, ఆయన ప్రభుత్వ దౌత్య వైఫల్యాల కారణంగానే అంతర్జాతీయంగా మనం సమస్యలను ఎదుర్కొంటున్నామని విమర్శించారు. మోదీ నా ఫ్రెండ్ అని చెప్పుకునే అమెరికా అధ్యక్షుడు ట్రంపే ఇప్పుడు ఇండియాను ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. ఓటు చోరీ అంశాన్ని ప్రస్తావిస్తూ ఎన్నికల కమిషన్ నిష్పాక్షికత, పారదర్శకతపై ఆందోళనలు తలెత్తుతున్నాయని ఖర్గే అన్నారు. వివిధ రాష్ట్రాల్లో అవకతవకలను రాహుల్ లేవనెత్తుతుంటే వాటిని పరిష్కరించకుండా అఫిడవిట్లు సమర్పించాలని ఈసీ ఒత్తిడి తెస్తోందన్నారు. బిహార్ తరహాలోనే దేశవ్యాప్తంగా లక్షలాది మంది ఓటర్లను తొలగించేందుకు ప్రస్తుతం కుట్ర జరుగుతోందని ఖర్గే ఆరోపించారు. ఓట్ చోరీ అంటే రేషన్, పెన్షన్, మెడిసన్, దళితులు, గిరిజనులు, వెనుకబడిన తరగతులు, మైనారిటీలు, పేదల హక్కులను దొంగిలించడమేనని అన్నారు. ప్రజలు బహిరంగంగానే మోడీ తీరును ఎండగడుతున్నారని మండిపడ్డారు.

## అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై
# న్యాయ విచారణ

### రామ్మోహన్ నాయుడికి ఎఫ్ఐపీ డిమాండ్

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 24:** అహ్మదాబాద్‌లో జరిగిన 171 విమాన ప్రమాద ఘటనపై న్యాయ విచారణ జరపాలని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడిని ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ పైలట్స్ ఎఫ్ఐపీ డిమాండ్ చేసింది. ఈ మేరకు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడికి ఎఫ్ఐపీ రాసింది. ఈ లేఖను సోమవారం అంటే.. సెప్టెంబర్ 22వ తేదీన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడికి రాసింది. కానీ ఈ లేఖ బుధవారం బహిర్గతమైంది. అయితే ఈ ప్రమా ఓదంపై ప్రస్తుతం దర్యాప్తు చేస్తున్న ఎయిర్ క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) వైఖరిపై ఈ సందర్భంగా ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ పైలట్స్ పెదవి వివరించింది. ఆ క్రమంలో ఏఏఐబీపై తీవ్ర విమర్శలు గుప్పించింది. ఏఏఐబీ దర్యాప్తు.. విమానయాన రంగంలోని పైలట్ల నైతికతపై ప్రతికూల ప్రభావం చూపు అవకాశం ఉందంటూ ఆందోళన వ్యక్తం చేసింది. అంతేకాదు.. ఈ విచారణలో భాగంగా 171 విమాన ప్రమాదంలో మరణించిన పైలట్ సబర్వాల్ నివాసానికి ఏఏఐబీ అధికారులు ఆగస్ట్ 30వ తేదీన వెళ్లారు. ఆ క్రమంలో కెప్టెన్ సబర్వాల్ తండ్రితో ఏఏఐబీ అధికారులు వ్యవహరించిన తీరుపై ఎఫ్ఐపీ ఆక్షేపించింది. ఈ ఏడాది జూన్ 12వ తేదీన అహ్మదాబాద్ ఎయిర్ పోర్ట్ నుంచి లండన్‌కు ఎయిర్ ఇండియా విమానం టేకాఫ్ అయింది. ఆ కొన్ని సెకన్లకే విమానం హాస్టల్ భవనంపై కుప్పకూలింది. దీంతో ఒక్కరు మినహాయించి.. విమాన ప్రయాణికులతోపాటు– హాస్టల్‌లో భోజనం చేస్తున్న మెడికోలు సైతం మరణించారు. ఈ ప్రమాదంలో మొత్తం 260 మందికి పైగా మరణించారు. దీంతో ఈ ప్రమాద ఘటనను దర్యాప్తు వివాదంలో చిక్కుకుంది. పైలట్ తప్పిదమే కారణమన్నట్లుగా ఏఏఐబీ నివేదిక స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో ఈ ప్రమాద ఘటనపై న్యాయ విచారణ జరిపి.. అసలు వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని కేంద్ర మంత్రికి రాసిన లేఖలో ఎఫ్ఐపీ పేర్కొంది.

# టీడీపీ ప్రభుత్వ వేధింపులపై వైసీపీ డిజిటల్ బుక్

**అమరావతి :** అధికార టీడీపీ కూటమిపై ప్రతిపక్ష వైసీపీ రాజకీయ దాడిని ముమ్మరం చేసింది. తమ పార్టీ కార్యకర్తలపై రాష్ట్రవ్యాప్తంగా పెడుతున్న అక్రమ కేసులు, వేధింపులను నమోదు చేసేందుకు 'డిజిటల్ బుక్' పేరుతో ఒక కొత్త కార్యక్రమాన్ని ప్రారంభించింది. బుధవారం పార్టీ కేంద్ర కార్యాలయంలో వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ ఈ డిజిటల్ బుక్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తిరిగి అధికారంలోకి వచ్చాక ఈ ఫిర్యాదులన్నింటినీ పరిశీలిస్తామని, అన్యాయం చేసిన వారు ఎక్కడున్నా వదిలిపెట్టేది లేదని కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. గత ఎన్నికల ప్రచారంలో మంత్రి నారా లోకేశ్ ప్రస్తావించిన 'రెడ్ బుక్'కు ఇది సమాధానంగా కనిపిస్తోంది. "ఈ రోజు అది రెడ్ బుక్ కావచ్చు, రాబోయే రోజుల్లో అది డిజిటల్ బుక్ అవుతుంది" అని జగన్ వ్యాఖ్యానించారు. తమ ప్రభుత్వ హయాంలో టీడీపీ నేతలను లక్ష్యంగా చేసుకున్న అధికారుల పేర్లను రెడ్ బుక్‌లో రాశానని, కూటమి అధికారంలోకి వచ్చాక వారిపై చర్యలు తప్పవని లోకేశ్ హెచ్చరించిన విషయం తెలిసిందే. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం 'రెడ్ బుక్ రాజ్యాంగాన్ని' అమలు చేస్తోందని వైసీపీ నేతలు కొంతకాలంగా ఆరోపిస్తున్నారు. వేధింపులకు గురైన వారు తమ ఫిర్యాదులను digitalbook.weysrcp.com పోర్టల్‌లో గానీ, 040-49171718 ఐవీఆర్ఎస్ నంబర్‌కు ఫోన్ చేసి గానీ నమోదు చేయవచ్చని జగన్ తెలిపారు. ఎవరైనా అధికారి వేధిస్తే, అందుకు సంబంధించిన ఆధారాలను కూడా యాప్‌లో అప్‌లోడ్ చేయవచ్చని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో మాట్లాడిన జగన్, 15 నెలల కూటమి పాలనలోనే ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందని అన్నారు. అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారని, అవినీతి, బంధుప్రీతి పెరిగిపోయాయని ఆరోపించారు. సూపర్ సిక్స్ హామీలైన నిరుద్యోగ భృతి, స్త్రీ నిధి, 50 ఏళ్ల లోపు మహిళలకు పెన్షన్లు వంటివి అదృశ్యమయ్యాయని విమర్శించారు. తమ ప్రభుత్వ హయాంలో ధరల స్థిరీకరణకు రూ.7,800 కోట్లు ఖర్చు చేస్తే, ఇప్పుడు కనీస మద్దతు ధర కూడా రైతులకు దక్కడం లేదని, యూరియా కొరతతో దళారులు లాభపడుతున్నారని మండిపడ్డారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాల సమన్వయకర్తలు పాల్గొన్నారు.




## ప్రతిపక్ష హోదా ఇవ్వాలంటూ జగన్ పిటిషన్

### స్పీకర్ తదితరులకు హైకోర్టు నోటీసులు

### విచారణ అక్టోబర్ 4కు వాయిదా

**అమరావతి :** తనకు ప్రతిపక్ష హోదా ఇవ్వాలని స్పీకర్‌ను ఆదేశించాలని కోరుతూ మాజీ సీఎం జగన్ వేసిన పిటిషన్‌పై బుధవారం హైకోర్ట్‌లో విచారణ జరిగిం ది. ఈ నేపథ్యంలో ప్రతివాదులుగా ఉన్న అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, సెక్రటరీ జనరల్ ప్రసన్నకుమార్‌కు న్యాయస్థానం నోటీసులు జారీ చేసింది. గతంలో జగన్ వేసిన పిటీ-షన్‌ను కూడా ఈ పిటిషన్‌కు కలపాలని ఆదేశించింది. గతంలో జగన్ రాసిన లేఖపై స్పీకర్ అయ్యన్నపాత్రుడు రూలింగ్ ఇచ్చారు. ప్రజలు ఇవ్వని ప్రతిపక్ష హోదాను తామెలా ఇస్తామని ప్రశ్నించారు. రాజ్యాంగం, అసెంబ్లీ నిబంధనలు అంగీకరించవని ఆయన స్పష్టం చేశారు. స్పీకర్ రూలింగ్‌పై హైకోర్ట్‌ను జగన్ ఆశ్రయించారు. తనకు ప్రతిపక్ష హోదా ఇవ్వాలని స్పీకర్‌ను ఆదేశించాలని పిటిషన్ వేశారు. ఈ మేరకు విచారణ చేపట్టిన హైకోర్టు విచారణను అక్టోబర్ 4కు వాయిదా వేసింది.

## రూ.234 కోట్ల విలువైన పీడీఎస్ బియ్యం స్వాధీనం



**అమరావతి :** పౌరసరఫరాల వ్యవస్థలో లోపాలను సరిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నామని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాను నిరోధించడంపై శాసన మండలిలో ప్రశ్నోత్తరాల సమయంలో పలువురు ప్రశ్నలకు మంత్రి సమాధానం ఇచ్చారు. ఎమ్మెల్సీల ప్రశ్నలకు మంత్రి సమాధానమిచ్చారు. కూటమి ప్రభుత్వం వచ్చాక రూ.234 కోట్ల విలువైన పీడీఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు- తెలిపారు. కాకినాడ పోర్టులో 3, విశాఖలో 3, నెల్లూరులో ఒక చెక్‌పోస్టు ఏర్పాటు- చేసి పర్యవేక్షిస్తున్నామన్నారు. 5.65 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని ఏడాదిలోనే స్వాధీనం చేసుకున్నట్లు- వివరించారు. -కై-కలూరు ఎంఎల్ఎస్ పాయింట్ నుంచి రూ.5.45 కోట్ల విలువైన బియ్యాన్ని పక్కదారి పట్టించార న్నారు. రెండు రోజుల్లో ఈ అంశంపై ప్రభుత్వానికి నివేదిక ఇచ్చి క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని తెలిపారు.

## హిందూపూరంలో చేనేతలకు భరోసా

**ఉపాధితో పాటు ఆధునిక దుస్తుల తయారీలో శిక్షణ**

**స్మాల్ క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ మంజూరు**

**ఎమ్మెల్యే బాలకృష్ణతో కలసి సమీక్షించిన మంత్రి సవిత**

**అమరావతి :** హిందూపూరంలో చేనేతలకు ఉపాధితో పాటు ఆధునిక దుస్తుల తయారీలో శిక్షణ ఇచ్చేలా కేంద్ర ప్రభుత్వం స్మాల్ క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్(ఎస్సీడీపీ) మంజూరు చేసినట్లు- రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ఈ క్లస్టర్ తో 292 మంది నేతన్నలకు లబ్ధి చేకూరనుందని వెల్లడించారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయం నాలుగో బ్లాక్ లో ఉన్న తన పేషీలో ఎమ్మెల్యే బాలకృష్ణతో కలిసి హిందూపురంలో స్మాల్ క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్(ఎస్సీడీపీ) ఏర్పాటు-పై రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర చేనేత, జౌళి శాఖ కమిషనర్ రేఖారాణి హిందూపురంలో స్మాల్ క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ (ఎస్సీడీపీ) ఏర్పాటు-పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేశారు. అంతకుముందు హిందూపురంలో ఎస్సీడీపీ ఏర్పాటు-, నేతన్నలకు శిక్షణ అందించే విషయమై ఫ్యాషన్ డిజైనర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అనంతరం మంత్రి సవిత మాట్లాడుతూ, రూ. 1.51 కోట్లతో ఏర్పాటు- చేస్తున్న ఎస్సీడీపీకి కేంద్రం రూ.1.44 కోట్లు-, లబ్ధిదారులు రూ.7.12 లక్షలు వాటాగా ఇవ్వనున్నారన్నారు. జాతీయ చేనేత అభివృద్ధి కార్యక్రమం(ఎన్.హెచ్.డి.పి) కింద కేంద్ర ప్రభుత్వం హిందూపురానికి ఎస్సీడీపీ మంజూరు చేసిందన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా నేతన్నలకు ఉపాధి లభించడంతో పాటు వారికి నేటితరం అభిరుచులకు అనుగుణంగా దుస్తుల తయారీలో శిక్షణ ఇవ్వనుమన్నారు. ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ స్పందిస్తూ, నూతన చేనేత దు-స్తుల తయారీలో నిపుణులు, ఫ్యాషన్ డిజైనర్లతో నేతన్నలకు శిక్షణిచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. ప్రస్తుత తరం ఆలోచనలు, ఫ్యాషన్ ను దృష్టిలో పెట్టు-కుని చేనేత దుస్తుల రూపకల్పనపై

నేతన్నలకు శిక్షణ ఇవ్వనున్నట్లు- వెల్లడించారు. నేతన్నలకు గౌరవప్రదమైన జీవనం అందించడానికి ఎస్సీడీపీ ఎంతో దోహదపడుతుందన్నారు. సిల్క్ శారీలో పట్టు- ఎంతో కీలకమని మంత్రి సవిత తెలిపారు.

# ప్రజారోగ్యం, విద్య ప్రభుత్వం వద్దే ఉండాలి

### ప్రభుత్వానికి ఉండే బాధ్యత ప్రైవేట్‌కు ఎందుకు ఉంటుంది

### పీపీపీ విధానంపై గట్టిగా వ్యతిరేకించిన విపక్షనేత బొత్స

### ప్రభుత్వ తీరును నిరసిస్తూ మండలి నుంచి వాకౌట్



**అమరావతి :** ప్రజారోగ్యం, విద్య ప్రభుత్వం చేతిలో ఉంటేనే న్యాయం జరుగు తుందని మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు.. మండలిలో విపక్షనేత మాట్లాడుతూ.. పీపీపీ మోడ్ లో పెట్టిన కళాశాలలు ఫెయిల్ అయ్యాయని.. ప్రభుత్వం ఆధ్వర్యంలో కళాశాలలకు ఉండే బాధ్యత ప్రైవేటీకరణ జరిగితే ఉండవన్నారు. మెడికల్ కళాశాలలు ప్రైవేటీకరణ చేస్తే చరిత్రహీనులుగా మిగులుతామని ఫైర్ అయ్యారు. తాము ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకం కాదని.. కానీ విద్య, వైద్యం ప్రైవేట్ విధానానికి వ్యతిరేకమన్నారు.. వీటితో వ్యాపారం చేయాలని ఎవరైనా చూసినా వదిలి పెట్టమన్నారు. తాము ప్రజల మద్దతుతో అధికారంలోకి వస్తామని.. అప్పుడు వాళ్ళ సంగతి చూస్తామన్నారు.. కరోనా లాంటి విపత్తులు సంభవిస్తే స్పెషాలిటీ- ఆస్పత్రుల అవసరం ఉంటుందని.. ప్రజలకు మెరుగైన వైద్యం అందుతుందని తెలిపారు.. వైద్యాన్ని, చదువును డబ్బులతో సభ్యులు కొలవటం సరికాదన్నారు.. ఏ ప్రైవేట్ సంస్థ అయినా స్వతంత్ర సంస్థ కాదని.. వాళ్ళు ప్రజలకు సేవ చేయటం కోసం పనిచేయరని స్పష్టం చేశారు. చంద్రబాబు ఎప్పుడూ ముఖ్యమంత్రి అయినా ఎంతసేపు ప్రైవేట్ ప్రైవేట్ అంటారని.. ఆయన మొదటిసారి ముఖ్యమంత్రి అయినప్పటి నుంచి ఇలాగే చేస్తున్నారన్నారు.. విద్యా, వైద్యం కమర్షియల్ కాదు.. గత ప్రభుత్వ హయాంలో జగన్ తీసుకువచ్చారని మేం మద్దతుగా మాట్లాడటం లేదన్నారు.. మంచి ఎవరు చేసిన మంచి అనాలి.. అందుకే ఎన్టీఆర్, వైఎస్ రాజశేఖర్ రెడ్డి పేరు గుర్తుంచుకుంటున్నామని చెప్పారు.. పీపీపీ అంటే వాళ్లకు అద్దెకు ఇవ్వటమే అని మీరే చెప్పారు.. అద్దె ఇంట్లో ఉన్నవాడు ఇల్లు ఎలా చూసుకుంటాడు.. వాళ్లకు బాధ్యత ఉంటుందా..? పోర్టులు కూడా ప్రైవేటీకరణకు ప్రభుత్వ మెడికల్ కాలేజీలకు ముడిపెడితే ఎలా..? సంక్షేమం ప్రభుత్వ బాధ్యతా? ప్రభుత్వం బేషజాలకు పోకుండా పునరాలోచన చేయాలని డిమాండ్ చేస్తున్నాం.. మాట్లాడితే పులివెందుల కళాశాలకు ఖర్చు పెట్టారు అంటారు.. అది రాష్ట్రంలో లేరా.. మేం అధికారంలో ఉన్నప్పుడు కుప్పం మున్సిపాలిటీ- మేమే చేశాం.. ప్రజారోగ్యాన్ని ప్రైవేటు-తాకట్టు- పెట్టే ప్రయత్నం చేస్తున్నారు.. అని మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. మీ లావాదేవీల కోసం, తాబేదార్ల కోసం ప్రైవేటుపరం చేయటానికి నిరసనగా సభ నుంచి వాకౌట్ చేస్తున్నట్లు- ప్రకటించి వెళ్లిపోయారు..

### బహిరంగ ప్రదేశాల్లో విగ్రహాలు ఏర్పాటు

బహిరంగ ప్రదేశాల్లో అనధికార విగ్రహాలు ఏర్పాటుపై శాసనమండలి ప్రశ్నోత్తరాల్లో చర్చ జరిగింది. పులివెందులలో ప్రజా నిధులతో అనధికారికంగా వైఎస్ విగ్రహాలు ఏర్పాటు- చేశారని టీడీపీ సభ్యుడు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి తెలిపారు. గత ప్రభుత్వంలో వైఎస్ఆర్ విగ్రహాల కూడళ్లు అభివృద్ధి పేరిట కోట్లాది రూపాయలు దుర్వినియోగం చేశారని మండిపడ్డారు. అనధికారికంగా విగ్రహాలు ఏర్పాటు- చేయకుండా చర్యలు తీసుకోవాలని టీడీపీ సభ్యుడు బి తిరుమలనాయడు, ఆలపాటి రాజేంద్రప్రసాద్ కోరారు. అయితే టీడీపీ ఎమ్మెల్సీల వ్యాఖ్యలపై విపక్ష నేత బొత్స సత్యనారాయణ అభ్యంతరం వ్యక్తం చేశారు. మాజీ సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డిని కించపరిచేలా సభ్యులు మాట్లాడారని మండిపడ్డారు. ఇందుకు నిరసనగా సభ నుంచి వాకౌట్ చేస్తున్నట్లు- విపక్షనేత బొత్స ప్రకటిస్తూ.. సభ నుంచి బయటకు వెళ్లిపోయారు. ఆపై ఎమ్మెల్సీలు అడిగిన ప్రశ్నలకు రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి సమాధానం ఇచ్చారు. రాష్ట్రంలో బహిరంగ ప్రదేశాల్లో 2524 విగ్రహాలను అనధికారికంగా ఏర్పాటు- చేసినట్లు- చెప్పారు. ఇందులో జాతీయ రహదారులపై 38, రాష్ట్ర రోడ్లపై 1671, రాష్ట్ర హైవేలపై 815 ఉన్నట్లు- తెలిపారు. నాయకుల విగ్రహాల ఏర్పాటు-లో నియంత్రణను అమలు చేస్తూ.. 2013, ఫిబ్రవరి 18న జీవో ఎంఎస్ నెంబర్ 18 ద్వారా ప్రభుత్వం కొన్ని నిర్దేశాలతో ఉత్తర్వులు ఇచ్చిందని గుర్తుచేశారు. పబ్లిక్ రోడ్లు, కాలి బాటలు, పక్క మార్గాలు, ఇతర ప్రజా వినియోగ ప్రదేశాలలో విగ్రహాల ఏర్పాటు-, కట్టడాల నిర్మాణానికి ఎటు-వంటి అనుమతి ఇవ్వరాదని అందులో ఉందన్నారు. కడప పట్టణంలోని సర్కిళ్లను మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ, డిఎంఎస్ రూ. 7.21 కోట్లు-నిధులు మంజూరు చేసి అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. 2019లో ఇచ్చిన జీవో ప్రకారం ఇప్పటి వరకు ఉన్న విగ్రహాలకు ఎటు-వంటి అనుమతి ఇవ్వలేదని.. ఉన్న విగ్రహాలను తొలగించడానికి కూడా అనుమతి ఇవ్వలేదని వెల్లడించారు. అనధికారికంగా ఏర్పాటు- చేసిన విగ్రహాల విషయాన్ని పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని మంత్రి బీసీ జనార్ధన్ సమాధానం ఇచ్చారు.

## ధ్వజారోహణంతో తిరుమల బ్రహ్మోత్సవాలు ప్రారంభం



**తిరుమల :** అఖిలాండకోటి బ్రహ్మాండనా యకుడు తిరుమల శ్రీవేంకటేశ్వరుడి బ్రహ్మోత్సవాల్లో ప్రధాన ఘట్టం ధ్వజారోహణం వైభవంగా జరిగింది. బుధవారం సాయంత్రం మీనలగ్నంలో ముక్కోటి దేవతలను ఆహ్వానిస్తూ నిర్వహిం చిన ధ్వజారోహణంతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. రాత్రి తొమ్మిది గంటలకు నిర్వహించే పెద్దశేష వాహన సేవతో బ్రహ్మోత్సవాల వాహన సేవలు ప్రారంభమయ్యాయి. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఏర్పాటు చేసిన తొలి ధర్మకర్తల మండలి హయంలో అంగరంగ వైభవంగా బ్రహ్మోత్సవాలు నిర్వహించేందు కు తితిదే సిద్ధమైంది. ఉత్సవాలను పురస్కరించుకుని సీఎం చంద్రబాబు దంపతులు ప్రభుత్వం తరఫున స్వామివారికి పట్టు-వస్త్రాలు సమర్పించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ బుధవారం సాయంత్రం తిరుమల చేరుకున్నారు. ఈ సందర్భంగా గాయత్రి అతిథి గృహం వద్ద చంద్రబాబు, లోకేశ్‌కు తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈఓ అనిల్ కుమార్ సింఘాల్ స్వాగతం పలికారు. ఈరోజు రాత్రికి తిరుమలలోనే బస చేయనున్న చంద్రబాబు.. 25న ఉదయం 9.10కి వెంకటాద్రి నిలయానికి చేరుకుని ఏఐ ఇంటిగ్రే-టె-డ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ తదితరాలను ప్రారంభిస్తారు. 9.50 గంటలకు తిరుమల నుంచి బయలుదేరి తిరుపతి చేరుకుంటారు. అనంతరం 10.40కి తిరుగు ప్రయాణమవుతారు.

## అమ్మవారి ఆశీస్సులతో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలో సాగాలి



**విజయవాడ:** దసరా శరన్నవరాత్రులలో మూడవ రోజు అయిన బుధవారం అన్నపూర్ణాదేవిగా దర్శనమిస్తున్న అమ్మవారిని భారత ఉపరాష్ట్రపతి సిపి రాధాకృష్ణన్ సతీ సమేతంగా దర్శించుకున్నారు. ఉపరాష్ట్రపతికి రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ, విజయవాడ పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు, దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్ర మోహన్, విఎంసి కమిషనర్ ధ్యానచంద్ర, దుర్గగుడి ఈవో శీనా నాయక్ స్వాగతం పలికారు. ఉపరాష్ట్రపతి క్యూలైన్లలోని భక్తులకు అభివాదం చేస్తూ మహా మండపానికి చేరుకున్నారు. అక్కడ ఉపరాష్ట్రపతి దంపతులకు వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారి సన్నిధికి చేరుకొని అన్నపూర్ణ దేవిగా దర్శనమిస్తున్న అమ్మవారిని దర్శించుకున్నారు. వేద పండితులు వేదాశీర్వచనం చేయగా, దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్ర మోహన్, ఈవో శీనా నాయక్ ఉపరాష్ట్రపతికి అమ్మవారి చిత్రపటం, తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఉపరాష్ట్రపతి మీడియాతో మాట్లాడుతూ.. అన్నపూర్ణాదేవిగా దర్శనమిస్తున్న అమ్మవారిని దర్శించుకోవడం దివ్యానుభూతి అని చెప్పారు.హాప్రజలందరికీ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని, రాష్ట్రం అభివృద్ధి పథంలో సాగాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. దేశంలోహావేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాలలో విజయవాడ ఒకటని చెప్పారు. రాష్ట్రం అద్భుతమైన వృద్ధి సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజలందరికీ దసరా నవరాత్రుల శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఉప్పాడ మత్స్యకారుల సమస్యలపై దృష్టి

### మత్స్యకారులు, అధికారులు, నేతలతో కమిటీ

### అసెంబ్లీ కారణంగా ఇప్పడే రాలేపోతున్నా

### డిప్యూటి సీఎం పవన్ కళ్యాణ్ వెల్లడి

**అమరావతి :** ఉప్పాడ మత్స్యకారుల సమస్యలు తన దృష్టిలో ఉన్నాయని, వాటి పరిష్కారానికిగాను ఉన్నతాధికారులు, మత్స్యకార ప్రతినిధులు, నాయకులతో కమిటీ ఏర్పాటు- చేస్తామని ఎపి డిప్యూటి సిఎం పవన్ కల్యాణ్ అన్నారు. అత్యవసరంగా పరిష్కరించాల్సిన సమస్యలను గుర్తించామని అన్నారు. మత్స్యకార కుటుంబాల కష్టాలు ఏ విధంగా ఉన్నాయో అర్థం చేసుకోగలనన్నారు. అసెంబ్లీ సమావేశాల కారణంగా ... నేరుగా అక్కడికి రాలేకపోతున్నానని చెప్పారు. సమస్యల పరిష్కారం కోసం జిల్లా, రాష్ట్ర స్థాయి అధికారులతో చర్చిస్తున్నామన్నారు. ప్రతి సమస్యను పరిగణనలోకి తీసుకొని పరిష్కారం అన్వేషించాలని ఆదేశించానని పవన్ తెలిపారు. రసాయన పరిశ్రమల వ్యర్థాలతో తమ జీవనోపాధిపై ప్రభావం పడుతున్నట్లు- ఉప్పాడ మత్స్యకారులు చేపట్టిన ఆందోళన, వారి సమస్యలు తన దృష్టిలో ఉన్నాయని చెప్పారు. ఈ మేరకు పవన్ ఓ ప్రకటన విడుదల చేశారు. ప్రస్తుత పరిస్థితుల మూలంగా మత్స్యకార కుటుంబాలు ఎదుర్కొంటు-న్న కష్టాలు ఏ విధంగా ఉన్నాయో అర్థం చేసుకోగలను. ప్రస్తుతం శాసనసభ సమావేశాల కారణంగా వ్యక్తిగతంగా వచ్చి మత్స్యకారులతో నేరుగా చర్చించలేక పోతున్నాను. వారి సమస్యల పరిష్కారం కోసం సోమవారం నుంచి జిల్లా, రాష్ట్ర స్థాయి అధికారులతో చర్చిస్తున్నాను. ప్రతి సమస్యను పరిగణనలోకి తీసుకొని పరిష్కార మార్గాలు అన్వేషించాలని ఆదేశించాను. కాలుష్య నియంత్రణ మండలి, పరిశ్రమలు, ఫిషరీష్, రెవెన్యూ ఉన్నతాధికారులు, కాకినాడ జిల్లా కలెక్టర్‌తో ఓ కమిటీని ఏర్పాటు చేస్తాం. దీనిలో మత్స్యకార ప్రతినిధులు, స్థానిక నాయకులకు స్థానం ఇవ్వాలని నిర్ణయించాం. సమస్యల పరిష్కారంతోపాటు- జీవనోపాధి మెరుగుదల, తీర ప్రాంత గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనపైనా ఈ కమిటీ- దృష్టిపెడుతుంది. నష్ట పరిహారం మదింపు గురించి చర్చిస్తుంది. మత్స్యకారుల సమస్యలను అధ్యయనం చేసి, అమలు చేయదగిన సిఫారసులతో కూడిన నివేదికను కమిటీ- సిద్ధం చేస్తుంది. ఆ నివేదిక ఆధారంగా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని పవన్ పేర్కొన్నారు. మచిలీపట్నం, అంతర్వేది తదితర ప్రాంతాల్లో మత్స్యకారులు వేటకు వెళ్లేందుకు అవకాశం ఇవ్వడంపైనా ప్రత్యేక దృష్టి సారించాలని సూచించినట్లు- తెలిపారు. సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం కష్ట జీవులకు భరోసా కల్పిస్తుందన్నారు. ఉప్పాడ మత్స్యకారుల సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లి.. వారి సంక్షేమానికి ప్రాధాన్యమిస్తామని పవన్ పేర్కొన్నారు. అసెంబ్లీ సమావేశాలు ముగిసిన తరువాత స్వయంగా ఉప్పాడ మత్స్యకారులతో కూర్చొని అన్ని సమస్యలపై సమగ్రంగా చర్చిస్తానని ఆయన తెలిపారు.

# సరూర్ నగర్ స్టేడియంలో ఈనెల 29 న గిన్నిస్ వరల్డ్ రికార్డు బతుకమ్మ పండగ



**హైదరాబాద్, సెప్టెంబర్ 24 ( సమయం న్యూస్):** ఈనెల 28 న ఎల్.బీ. స్టేడియంలో నిర్వహించ తలపెట్టిన వరల్డ్ గిన్నిస్ బుక్ రికార్డ్ బతుకమ్మ ఈవెంట్ ను 29 వ తేదీకి వాయిదా వేసినట్లు రాష్ట్ర పర్యాటక శాఖ తెలియచేసింది. ఈ వరల్డ్ బుక్ రికార్డ్ బతుకమ్మ ఉత్సవాన్ని ఎల్.బీ. స్టేడియంలో కాకుండా సరూర్ నగర్ స్టేడియంలో నిర్వహిస్తున్నట్టు తెలిపింది. సరూర్ నగర్ లో సెప్టెంబర్ 29 న నిర్వహించే అతిపెద్ద బతుకమ్మ ఉత్సవానికి పెద్ద సంఖ్యలో మహిళలు హాజరవుతారని తెలిపింది. వరసగా వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపిన నేపథ్యంలో ఎల్.బి స్టేడియం నుండి సరూర్ నగర్ స్టేడియంకు మార్చినట్లు ఒక ప్రకటనలో పర్యాటక శాఖ తెలియచేసింది.



**కామారెడ్డి, సెప్టెంబర్ 24 (సమయం న్యూస్):** కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గంలోని నసురుల్లాబాద్ మండలం దుర్కి శివారులో నూతనంగా నిర్మించిన ప్రభుత్వ గిరిజన బాలికల ఇంటర్, డిగ్రీ వసతి గృహాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ పోచారం శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ శ్రీ కాసుల బాలరాజు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. తదనంతరం స్థానిక బాన్సువాడ, నసురుల్లాబాద్ మండల బంజారా నాయకులు ఏర్పాటు చేసిన బోగ్ బండార్ కార్యక్రమంలో పాల్గొన్న పోచారం, జగదంబా మాత, సేవలాల్ మహరాజ్ చిత్రపటాల వద్ద ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోచారం శ్రీనివాసరెడ్డి, "బాలికల విద్యకు, వసతి గృహాల ఏర్పాటుకు నేను మొదటి ప్రాధాన్యత ఇస్తాను. మహిళా విద్యావంతురాలు అయితే సమాజం సక్రమంగా ముందుకు సాగుతుంది" అన్నారు. తాను మొదటి సారి ఎమ్మెల్యేగా గెలిచినప్పుడు బాన్సువాడ నియోజకవర్గంలో కేవలం ఒకే జూనియర్ కళాశాల ఉండేదని, ప్రస్తుతం మొత్తం 31 కళాశాలలు అందుబాటులోకి వచ్చినట్లు గుర్తుచేశారు. బాన్సువాడ నియోజకవర్గాన్ని లి"ఎడ్యుకేషన్ హబ్"లిగా మార్చేందుకు కృషి చేస్తున్నానని, బాలికలు ఉన్నత చదువులు కొనసాగిస్తూ ఉన్నత శిఖరాలు అధిరోహించడం తన ఆకాంక్ష అని పేర్కొన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా గిరిజన అధికారి శ్రీ సతీష్, ఉమ్మడి బీర్కూర్ మండల మార్కెట్ కమిటీ అధ్యక్షులు శ్రీమతి దుర్గం శ్యామల శ్రీనివాస్, బాన్సువాడ-నసురుల్లాబాద్ మండల నాయకులు,ప్రజాప్రతినిధులు,విద్యార్థినిలు పాల్గొన్నారు.

# బొల్లారంలో కొనసాగుతున్న స్వచ్ఛత హి సేవ కార్యక్రమాలు



**పటాన్ చెరు, జిన్నారం , సెప్టెంబర్ 24(సమయం న్యూస్) :** స్వచ్ఛత హి సేవ 2025 కార్యక్రమం లో భాగంగా బొల్లారం మున్సిపల్ కమిషనర్ శ్రీ బి.కిషన్ పలు శుభ్రత కార్యక్రమాలు చేపట్టారు. జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్ గ్రౌండ్ వద్ద మార్నింగ్ వాకర్స్ తో కలిసి శ్రమదానం నిర్వహించి, ప్రజల్లో స్వచ్ఛతపై అవగాహన కల్పించారు. తదుపరి 22వ వార్డులో పర్యటించిన కమిషనర్ గారు, చెత్తను తడి, పొడి చెత్తగా వేరు చేసి మున్సిపల్ స్వచ్ఛ ఆటోలకు ఇవ్వాలని ప్రజలను కోరారు. చెత్తను బహిరంగ ప్రదేశాల్లో వేయడం వల్ల కలిగే నష్టాలను వివరించి, ప్రజలు మున్సిపాలిటీకి సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్, వార్డు ప్రజలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొని శుభ్రతా కార్యక్రమానికి తోడ్పడ్డారు

# రుద్రారం గ్రామంలో పంటల నమోదు కార్యక్రమం పర్యవేక్షించిన -DAO రాజరత్నం





**కొడంగల్ మండలం, సెప్టెంబర్,24-09(సమయం న్యూస్) :** ఈ సందర్భంలో రాజరత్నం మాట్లాడుతూ,వికారాబాద్ జిల్లా కొడంగల్ మండల పరిధిలోని రైతులు వేసిన పంటల వివరాలను అక్టోబర్ 31, 2025 లోగా గ్రామాల వారీగా, సర్వే నంబరు వారీగా తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని సూచించారు. పత్తి, మొక్కజొన్న, పెసలు పంటలు వేసిన రైతులు వీలైనంత త్వరగా నమోదు నమోదు చేసుకోవాలని సూచించారు. పంట నమోదు ఆధారంగానే ప్రభుత్వం పంటల కొనుగోలు, రైతుల పంటనష్టం పరిహారాలు, రైతు భరోసా వంటి ప్రభుత్వ పథకాల లబ్ధి అందిస్తుందని ఆయన పేర్కొన్నారు. రైతులు తమ గ్రామాల వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించి పంటల వివరాలను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రాజరత్నం డీఏఓ వికారాబాద్, జి. తులసి, ఎంఏఓ, శ్రీపతి రెడ్డి, ఏఈఓ, రైతులు వెంకటయ్య, మొయినుద్దీన్ మరియు ఇతరులు పాల్గొన్నారు.

# పర్వతగిరి మండలం లో యూరియా కొరతతో రైతుల గోస



**వరంగల్ సెప్టెంబర్ 24. (సమయం న్యూస్) :** అర్ధరాత్రి నుండి యూరియా కోసం క్యూలైన్లు కట్టిన రైతులు సమయానికి రాని అధికారులు సరిపడలేని యూరియా ఫోన్ చేసి తమ బాధలు మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు గారికి వెళ్ళబుచుకున్న రైతులు వెంటనే స్పందించిన ఎర్రబెల్లి దయాకర్ రావు గారు

ఎర్రబెల్లి కామెంట్స్: రైతుల గోస విని వెంటనే స్పందించిన మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు గారు పర్వతగిరి మండలం కేంద్రంలో ని కల్లెడ ప్రాధమిక వ్యవసాయ సహాకార సంఘ కేంద్రంలో కి వెళ్లి రైతుల దీన స్థితి కి చలించి సంబంధిత అధికారులకు ఫోన్ చేసి రైతుల బాధలు తెలియజేసి తక్షణమే యూరియా ఇవ్వాల్సిందిగా డిమాండ్ చేశారు. రైతులు పొద్దున్నుండి తిండి తిప్పలు లేక ఎరువుల కోసం ఎదురు చూస్తున్న వారికి 1 బస్తా ఇచ్చి మాకు మభ్య పెడుతున్నారు అని తెలిపారు. ప్రజాపాలన అని ప్రజలని ఈ ప్రభుత్వం ప్రజలని రాక్షసులు గా వేదిస్తున్నారనికెసిఆర్ గారి హయాంలో రాజులుగా బ్రతికిన రైతులు ఈ దూర్మార్గపాలనలో రైతులు ఎరువులకోసం అధికారుల కాళ్లు పట్టుకుంటే స్థితికి వచ్చారు. ఒకప్పుడు తెలంగాణ లో రైతు రాజ్యంగా ఒక వెలుగు వెలగగా నేడు రాక్షస రాజ్యం నడుస్తుంది. ఎరువుల సరఫరా లో అటు కేంద్రప్రభుత్వం, ఇటు రాష్ట్ర ప్రభుత్వం ఫెయిల్ అయింది. నాడు కెసిఆర్ గారి హయాంలో 6 నెలల ముందే ఎరువులు నిలువ చేసి రైతులకు ఎరువుల కొరత లేకుండా చూసే వారు కానీ ఈ ప్రభుత్వానికి ముందు చూపులేక రైతులను ఆగం చేస్తున్నారు అని ఈ సందర్భంగా వారు అన్నారు.

# వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ భవిష్యత్ నాయకుల శిక్షణ శిబిరం విజయవంతం



**సికింద్రాబాద్, సెప్టెంబర్ 23 (సమయం న్యూస్) :** వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహించిన 'ఫ్యూచర్ లీడర్స్ ట్రైనింగ్ సెమినార్ ఘనంగా ముగిసింది. ఈ శిబిరం సెప్టెంబర్ 22, 23 తేదీల్లో సికింద్రాబాద్‌లోని ప్రధాన కార్యాలయంలో జరిగింది. ఈ శిక్షణలో వాసవి ఉద్యమానికి చెందిన యువ నాయకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. నాయకత్వ నైపుణ్యాలు,వ్యాపార అభివృద్ధి, కమ్యూనికేషన్, సామాజిక సేవా పద్ధతులపై వారికి శిక్షణ ఇచ్చారు. ఈసారి ప్రత్యేకంగా డిజిటల్ టూల్స్,ముఖ్యంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగం గురించి వివరించారు. ఈ ప్రత్యేక సెషన్‌ను డిజిటల్ కనెక్ట్ సీఈఓ నికీలు గుండా నిర్వహించారు. ఉపయోగిస్తే నాయకులు తమ సమయాన్ని ఆదా చేసుకోవచ్చని,అలాగే క్లబ్ కార్యకలాపాలు, సామాజిక సేవ, వ్యక్తిగత అభివృద్ధిని వేగవంతం చేయవచ్చని నికీలు గుండా వివరించారు. ఈ శిబిరాన్ని విజయవంతం చేయడంలో ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఎరుకుల్ల రామకృష్ణ, చైర్మన్ నాగేశ్వరరావు కీలక పాత్ర పోషించారు. ఈ శిక్షణ శిబిరం వాసవి ఉద్యమాన్ని మరింత బలోపేతం చేసి, భవిష్యత్ నాయకులను తీర్చిదిద్దుతుందని నిర్వాహకులు అన్నారు.

# అల్ప సంఖ్యాకుల సంక్షేమమే సంక్షేమ శాఖ ధ్యేయం

- జిల్లా అల్పసంఖ్యాకుల సంక్షేమ శాఖ అధికారి ఎండి. ముజాహిద్
- ( సమయం ఇంటర్వ్యూలో...)



**ఖమ్మం సెప్టెంబర్ 24 :** అల్ప సంఖ్యాకుల సంక్షేమమే ధ్యేయంగా తమ శాఖపనిచేస్తుందని జిల్లా అల్ప సంఖ్యాకుల సంక్షేమ శాఖ అధికారి ఎండి ముజాహిద్ తెలిపారు. సమయం ఖమ్మం ఉమ్మడి జిల్లా ప్రతినిధి యం డి.షఫీయు జమ కు ఇంటర్వ్యూలోఅల్ప సంఖ్యాకుల సంక్షేమ శాఖ పథకాలు బి అమలు గురించి వివరించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో ఈ ఆల్పా సంఖ్యాకుల సంక్షేమ శాఖ ఏర్పడింది అని పేర్కొన్నారు. ఆనాటి నుండి నేటి వరకు అల్ప సంఖ్యాకుల సంక్షేమ శాఖ అల్ప సంఖ్యాకుల అభివృద్ధికి అనేక పథకాలు అమలుపరుస్తోం దని వివరించారు. పురుషులు, మహిళలు తో పాటు విద్యార్థులు , యువజనుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని తమ శాఖ ,ప్రభుత్వం ప్రకటించిన ఆల్పా సంఖ్య కుల సంక్షేమ అభివృద్ధి పథకాలను అమలు పరచడం చేస్తుందని తెలిపారు. ఈ పథకాలలో సబ్సిడీ పథకాలతోపాటు కొన్ని ప్రత్యే సందర్భాలలో .. రంజాన్, క్రిస్మస్ పర్వదినోత్సవాల సమయాలలో ఇఫ్తార్ , ఫీస్ట్ విందులు.. బట్టల పంపిణీ వంటి కార్యక్రమాలు చేపడుతుంటామన్నారు. మైనార్టీ విద్యార్థుల ఉపకార వేతనాలు విదేశీ విద్య నిధుల మంజూరు మాత్రమే కాకుండా అల్ప సంఖ్యాక యు-ువజనులకు శిక్షణాధి కి కూడా తమ శాఖ ఆధ్వర్యంలో విభిన్న కార్యక్రమాలు నిర్వహిస్తుంటామన్నారు. సాధారణంగా ఉపకార వేతనాలు, ఫీజు రియంబర్స్ మెంట్లతో పాటు సబ్సిడీ పథకాలను సంవత్సరం పాటు అమలు చేస్తూనే ఉంటామన్నారు. సంవత్సరం క్రితం కుట్టు మిషన్ల పంపిణీ కోసం ముస్లిం, మైనార్టీలు క్రిస్టియన్ల నుండి దరఖాస్తులు ఆహ్వానించిన శాఖ ఏ వర్గాలకు ఎంత మేరకు కుట్టు మిషన్లను పంపిణీ చేసిందనే ప్రశ్నకు ... ఖమ్మం జిల్లాకు సంబంధించిన ఐదు నియోజకవర్గాలలో మూడు నియోజకవరలలో క్రి స్టియన్ మైనార్టీలకుట్టుమషన్లను పంపిణీ చేశామన్నారు. కుట్టుమిషన్లకు సంబంధించి పాలేరు ఖమ్మం సత్తుపల్లి నియోజకవర్గం మైనార్టీలకు కుట్టు మిషన్లు పంపిణీ చేయగా త్వరలో మధిర వైరా నియోజకవర్గాలలో కూడా మిగిలిన మైనార్టీ క్రిస్టియన్లకు కుట్టు మిషన్లను పంపిణీ చేస్తామన్నారు. మొత్తం ఐదు నియోజకవర్గాలకు సంబంధించి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా క్రిస్టియన్ మైనార్టీలు మొత్తం 1, 475 దరఖాస్తులు రాగా అందులో 76 మందిని ఎంపిక చేసిన అన్నారు. ముస్లిం మైనార్టీలకు సంబంధించి మొత్తం 5,644 దరఖాస్తులు వచ్చాయని , ఇవిపరిశీలనలో ఉన్నాయన్నారు. ఇటీవల ప్రభుత్వం కొత్తగా 2 పథకాలను ప్రకటించిన దని తెలిపారు. ఒకటి ఇందిరమ్మ మైనార్టీ మహిళ యోజన రెండవది రేవంతన్నకా సహారా పథకాలని వివరిస్తూ విడాకులు పొందిన వారువితంతువులు,నాథలు, అవివాహిత మహిళలు చిన్న వ్యాపారాల అభివృద్ధికిసహాయార్థం 50వేల రూపాయల చొప్పున ఇందిరమ్మ మైనార్టీ మహిళ యోజన పథకానికి దరఖాస్తు చేసుకోవచ్చు అని పేర్కొన్నారు. ఫకీరు , దూదేకుల కు సంబంధించి రేవంతన్నకా సహారా పథకం కింద మోపెడు వాహనాలకు గాను లక్ష రూపాయల చొప్పున ఆర్థిక సహాయం కోసం దరఖాస్తులకు ఆహ్వానించామన్నారు. ఒక కుటుంబానికి ఒక లబ్ధిదారుడికి మాత్రమే దరఖాస్తుకు అర్హులని , ఈ మోపెడు వాహనం కోసం అభ్యర్థులకు 21 నుండి 55 సంవత్సరాల వరకు వయసు పరిమితి విధించడం జరిగిందన్నారు. ఈ రెండు పథకాలు కూడా పూర్తి గా 100% సబ్సిడీతో కూడినవని స్పష్టం చేశారు. మరిన్ని వివరాలకు తమ శాఖ కార్యాలయానికి సంప్రదించవచ్చని తెలిపారు. ఈనెల 1 9వ తేదీ నుండి ప్రారంభమైన దరఖాస్తుల ప్రక్రియ వచ్చే నెల అక్టోబర్ 6 వ తేదీ వరకు తుది గడువును విధించామని తెలిపారు. అల్ప సంఖ్యాకుల సంక్షేమమే ధ్యేయంగా తమ శాఖ పనిచేస్తుందని మ-రోసారి పునర్ఘటించారు.

# దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో సందర్భంగా బగలాముఖి శక్తిపీఠంలో ప్రత్యేక పూజలు!

- జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్.!
- జిల్లా గ్రంధాలయసంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి.!!!



**శివంపేట్ సెప్టెంబర్ 24( సమయం న్యూస్) :** శివ్వంపేట మండల కేంద్రంలోని శ్రీ భగలాముఖి శక్తిపీఠం అమ్మవారి దేవాలయంలో శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో సందర్భంగా మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ సుహాసిని రెడ్డి అమ్మవారిప్రత్యేక పూజలో పాల్గొన్నారు, వారు మాట్లాడుతూ అమ్మ వారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని అమ్మవారిని కోరుకున్నాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో శివ్వంపేట మండల అధ్యక్షులు సుదర్శన్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్,ప్రముఖ సంఘ సేవ అవార్డు గ్రహీత బండారి గంగాధర్, శివంపేట గ్రామ తాజా మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్, మాజీ వార్డు సభ్యులు వంజరి కొండలు శివ్వంపేట్ మండల నాయకులు మన్నే శ్రీనివాస్, ఆంజనేయులు గౌడ్, నరేష్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొనారు.

# రైతును రాజు చేయడమే లక్ష్యం : మంత్రి పొంగులేటి



**ఖమ్మం, సెప్టెంబర్ 24 :** ( సమయం న్యూస్ ) రైతును రాజు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం కార్యాచరణ అమలు చేస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం ఖమ్మం రూరల్ మండలం యం. వెంకటాయపాలెం గ్రామంలో 15 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న 9 వేల 700 మెట్రిక్ టన్నుల శీతల గోదాముల నిర్మాణానికి జిల్లా కలెక్టర్, సిపి లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత 10 సంవత్సరాల కాలంలో గత పాలకులు గిడ్డంగుల సామర్థ్యం 3 లక్షల మెట్రిక్ టన్నుల పెంచితే, మన ప్రజా ప్రభుత్వం 5 లక్షలకు పైగా మెట్రిక్ టన్నుల గోదాముల నిర్మాణ పనులు చేపట్టిందని, రాబోయే 3 సంవత్సరాలలో వీటిని పూర్తి చేస్తామని అన్నారు. గిడ్డంగుల సంస్థ ద్వారా గతంలో ఎన్నడు లేని విధంగా మొట్టమొదటిసారిగా జిల్లాలో పైలట్ ప్రాజెక్ట్ గా కోల్డ్ స్టోరేజ్ నిర్మాణానికి శ్రీకారం చుట్టామని, 9700 మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో కోల్డ్ స్టోరేజ్ ను 15 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్నామని, సంవత్సర కాలంలో కోల్డ్ స్టోరేజ్ నిర్మాణం పూర్తి చేసి, వాణిజ్య పంటలు పండించే రైతన్నలకు ప్రైవేటు కంటే అతి చౌకగా కోల్డ్ స్టోరేజ్ అందుబాటు లోకి తీసుకుని వస్తామని అన్నారు. రైతు భరోసా కింద పెట్టుబడి సహాయం ఎకరానికి 12 వేల రూపాయలకు పెంచడం జరిగిందని, 9 రోజులలో 9 వేల కోట్ల రూపాయలను రైతుల ఖాతాలో జమ చేయడం జరిగిందని, 25 లక్షల మంది రైతులకు 21 వేల కోట్ల రూపాయలు రైతుల రుణమాఫీ పూర్తి చేసామని, సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు 500 రూపాయల బోనస్ అందించామని అన్నారు. రైతులను రాజు చేయడమే లక్ష్యంగా నాణ్యమైన విత్తనాలు పంపిణీ చేస్తున్నా మని అన్నారు. కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి వల్ల యూరియా సమస్య ఏర్పడితే ఢిల్లీలో రైతుల పక్షాన పోరాటం చేసి రైతులకు యూరియా సరఫరా చేసామని,రాబోయే వారం రోజులలో యూరియా సమస్య పరిష్కారం అవుతుందని అన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన మాట మేరకుపేద ప్రజల ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా, ఉగాది నుంచి నిరుపేదలకు రేషన్ ద్వారా సన్న బియ్యం పంపిణీ,11 లక్షల నూతన రేషన్ కార్డుల పంపిణీ చేశామని తెలిపారు. గత పాలకులు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో పేదలను మోసం చేస్తే మన ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో మొదటి విడతలో 4.5 లక్షల ఇండ్లు మంజూరు చేశామని, మిగిలిన అర్హులకు కూడా తదుపరి విడతల్లో తప్పని సరిగా ఇండ్లు మంజూరు చేస్తామని, మరో 3 సార్లు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు. ప్రతి సోమవారం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు నిధులు బ్యాంకు ఖాతాలలో జమ చేస్తున్నామని అన్నారు. అర్హులైన నిరు పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసే బాధ్యత ప్రభుత్వం తీసుకుందని అన్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ 15 కోట్ల అంచనాతో చేపట్టిన కోల్డ్ స్టోరేజ్ నిర్మాణ పనులకు నేడు శంకుస్థాపన చేసుకోవడం సంతోషకరమని,కోల్డ్ స్టోరేజ్ కోసం అవసరమైన 10 ఎకరాల స్థలం కేటాయించడం జరిగిందని, మంత్రి ఆదేశాల మేరకు కోల్డ్ స్టోరేజ్ కు డబుల్‌లైన్ రోడ్డు అనుసంధానం చేసేందుకు చర్యలు చేపడతామని అన్నారు. కోల్డ్ స్టోరేజ్ నిర్మాణంతో స్థానికంగా రైతులకు మేలు జరుగుతుందని, ఉద్యానవన శాఖ పంటల ఉత్పత్తి పెరుగుతుందని, మిర్చి రైతులకు కూడా కోల్డ్ స్టోరేజ్ ఉపయోగ పడుతుందని అన్నారు. రైతులు కోల్డ్ స్టోరేజ్ నిర్మాణం కానున్న నేపథ్యంలో పంటల మార్పిడి విధానం అమలు చేయాలని, లాభాదాయక పంటల సాగు వైపు దృష్టి సారించాలని అన్నారు. పోలీస్ కమీషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ గిడ్డంగుల శాఖ ఆధ్వర్యంలో పెద్ద గోడౌన్ రైతులకు అందుబాటులోకి వచ్చి భవిష్యత్తులో రైతులు మార్కెట్లో పంట మంచి ధర సాధించేందుకు కోల్డ్ స్టోరేజ్ మంచి అవకాశం లభిస్తుందని అన్నారు.కోల్డ్ స్టోరేజ్ నిర్మాణంతో ఈ ప్రాంత సమగ్ర అభివృద్ధికి బాటలు పడతాయని సిపి ఆకాంక్షించారు.రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు మాట్లాడుతూ స్థానిక రైతులకు ఉపయోగపడే విధంగా కార్పోరేషన్ చరిత్రలో మొట్టమొదటి సారిగా కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటు చేయడం జరుగుతున్నదని, దీనిని రైతులు పూర్తి స్థాయిలో ఉపయోగించు కోవాలని అన్నారు. మంత్రి సూచనల మేరకు రాష్ట్రంలో మరో 5 లక్షల టన్నుల గోదాములు నిర్మించి గిడ్డంగుల సంస్థ సామర్థ్యం 10 లక్షల టన్నులకు పెంచేందుకు కృషి చేస్తున్నామని, ఇప్పటికే మూడు లక్షల టన్నుల గోదాములు నిర్మాణానికి అవసరమైన స్థల కేటాయింపు జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఎండి కొర్ర లక్ష్మీ, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకోబు, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, పీఆర్ ఇఇ మహేష్ బాబు, ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ రాంప్రసాద్, వివిధ శాఖల అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# నల్లకుంట కలుషితంపై ప్రకృతి ప్రేమికుని దీక్ష

- నల్లకుంట ప్రాంతానికి చేరుకొని జ్ఞానేశ్వర్ దీక్ష
- దోమడుగు గ్రామస్తుల సంఘీభావం




**పటాన్ చెరు, గుమ్మడిదల, సెప్టెంబర్ 24(సమయం న్యూస్) :** సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మున్సిపల్ పరిధిలోని దోమడుగు గ్రామంలో గల నల్లకుంట జలాలు తీవ్ర కాలుష్యానికి గురైందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బొంతపల్లి పారిశ్రామిక వాడలోని కొన్ని పరిశ్రమల నుండి విడుదలవుతున్న రసాయన వ్యర్థ జలాల వలన నల్లకుంట నీరు గులాబీ రంగులోకి మారిపోయిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా నల్లకుంటకు సమీపంలో ఉన్న హెట్రో పరిశ్రమే దీనికి కారణమని వారు తెలిపారు. ఈ పరిణామంపై పర్యావరణ ప్రేమికుడు జ్ఞానేశ్వర్ తీవ్రంగా స్పందించారు. మంగళవారం ఉదయం నల్లకుంట వద్దకు చేరుకొని గ్రామస్థులతో సమావేశమై సమస్యను పరిశీలించిన ఆయన, కాలుష్యం నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ నిరాహార దీక్షకు దిగారు. ఆయన దీక్షకు గ్రామస్తులు మద్దతు పలుకుతూ పెద్ద సంఖ్యలో అక్కడ చేరుకున్నారు. అయితే, దీక్షకు సంబంధించి అనుమతి తీసుకోలేదనే కారణంతో పోలీసులు అక్కడకు చేరుకుని జ్ఞానేశ్వర్‌ను అదుపులోకి తీసుకున్నారు. దీంతో గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ కాలుష్య సమస్యను పరిష్కరించాలని, హానికరమైన వ్యర్థాలను వదలకుండా అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. స్థానికుల వాదన ప్రకారం, పరిశ్రమల కారణంగా భూగర్భ జలాలు, చెరువులు కాలుష్యానికి గురై పంటలు దెబ్బతింటున్నాయి. ప్రజల ఆరోగ్యం ప్రమాదంలో పడుతోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యపై అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# సికింద్రాబాద్ బతుకమ్మ ఉత్సవాల్లో ఘనంగా పాల్గొన్న డిప్యూటీ మేయర్ శ్రీమతి మోతే శ్రీలత శోభన్ రెడ్డి





**హైదరాబాద్ సెప్టెంబర్ 24( సమయం న్యూస్). :** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ గౌరవ డిప్యూటీ మేయర్ శ్రీమతి మోతే శ్రీలత శోభన్ రెడ్డి గారు, సికింద్రాబాద్ నియోజకవర్గానికి చెందిన కార్పొరేటర్లతో కలిసి సికింద్రాబాద్ బతుకమ్మ ఉత్సవాలలో ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్కిల్ పరిధిలోని స్వయంసహాయక సంఘాల ) సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని బతుకమ్మ ఉత్సవాలను మరింత వైభవంగా నిర్వహించారు. రంగురంగుల పూలతో అలంకరించిన బతుకమ్మలు ఆకర్షణీయంగా కనిపించాయి. సాంప్రదాయ గీతాలు, నృత్యాలతో కార్యక్రమ ప్రాంగణం కళకళలాడింది.

విజేతలకు ప్రోత్సాహక బహుమతులుగా 1వ, 2వ, 3వ స్థానాల్లో నిలిచిన బతుకమ్మలకు డిప్యూటీ మేయర్ గారు స్వయంగా బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ శ్రీమతి మోతే శ్రీలత శోభన్ రెడ్డి గారు మాట్లాడుతూ, “బతుకమ్మ పండుగ తెలంగాణ సాంస్కృతిక ప్రత్యేకతకు ప్రతీక. ఈ ఉత్సవాల ద్వారా మహిళల ఐక్యత, సాంప్రదాయ విలువలు, సాంస్కృతిక వారసత్వం తరతరాలకు చేరవేయబడతాయి. ప్రభుత్వం మద్దతుతో ప్రతి సంవత్సరం బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం ఆనందదాయకం. మహిళల ప్రతిభను వెలికితీసే వేదికలుగా కూడా ఈ ఉత్సవాలు నిలుస్తున్నాయి” అని పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, జిహెచ్ఎంసి సర్కిల్ సికింద్రాబాద్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు, శ్రీనాథ్, అధికారులు, మహిళలు, పిల్లలు మరియు స్థానిక ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# అన్నపూర్ణాదేవి అవతారంలో బొంతపల్లి భద్రకాళి దర్శనం



**పటాన్ చెరు, గుమ్మడిదల, సెప్టెంబర్ 24(సమయం న్యూస్) :** భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. బుధవారం నాడు అమ్మవారు అన్నపూర్ణాదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చి కృప కటాక్షాలు ప్రసాదించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అలంకరణలు, పుష్పాలంకారాలు చేసి అమ్మవారిని తీర్చిదిద్దారు. ఉదయం నుండి ఆలయ ప్రాంగణంలో భక్తుల రద్దీ అధికంగా కనిపించింది. ఆలయ కమిటీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ ఈ శరన్నవరాత్రి ఉత్సవాలు విశేషంగా జరుగుతున్నాయని, ప్రతిరోజు ఒక అవతారంలో అమ్మవారిని అలంకరించి అర్చనలు నిర్వహిస్తున్నామని తెలిపారు. నవరాత్రి ఉత్సవాల దృష్ట్యా ఎవరికి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. భక్తుల సాఫల్యం కోసం అర్చకులు ప్రతిరోజు ప్రత్యేక పూజలు, చండీ హెూమాలు నిర్వహిస్తున్నారని చెప్పారు. ఉత్సవాల సందర్భంగా ఆలయంలో అర్చనలు, హారతులు నిర్వహించబడుతుండగా, మహిళలు, పిల్లలు, వృద్ధులు సమానంగా పాల్గొని అమ్మవారి అనుగ్రహం కోసం ప్రార్థనలు చేశారు. భక్తి, ఆధ్యాత్మికత, ఆనందంతో నిండిన వాతావరణంలో ఉత్సవాలు సాగుతున్నాయి.

# కీర్తిశేషులు మూడవత్ రవి నాయక్ దశదినకర్మలో పాల్గొని శ్రద్ధాంజలి

- బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్



**శేరిలింగంపల్లి సెప్టెంబర్ 24 సమయం న్యూస్. :** గచ్చిబౌలి డివిజన్ నేతాజీ నగర్ కాలనీలో కీర్తిశేషులు మూడవత్ రవినాయక్ దశదినకర్మ కార్యక్రమంలో బుధవారం బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రవి నాయక్ చాలా మంచి వ్యక్తి అని అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ ఉండేవాడన్నారు. మంచి వాళ్ళకే తొందరగా చావు వస్తుందనేది నిజమైతే అది రవి నాయక్ విషయంలో నూటికి నూరుపాలు నిజమన్నారు. ఆయన మృతికి సంతాపం తెలియజేస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. రవి నాయక్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆకుటుంబానికి మనోధైర్యం ప్రసాదించాలని. భగవంతుని మనసారా కోరుకుంటున్నానని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కాలు ఉపాధ్యక్షులు రాయుడు, లక్ష్మారెడ్డి, రవి నాయక్, గణేష్ నాయక్, రాజు నాయక్, సాయి నాయక్ , మూడవ త్ కుటుంబ సభ్యులు బంధుమిత్రులు పెద్ద ఎత్తున పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు

# రాయపోల్ మండల ప్రజలకు దసరా ప్రత్యేక ఆఫర్.

- అక్టోబర్ 1న ఉదయం 10 గంటలకు లక్కీడ్రా




**రాయపోల్,సెప్టెంబర్24:** మండల కేంద్రం రాయపోల్ కు చెందిన షారి సెంటర్ నిర్వాహకులు ఉషణగల్ల అశోక్ రాయపోల్ మండల ప్రజల కోసం పండుగ శుభాకాంక్షలతో ప్రత్యేక దసరా ఆఫర్ ప్రకటించారు. ఈ కార్యక్రమం అక్టోబర్ 1, 2025న ఉదయం 10 గంటలకు లక్కీ డ్రా నిర్వహించడం జరుగుతుందన్నారు .టోకెన్ ధర కేవలం రూ. 200 మాత్రమేనని తెలిపారు. లక్కీ డ్రాలో విజేతలకు ఆకర్షణీయమైన బహుమతులు అందజేయనున్నారు. 1వ బహుమతి మేక,2వ బహుమతి పట్టు చీర,3వ బహుమతి,రూ. 500 నగదు గా అందజేయడం జరుగుతుందన్నారు. దసరా సందర్భాన్ని పురస్కరించుకుని అందరూ పాల్గొని ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు.

# అన్నపూర్ణ దేవి రూపంలో అమ్మవారి దర్శనం





**కోస్గి మున్సిపాలిటీ, సెప్టెంబర్,24-09(సమయం న్యూస్) :** అన్నపూర్ణ దేవి రూపంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. దేవి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని పట్టణములో కొలువుదీరిన దుర్గామాత విశేష పూజలు అందుకుంటున్నారు. బుధవారం నారాయణపేట జిల్లా కొడంగల్ నియోజకవర్గం కోస్గి పట్టణ కేంద్రంలో శ్రీ అయ్యప్ప స్వామి ఆలయ ప్రాంగణంలో కొలువైన అన్నపూర్ణ దేవి రూపంలో అమ్మవారి పూజ కార్యక్రమాలు పూజారి హంపయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. దుర్గా దేవి అమ్మవారు వివిధ రూపాలలో 9 రోజులపాటు దర్శనమిచ్చే అమ్మవారు మూడవ రోజు అన్నపూర్ణ దేవి రూపంలో పసుపురంగు చీర ధరించి, దద్దోజనం తో ప్రసాదం చేసి అమ్మవారు ఘనంగా పూజలు అందుకుంటుంది. అనంతరం మహిళలు బతుకమ్మ పాటలు పాడుతూ,సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పట్టణ మహిళలు,పెద్దలు పెద్దఎత్తున పూజలతో పాల్గొన్నారు. మండపం నిర్వాహకులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# 1258 మంది సింగరేణి బదిలీ వర్కర్లను జనరల్ అసిస్టెంట్లుగా క్రమబద్ధీకరణ

● సీఎండీ శ్రీ ఎన్.బలరామ్ ఆదేశాల మేరకు ఉత్తర్వుల విడుదల

**హైదరాబాద్ సింగరేణి భవన్, సెప్టెంబరు 24,( సమయం న్యూస్).:** సింగరేణి సంస్థలో బదిలీ వర్కర్లుగా చేరి భూగర్భ గనులు, ఓపెన్ కాస్ట్ గనులు లేదా సర్ఫేస్ లో పనిచేస్తూ 190/240 మస్టర్లు పూర్తి చేసిన వారిని జనరల్ అసిస్టెంట్ కేటగిరి - 1 గా క్రమబద్ధీకరించేందుకు వీలుగా సింగరేణి యాజమాన్యం ఉత్తర్వులు విడుదల చేసింది. 2024 డిసెంబర్ 31 మరియు అంతకు ముందు తమ సంవత్సరకాలం సర్వీసు చేసిన వారిని భూగర్భ గనుల్లో అయితే 190 మస్టర్లు, ఓపెన్ కాస్ట్ గనుల్లో లేదా సర్ఫేస్ లో అయితే 240 మస్టర్లు పూర్తి చేసి ఉన్న బదిలీ వర్కర్లను జనరల్ అసిస్టెంట్ కేటగిరి-1 గా క్రమబద్ధీకరించడానికి యాజమాన్యం అంగీకరించిందని పేర్కొన్నారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసినట్లు వెల్లడించారు. ఈ క్రమబద్ధీకరణ విషయమై సింగరేణి సీఎండీ శ్రీ ఎన్. బలరామ్, డైరెక్టర్ పర్సనల్ శ్రీ గౌతమ్ పొట్రు లతో గుర్తింపు కార్మిక సంఘం అయిన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ జరిపిన చర్చల అనంతరం యాజమాన్యం ఈ సానుకూల నిర్ణయం తీసుకున్నది. ఈ మేరకు క్రమబద్ధీకరణ ప్రతిపాదనలు పంపించాల్సిందిగా జనరల్ మేనేజర్ (పర్సనల్) ,ఐ ఆర్ %పి ఎం బుధవారం అన్ని ఏరియాలకు ఒక సర్క్యులర్ జారీ చేశారు.

ఏరియాల వారీగా: రామగుండం-2 ఏరియాలో 303 మంది బదిలీ వర్కర్లను జనరల్ అసిస్టెంట్ కేటగిరి-1 గా క్రమబద్ధీకరించటం జరుగుతుంది. అలాగే భూపాలపల్లి ఏరియాలో 250 మందికి, శ్రీరాంపూర్ ఏరియాలో 241 మందికి, రామగుండం-3 %డ% అడ్రియాల ఏరియాలలో 167 మందికి, రామగుండం-1 లో 156 మందికి, మందమర్రిలో 64 మందికి, కార్పోరేట్ లో 21 మందికి, కొత్తగూడెం ఏరియాలో 20 మందికి, మణుగూరు ఏరియాలో 19 మందికి, బెల్లంపల్లి ఏరియాలో 11 మందికి, ఇల్లందు ఏరియాలో ఆరుగురికి జనరల్ అసిస్టెంట్ కేటగిరి-1గా క్రమబద్ధీకరించే ఉత్తర్వులు జారీ చేయనున్నట్లు తెలిపారు.

## భూపాలపల్లి నియోజకవర్గ పరిధిలోని దుర్గమాత ఆలయాలను సందర్శించి మాజీ ఎమ్మెల్యే గండ్ర దంపతులు

● శ్రీ అన్నపూర్ణ దేవిగా భక్తులకు దర్శనమిచ్చిన దుర్గామాత..



**భూపాల పల్లి సెపెంబర్24( సమయం న్యూస్) :** ఈ రోజు భూపాలపల్లి జవహర్నగర్ కాలనీ లోని మైన్స్ రెస్క్యూ స్టేషన్ నందు వేంచేసి ఉన్న శ్రీ దుర్గాదేవి ఆలయాన్ని సందర్శించి పూజలు నిర్వహించిన భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి గారు మరియు వరంగల్ జిల్లా మాజీ జడ్పీ ఛైర్పర్సన్ % భూపాలపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు గండ్ర జ్యోతి గారు. ఈ సందర్భంగా సింగరేణి రిటైర్డ్ ఉగ్యోగి వెలంగదుల శంకరయ్య - సుజాత గారు దుర్గా అమ్మవారికి చేయించిన మకర తోరణంను మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి జ్యోతి దంపతుల చేతుల మీదుగా ఆలయ ప్రధాన అర్చకుల వారికి అందచేయడం జరిగింది. అదే విధంగా భూపాలపల్లి మంజూరునగర్లోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో నిర్వహిస్తున్న దేవిశరన్నవరాత్రి ఉత్సవాలలో పాల్గొని అమ్మవారికి అభిషేకం, అర్చన మరియు చండీ పారాయణం నిర్వహించారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

● స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్.



**నిర్మల్ సెప్టెంబర్ 24( సమయం న్యూస్) :** బుధవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై సమీక్షా సంబంధిత అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. మండలాల వారీగా ఇప్పటి వరకు మంజూరైన ఇండ్లు, మార్కౌట్, బేస్‌మెంట్ తదితర అంశాలను సమీక్షించారు. అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, నెల 30 లోపు అనుమతులు పొందిన ఇందిరమ్మ ఇండ్లకు మార్కౌట్ ప్రక్రియ పూర్తిచేసి, వెంటనే నిర్మాణ పనులు ప్రారంభించాలని ఆదేశించారు. గ్రామ స్థాయిలో పంచాయతీ కార్యదర్శులు నిరంతరం ఇళ్ల నిర్మాణంపై పర్యవేక్షణ చేయాలని, ఎంపీడీవోలు, హౌసింగ్ అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఇళ్ల నిర్మాణానికి ఇసుక కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని, అలాగే ప్రతి దశకు సంబంధించిన ఫోటోలను నిబంధనల ప్రకారం సంబంధిత వెబ్‌సైట్‌లో సమయానికి అప్‌లోడ్ చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో హౌసింగ్ పీడీ రాజేశ్వర్, ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శంషాబాద్‌లో బీజేపీకి షాక్

● బీఆర్ఎస్‌లో చేరిన సీనియర్ నాయకుడు కొలను ప్రదీప్ రెడ్డి



**శంషాబాద్ సెప్టెంబర్24( సమయం న్యూస్) :** శంషాబాద్ మున్సిపాలిటీలో భారతీయ జనతా పార్టీకి (బీజేపీ) గట్టి ఎదురుదెబ్బ తగిలింది. మున్సిపాలిటీలో బీజేపీ సీనియర్ నాయకుడిగా ఉన్న కొలను ప్రదీప్ రెడ్డి మంగళవారం పార్టీకి రాజీనామా చేసి, బీఆర్ఎస్ (భారత్ రాష్ట్ర సమితి)లో చేరారు. తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో ఈ చేరిక జరిగింది. బీఆర్ఎస్ నాయకుడు పట్లోల్ల కార్తీక్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కొలను ప్రదీప్ రెడ్డికి కేటీఆర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. శంషాబాద్ ప్రాంతంలో ప్రదీప్ రెడ్డికి ఉన్న మంచి పేరు, ప్రజల్లో ఆయనకు ఉన్న ఆదరణ పార్టీకి మరింత బలం చేకూరుస్తుందని ఈ సందర్భంగా కేటీఆర్ అన్నారు. కొలను ప్రదీప్ రెడ్డితో పాటు ఆయన అనుచరులు, అభిమానులు కూడా బీఆర్ఎస్‌లో చేరారు.

# పత్తి మద్దతు ధర కోసం కాపస్ కిసాన్ మొబైల్ యాప్

● జిల్లా కలెక్టర్ రాజర్షి షా.



**ఆదిలాబాద్ సెప్టెంబర్24( సమయం న్యూస్). :** "కపాస్ కిసాన్" మొబైల్ యాప్‌పత్తి రైతు 2025-26 పంట సంవత్సరంలో కిందకి కపాస్ (పత్తి) విక్రయించడానికి "కపాస్ కిసాన్" మొబైల్ యాప్ డౌన్లోడ్ గూగుల్ ప్లే స్టోర్ లేదా ఆపిల్ స్టోర్ మరియు పత్తి కొనుగోలు కార్యాచరణ ప్రణాళిక పై జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, సంబంధిత అధికారులతో కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 225.26 క సంబందించిన పత్తి కొనుగోలు కార్యాచరణ ప్రక్రియ సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయుటకు కార్యాచరణ ప్రణాళిక పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అన్నారు."కపాస్ కిసాన్" మొబైల్ యాప్ ద్వారా పత్తి రైతులకు సులభమైన విక్రయ ప్రక్రియపత్తి రైతులకు శుభవార్త! 2025-26 పంట సంవత్సరంలో కనీస మద్దతు ధర కింద కు పత్తిని (కపాస్) విక్రయించేందుకు, కేంద్ర ప్రభుత్వం అభివృద్ధి చేసిన "కపాస్ కిసాన్" మొబైల్ యాప్ ను అందుబాటులోకి తీసుకొచ్చిందన్నారు.రైతులు తమ పత్తిని కింద విక్రయించాలంటే, ఈ యాప్ ద్వారా ముందుగా నమోదు చేసుకోవడం అవసరం.

యాప్ లభ్యత:గూగుల్ ప్లే స్టోర్
ఆపిల్ స్టోర్

(యాప్ ఉపయోగాలు:రైతు నమోదుపత్తి విక్రయానికి స్లాట్ బుకింగ్‌ధరల సమాచారంసమీప కొనుగోలు కేంద్రాల వివరాలుతదితర సమాచారంరైతులు వెంటనే "కపాస్ కిసాన్" యాప్ ను డౌన్‌లోడ్ చేసుకుని, తమ వివరాలతో నమోదు చేసుకోవాలని కోరడమైంది. ఇది రైతులకు పారదర్శకంగా, వేగంగా, సురక్షితంగా పత్తి విక్రయించే అవకాశాన్ని కల్పిస్తుంది. అనంతరం పత్తి కొనుగోళ్లకు కార్యాచరణ పై చర్చించి పలు అంశాలపై దిశా నిర్దేశం చేశారు జిల్లాలో 2025-26 ఆర్థిక సంవత్సరం ఈ వానాకాలం సీజన్ లో 5 వ్యవసాయ మార్కెట్ కమిటీల పరిధి(ఆదిలాబాద్, బోథ్, ఇంద్రవెల్లి, ఇచ్చోడ, జైనథ్)లో వ్యవసాయ శాఖ నివేదిక ప్రకారం 4,31,042 ఎకరాలలో 33.47 లక్షల క్వింటాళ్లు పత్తి పంట సాగు చేయబడుతుందని అంచనా వేయడం జరిగింది. 11 సిసిఐ, 36 జిన్నింగ్ కేంద్రాల్లో రోజుకు సగటున 10,490 క్వింటాళ్ల పత్తిని కొనుగోలు చేయడం జరుగుతుందని అన్నారు. సిసిఐ మార్గదర్శకాల ప్రకారం పత్తి పంటను క్వింటాలుకు 7521/- రూపాయల కనీస మద్దతు ధరతో కొనుగోలు చేయడం జరుగుతుంది. రైతులు ఆధార్ ప్రామాణికం కావున వెంట ఉంచుకోవాలని, ఓటీపీ, కోడ్, బయోమెట్రిక్ లను వినియోగించుకోవాలి. రైతులలు"కపాస్ కిసాన్" మొబైల్ యాప్ ద్వారా స్వీయ-నమోదు ఆధారిత స్వీయ-నమోదు ప్రతిపాదించబడింది. రైతులు కిందకి పత్తిని విక్రయించడానికి తప్పనిసరిగా స్లాట్‌ను నమోదు చేసుకోవాలి. లు గ్రామంలోని రైతులను గుర్తించి వారికి అవగాహన కల్పించాలని రైతులు వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించి స్లాట్ లను బుక్ చేసుకోవాలని అన్నారు. అమ్మకాలు కొనుగోలు, నాణ్యత తనిఖీలు (ఉదా., తేమ శాతం) పర్యవేక్షించడానికి రైతుల ఫిర్యాదులను పారదర్శకంగా పరిష్కరించడానికి స్థానిక పర్యవేక్షణ కమిటీ 'ని ఏర్పాటు చేయాలి. ఏదైనా సమస్య ఏర్పడితే, "స్థానిక పర్యవేక్షణ కమిటీ కొనుగోళ్లను వాయిదా వేయవచ్చు. మార్కెట్ యార్డులు, గిన్నింగ్ ఫ్యాక్టరీలలో ఎలక్ట్రానిక్ వెయి బ్రిడ్జిలు, కాటన్ తేమ మీటర్లు వంటి అన్ని మౌలిక సదుపాయాలను సిద్ధం చేయాలి. వెయి బ్రిడ్జిలు ప్రారంభానికి ముందు లీగల్ మెట్రాలజీ విభాగం ద్వారా ధృవీకరణ పూర్తిచేయాలి. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, సబ్ కలెక్టర్ యువరాజ్, ట్రైనీ కలెక్టర్ సలోని, డీఎస్పీ జీవన్ రెడ్డి, మార్కెటింగ్ అధికారి గజనంద్ ,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 2025-26 ఖరీఫ్ వరి ధాన్యం సేకరణకు అధికార యంత్రాంగం సంసిద్ధుల అవ్వాలని

● జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్




**మెదక్ సెప్టెంబర్24( సమయం న్యూస్).:** అక్టోబర్ మొదటి వారం నుంచి ఖరీఫ్ వరి ధాన్యాన్ని సేకరించుటకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ ప్రజావాణి హాల్లో 2025- 26 ఖరీఫ్ వరి ధాన్య సేకరణ సన్నద్ధతపై జిల్లా సేకరణ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూగత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ధాన్యం కొనుగోలులో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పటిష్ట ప్రణాళిక ద్వారా కొనుగోలు ప్రక్రియ జిల్లాలో కొనసాగేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. గ్రేడ్ ఏ రకానికి క్వింటాకు 2,389 రూపాయలను, సాధారణ రకానికి క్వింటాకు 2,369 రూపాయలను కనీస మద్దతు ధరగా నిర్ణయించినట్లు చెప్పారు.. వ్యవసాయ శాఖ అంచనాల ప్రకారం ఖరీఫ్ లో 04 లక్షల 23 వేల మెట్రిక్ టన్నుల వరి ఉత్పత్తి కానుందని చెప్పారు. మిల్లులు సిద్ధంగా ఉన్నాయని సర్టిఫికెట్ తీసుకోవాలన్నారు. మిల్లుల టాగింగ్, తనిఖీ పై దృష్టి సారించాలన్నారు. ధాన్యం తరలించే వాహనాలన్నిటికీ జిపిఎస్ తప్పనిసరిగా ఉండాలన్నారు. ధాన్యం తరలించే విషయంలో లారీల కొరత లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. గోతాముల కొరత లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. గత సీజన్లో మిల్లులకు 5,67,841 మెట్రిక్ టన్నుల ధాన్యం చేరగా, 3,82,502 మెట్రిక్ టన్నుల బియ్యం మాత్రమే వారి నుంచి వచ్చిందని, ఇంకా 1,58,497 మెట్రిక్ టన్నుల బియ్యం రావాల్సి ఉందని దీనిని త్వరితగతిన రికవరీ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్,ఏడి అగ్రికల్చర్ దేవ్ కుమార్, లీగల్ మెట్రాలజీ అధికారి, సుధాకర్ రవాణా శాఖ అధికారి, వెంకన్న కో-ఆపరేటివ్ అధికారి కరుణాకర్‌జిల్లా పౌర సరఫరాల అధికారి, నిత్యానంద్, డిఎం సివిల్ సప్లై జగదీష్, అడిషనల్ డిఆర్డిఓ, సరస్వతి మెదక్ డిఎస్పి ప్రసన్నకుమార్

## నానబెట్టిన బియ్యం బతుకమ్మ ఆహ్లాదకర వాతావరణంలో బతుకమ్మ సంబరాలు



**సంగారెడ్డి సెప్టెంబర్24( సమయం న్యూస్).:** పూలతో అలంకరించిన బతుకమ్మలు, మహిళల గీతాలు, గౌరమ్మ పూజలు సమాజంలో సౌభ్రాతృత్వాన్ని పెంపొందిస్తాయని , ప్రతి ఒక్కరూ పండుగను ఆనందంగా, ఐకమత్యంతో జరుపుకోవాలని జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారిణి లలిత కుమారి అన్నారు . నానబెట్టిన బియ్యం బతుకమ్మ పండుగను సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భముగా జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారిణి మాట్లాడుతూ ు- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలమేరకు ,జిల్లా కలెక్టర్ పి . ప్రావీణ్య ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో మహిళా ఉద్యోగులు సంక్షేమ శాఖల సిబ్బంది రంగురంగుల పూలతో అలంకరించిన బతుకమ్మలను ఉంచి, ఆడి, పాడి ఎంతో ఉత్సాహంగా, ఆనందంగా, ఆహ్లాదకర వాతావరణంలో నానబెట్టిన బియ్యం బతుకమ్మ సంబరాల్లో పాల్గొనడం జరిగిందన్నారు . తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక అయిన బతుకమ్మ పండుగ, ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈసారి కూడా బతుకమ్మ పండుగ పెద్దల అమావాస్య తరువాతి రోజు నుంచి ప్రారంభమై తొమ్మిది రోజులపాటు భక్తి శ్రద్ధలతో, ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగుతుందన్నారు . పల్లెలు పట్టణాల్లో ఎక్కడ చూసినా తెలంగాణా సాంస్కృతిక పండుగ వాతావరణం కనిపిస్తుందన్నారు సృష్టిస్తుంది. ఈ వేడుకలలో జిల్లా వెనుకబడిన సంక్షేమ శాఖ అధికారి జగదీష్, జిల్లా సాంఘిక సంక్షేమాధికారి అఖిలేష్ రెడ్డి, ఈ డిఎస్సీ కార్పొరేషన్ రామాచారి, ఇతర సంక్షేమ శాఖ అధికారులు, విద్యార్థులు,చిల్డ్రన్స్ హోమ్ పిల్లలు ,మహిళా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## కోకో పిట్ యూనిట్ ను సమర్థవంతం గా నిర్వహించాలి

● బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్

● బాలసముద్రం లోని కంపోస్ట్

●యూనిట్ కేంద్రం లో క్షేత్ర స్థాయి లో పరిశీలన.



**వరంగల్ సెప్టెంబర్ 24( సమయం న్యూస్).:** కోకో పిట్ యూనిట్ ను సమర్థవంతంగా నిర్వహించేలా చూడాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు. బుధవారం బల్దియా పరిధి 30.వ డివిజన్ బాల సముద్రం కంపోస్ట్ యూనిట్ కేంద్రం స్విమ్మింగ్ ఫూల్ ప్రాంతాల్లో కమిషనర్ క్షేత్ర స్థాయిలో పర్యటించారు. ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ పూల వ్యర్థాలతో కంపోస్టు తయారీ వర్మీ కంపోస్ట్ యూనిట్ పరిశీలనతో పాటు డి ఆర్ సి సెంటర్ ను సందర్శించారు. వర్మీ కంపోస్ట్ కేంద్రంలో కొనసాగుతున్న కొకో పిట్ యూనిట్ ను సమర్థవంతంగా నిర్వహించడం లేదని సిబ్బందిని మార్చాలని 30 వ డివిజన్ బాలసముద్రం ప్రాంతం లో కలియ తిరిగి అక్కడే ఉన్న స్విమ్మింగ్ పూల్ ప్రాంతం లో పరిశీలించిన కమిషనర్ స్థానికంగా ఉన్న జవాన్ సానిటరీ ఇన్స్పెక్టర్ ల పనితీరు బాగాలేదని స్వీపింగ్ సరిగా చేయలేదని చెత్త సేకరణ సమయం లో చెత్త ను తొలగించలేదని వెంటనే జవాన్ పై చర్యలు తీసుకొని మార్చాలని సిఎం హెచ్ వో ను కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమం లో సి ఏం హెచ్ ఓ డా. రాజారెడ్డి సానిటరీ సూపర్ వైజర్ నరేందర్ శానిటరీ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ పాల్గొన్నారు.

25-09-25 Samayam_Layout 1 9/25/2025 3:17 AM Page 9



# వరి ధాన్యం సేకరణ సజావుగా జరిగేలా పకడ్బందీ ఏర్పాట్లు

- సన్నాహక సమావేశంలో కలెక్టర్ దిశానిర్దేశం
- మోడల్ కొనుగోలు కేంద్రాలను నెలకొల్పాలని అధికారులకు ఆదేశం
- అక్రమాలకు తావిస్తే క్రిమినల్ కేసులు తప్పవని హెచ్చరిక




**నిజామాబాద్, సెప్టెంబర్ 24( సమయం న్యూస్).:** ప్రస్తుత వానాకాలం సీజన్ లో రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించే ప్రక్రియ సజావుగా కొనసాగేలా సంబంధిత అధికారులు, కేంద్రాల నిర్వాహకులు, రైస్ మిల్లర్లు అంకిత భావంతో కృషి చేయాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. ఎక్కడ కూడా రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో పకడ్బందీ చర్యలు చేపట్టాలని అన్నారు. 2025-2026 వానాకాలం సీజన్ వరి ధాన్యం సేకరణకు సంబంధించి సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలోని కాన్ఫరెన్సు హాల్ లో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ తో కలిసి కలెక్టర్ బుధవారం సంబంధిత శాఖల అధికారులతో, ఐకేపీ మహిళా సంఘాల ప్రతినిధులు, రైస్ మిల్లర్లతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వచ్చే నెల అక్టోబర్ నెలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులకు అందుబాటులోకి తేనున్న నేపథ్యంలో, ముందస్తుగానే అవసరమైన అన్ని ఏర్పాట్లు చేపట్టాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. రైతులను నష్టపర్చే చర్యలను ఎంతమాత్రం ఉపేక్షించబోమని, అక్రమాలకు పాల్పడే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయిస్తామని కలెక్టర్ స్పష్టమైన హెచ్చరికలు చేశారు. జిల్లాలో ఈసారి ఖరీఫ్ సీజన్ లో లక్షా 76 వేల హెక్టార్ల విస్తీర్ణంలో వరి సాగు చేశారని, సుమారు 12.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి చేతికందుతుందని అంచనా వేశామన్నారు. ఇందులో సన్న రకం ధాన్యం అత్యధికంగా 11 లక్షల మెట్రిక్ టన్నులు ఉంటుందని అన్నారు. రైతులు తమ సొంత అవసరాల కోసం, ఇతర ప్రైవేట్ వ్యాపారులకు విక్రయాలు జరిపే ధాన్యాన్ని మినహాయిస్తే, ప్రభుత్వ పరంగా ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాలకు సుమారు 9 లక్షల మెట్రిక్ టన్నుల వరకు ధాన్యాన్ని తరలించే అవకాశం ఉన్నట్టు భావిస్తున్నామని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని జిల్లాలో 663 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని ప్రణాళికలు రూపొందించామని తెలిపారు. సన్న రకం, దొడ్డు రకం ధాన్యానికి వేర్వేరుగా కొనుగోలు కేంద్రాలు నెలకొల్పుతామని అన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని చోట్ల ధాన్యం దిగుబడులు చేతికందే సమయానికి కొనుగోలు కేంద్రాలు రైతులకు అందుబాటులో ఉండేలా చూడాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. రైతులు నాణ్యతా ప్రమాణాలకు లోబడి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి, పూర్తిస్థాయి మద్దతు ధర పొందేలా విస్తృత అవగాహన కల్పించాలన్నారు. కొనుగోలు కేంద్రాలలో వరి ధాన్యం 'ఏ' గ్రేడ్ రకానికి క్వింటాలుకు రూ. 2389, సాధారణ రకానికి రూ. 2369 ధర చెల్లించడం జరుగుతుందన్నారు. మద్దతు ధరతో పాటు సన్నాలకు ప్రభుత్వం బోనస్ అందిస్తోందని గుర్తు చేశారు. ప్రతి కొనుగోలు కేంద్రంలోనూ మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మోడల్ పోలింగ్ కేంద్రాల తరహాలోనే ఈసారి జిల్లాలో ప్రయోగాత్మకంగా మోడల్ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కేంద్రాలలో తాగునీరు, షామియానా, కుర్చీలు వంటి వసతులతో పాటు రైతులను ఆకట్టుకునే విధంగా ప్రత్యేక ఆకర్షణతో కేంద్రాలను అన్ని హంగులతో తీర్చిదిద్దాలని సూచించారు. ప్రతి కేంద్రంలోనూ సరిపడా సంఖ్యలో తేమ కొలిచే యంత్రాలు అందుబాటులో ఉంచాలని, రైతులకు నష్టం వాటిల్లకుండా తూకం, తరుగు వంటి అంశాల్లో జాగ్రత్తగా ఉండాలని, ధాన్యం సేకరణ ప్రక్రియ ముగిసేంత వరకు పకడ్బందీ పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. ధాన్యం రవాణాకు సరిపడా సంఖ్యలో వాహనాలను సమకూర్చుకోవాలని, ధాన్యం ఎగుమతులు, దిగుమతులు వెంటదివెంట జరిగేలా ఎక్కువ సంఖ్యలో హమాలీలను ఏర్పాటు చేసుకోవాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని నిలువ చేసేందుకు తగిన ప్రదేశాలను గుర్తించాలని సూచించారు. అకాల వర్షాలకు ధాన్యం తడిసిపోకుండా కొనుగోలు కేంద్రాల్లో సరిపడా టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని, బాగా ఆరబెట్టిన, శుభ్రపర్చిన ధాన్యం మిల్లులకు పంపాలని అన్నారు. వర్ష సూచనలపై వాతావరణ శాఖ ముందస్తుగానే అందించే సమాచారాన్ని ఈసారి కొనుగోలు కేంద్రాలలో కూడా తెలుసుకునే వెసులుబాటు కల్పిస్తున్నారని, ఈ సమాచారాన్ని ఎప్పటికప్పుడు రైతులకు తెలియజేస్తూ అప్రమత్తం చేయాలన్నారు. తద్వారా ధాన్యం వర్షానికి తడిచిపోకుండా ముందు జాగ్రత్తలు తీసుకునేందుకు వీలుంటుందని అన్నారు. ధాన్యం సేకరణలో ఎక్కడైనా సమస్యలు ఉ త్పన్నమైతే వెంటనే పరిష్కరించాలని అన్నారు. నిర్దేశిత లక్ష్యానికి అనుగుణంగా ధాన్యం సేకరణకు అవసరమైన గన్నీ బ్యాగులను అన్ని కేంద్రాలకు సమకూరుస్తామని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని వెంటదివెంట రైస్ మిల్లులకు తరలించేలా ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. బిల్లుల చెల్లింపులలో జాప్యానికి తావు లేకుండా ట్యాబ్ ఎంట్రీలు వేగంగా జరగాలని, నిర్ణీత కాల వ్యవదిలోపే రైతుల ఖాతాలలో బిల్లు మొత్తాలు జమ అయ్యేలా చొరవ చుపాలన్నారు. గత సంవత్సరం కంటే ఈసారి మరింత సాఫీగా, సజావుగా ధాన్యం సేకరణకు జిల్లా యంత్రాంగం తరపున అవసరమైన అన్ని సహాయ సహకారాలు అందిస్తామని, అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ ఏ చిన్న ఇబ్బందికి సైతం తావులేకుండా ధాన్యం సేకరణను సజావుగా నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో సబ్ కలెక్టర్లు వికాస్ మహతో, ఆభిగ్యాన్ మాల్వియ, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావి, డీఆర్డీఓ సాయాగౌడ్, డీఎస్ఓ అరవింద్ రెడ్డి, సివిల్ సప్లయిస్ డీ.ఎం శ్రీకాంత్ రెడ్డి, డీసీఓ శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోవిందు, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారిణి గంగూబాయి, జిల్లా రవాణా శాఖ అధికారి ఉమా మహేశ్వర్ రావు, రైస్ మిల్లర్ల సంఘం ప్రతినిధులు, సహకార సంఘాల సీ.ఈ.ఓలు, మహిళా సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఖరీఫ్ ధాన్యం కొనుగోలుకు సంసిద్ధం కావాలి

- అక్టోబర్ మొదటి వారంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించేందుకు సిద్ధంగా ఉ ండండి.
- ఈ విడత ధాన్యం కొనుగోలులో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు-
- రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా పత్తి కొనుగోలు చేయాలి
- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్




**సూర్యాపేట సెప్టెంబర్24( సమయం న్యూస్).:** అ క్టోబర్ మొదటి వారంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించేందుకు సంసిద్ధం కావాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ మందిరంలో 2025- 26 ఖరీఫ్ ధాన్యం కొనుగోలు పై సన్నద్ధత సమావేశాన్ని నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ ఖరీఫ్ కు సంబంధించి గ్రేడ్-ఏ ధాన్యానికి క్వీన్టాలుకు 2,389 /-రూపాయలు, సాధారణ రకానికి 2369/- రూపాయలు మద్దతు ధరను ప్రకటించిందని, సన్నరకం ధాన్యానికి క్వీన్తలుకు 500 /-రూపాయలు అదనంగా బోనస్ ను ప్రకటించినట్లు వెల్లడించారు. ఈ సంవత్సరం సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా పది లక్షల 30 వేల 868 మెట్రిక్ టన్నుల దాన్యం ఉత్పత్తి రాగలదని అంచనా వేయడం జరిగిందని ,ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా 430880 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనేందుకు ప్రణాళిక రూపొందించాలని వివిధ ప్రభుత్వ ఏజెన్సీలను ఆయన ఆదేశించారు. తక్కిన ధాన్యాన్ని మిల్లర్లు, ట్రేడర్ల ద్వారా కొనుగోలు చేసేందుకు ఆస్కారం ఉన్నట్లు ఆయన వెల్లడించారు. అక్టోబర్ 20 నుంచి ధాన్యం వచ్చేందుకు ఆస్కారం ఉన్నందున అక్టోబర్ మొదటి వారంలోనే జిల్లా వ్యాప్తంగా నిర్దేశించిన 336 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించేందుకు సంసిద్ధంగా ఉండాలని ఐకెపి, పిఎసిఎస్, సివిల్ సప్లై తదితర శాఖల అధికారులను ఆదేశించారు. గత సంవత్సరం ఖరీఫ్ లో జిల్లాలో 1,18,681 మెట్రిక్ టన్నుల సన్నధాన్యాన్ని 107,501 మెట్రిక్ టన్నుల దొడ్డు దాన్యాన్ని మొత్తం రెండు లక్షల ఇరవై ఆరువేల 182 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందని, రబిలో 337 747 మె. టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు ఆయన వెల్లడించారు. ధాన్యం కొనుగోలుకు కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని, మండలాల వారిగా వచ్చే ధాన్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఏర్పాటు చేయాలన్నారు. సన్నధాన్యానికి, దొడ్డు ధాన్యానికి వేరు వేరుగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని, మండల స్థాయిలో సమావేశాలు నిర్వహించి ఏ గ్రామంలో ఏ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నారో స్పష్టంగా తెలియజేస్తూ ముందే ఉత్తర్వులు ఇవ్వాలన్నారు. గత సంవత్సరం కన్నా తక్కువగా కొనుగోలు కేంద్రాలు ఉండడానికి వీలులేదని ,ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు విషయమై వెంటనే డి ఆర్ డి ఓ ,డి సి ఓ, జిల్లా వ్యవసాయ అధికారి, మెప్మా అధికారులు తక్షణమే ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇన్చార్జీలతో సమావేశాన్ని ఏర్పాటు చేసి ఆయా కేంద్రాలలో ఏర్పాట్ల పై సమీక్షించాలని చెప్పారు. జిల్లా వ్యవసాయ అధికారి ఆయా మండలాలు ,గ్రామాల వారీగా వచ్చే దాన్యంపై ప్రణాళిక రూపొందించాలన్నారు. గతంలో తప్పు చేసిన కొనుగోలు కేంద్రాల నిర్వహకులకు ఎట్టి పరిస్థితులలో ఈ ఖరీఫ్ లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కేటాయించవద్దని ఆదేశించారు .ధాన్యం కొనుగోలులో ఎవరైనా తప్పు చేస్తే క్రిమినల్ చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన టార్పాలిన్లు, దాన్యం శుభ్రపరిచే యంత్రాలు, తూకం వేసే యంత్రాలు, గన్ని బ్యాగులు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు .ఈ సంవత్సరం కోటి 77 లక్షల 2,000 గన్ని బ్యాగులు అవసరం కాగా, గోడౌన్లలో అందుబాటులో ఉన్న గన్ని బ్యాగులు వాడినవి కాకుండా మొత్తం 43 లక్షల 10610 గన్ని బ్యాగులు అందుబాటులో ఉన్నాయని, ఇంకా 64 లక్షల 61 390 గన్ని బ్యాగులు అవసరం ఉన్నాయని అధికారులు జిల్లా కలెక్టర్ తెలిపారు. ధాన్యం రవాణాకు ఎలాంటి సమస్య రాకుండా ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్ చర్యలు తీసుకోవాలని, ఇందుకుగాను వెహికల్ మానిటరింగ్ సెల్ ను ఏర్పాటు చేయాలన్నారు. ఈ సెల్ లో ట్రాన్స్పోర్ట్ ,పౌరసరఫర, జిల్లా మేనేజర్ ట్రాన్స్పోర్ట్ కాంటాక్ట్ తో సహా అందరు ఉండేలా ఏర్పాటు చేసి ప్రతిరోజు ఏ వాహనం ఎక్కడ వెళ్తున్నది మానిటర్ చేయాలని, ప్రతిరోజు తనకు వివరాలను పంపించాలని ఆదేశించారు. రైతులు నాణ్యత ప్రమాణాలు కలిగిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే విధంగా ముందే అవగాహన కల్పించాలని చెప్పారు. రెవె న్యూ అదనపు కలెక్టర్ కె. సీతారామరావు మాట్లాడుతూ మిల్లర్లు 2025- 26 ధాన్యం కొనుగోలు సందర్భంగా బ్యాంకు గ్యారంటీలను తప్పనిసరిగా ముందే ఇవ్వాలని అన్నారు. దాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులు అవసరమైన మౌలిక సదుపాయాలను ముందే సిద్ధం చేసుకుని కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని, ఒకసారి ధాన్యం కొనుగోలు కేంద్రానికి వచ్చిన తర్వాత పూర్తి బాధ్యత ఆ కొనుగోలు కేంద్రం ఇన్చార్జిదేనని దీనిని దృష్టిలో ఉంచుకొని ధాన్యం తడిసిపోకుండా, ఇతర ఇబ్బందులు కాకుండా కొనుగోలు కేంద్రం ఇన్చార్జి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో 2025-26 సంవత్సరానికి గాను పత్తి కొనుగోలు పై సమీక్షించారు. ఈ సంవత్సరం 83927 క్వింటాళ్ల పత్తి కొనుగోలుకు రానుందని,ప్రభుత్వం పత్తికి క్వింటాలు కు 8110/- రూపాయల మద్దతు ధర ప్రకటించిందని,జిల్లాలో 6 కోనుగోలు కేంద్రాలు ఉన్నాయని,గత సంవత్సరం 3033689 క్వింటాళ్ల కొనుగోలు చేశామని సి సి ఐ అధికారి,మార్కెటింగ్ అధికారులు కలెక్టర్ కు వివరించారు.

కలెక్టర్ మాట్లాడుతూ పత్తి రాకను బట్టి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా స్లాట్ బుకింగ్ ప్రకారం షెడ్యూల్ తయారు చేయాలన్నారు. జిల్లా వ్యవసాయ అధికారి మార్కెటింగ్ అధికారులు సమావేశాన్ని నిర్వహించి షెడ్యూల్ రూపొందించాలన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం జిన్నింగ్ మిల్లులో ఎలాంటి ప్రమాదం జరగకుండా రక్షణ చర్యలు చేపట్టాలన్నారు. పౌరసరఫరాల జిల్లా అధికారి మోహన్ బాబు, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ రాము, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, డిఆర్డిఓ అప్పారావు, జిల్లా కోపరేటివ్ అధికారి పద్మ ,జిల్లా మార్కెటింగ్ అధికారి సతీష్, రైస్ మిల్లర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు వి .మధు, లీగల్ మెట్రోలజీ అధికారి చిట్టిబాబు, ట్రాన్స్పోర్ట్ అధికారులు ప్రకాష్ రెడ్డి, ఆదిత్య తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు

# జిల్లాకు వచ్చిన యూరియా స్టాక్ ను అన్ని మండలాలకు సరఫరా చేయాలి

- జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్ నగర్ సెప్టెంబర్ 24( సమయం న్యూస్) :**బుధవారంజడ్చర్ల రైల్వేస్టేషన్ గూడ్స్ గోడౌన్ కు వచ్చిన యూరియా రేక్ లను కలెక్టర్ విజయేందిర బోయి,రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ లు పరిశీలించారు.జిల్లాకు 529 మెట్రిక్ టన్నుల యూరియా వచ్చిందని,రైతులకు ఇబ్బంది లేకుండా డీలర్ ల ద్వారా సరఫరా చేయాలని సూచించారు..మంగళవారం వచ్చిన 786 మెట్రిక్ టన్నుల యూరియాను జిల్లాలో అన్ని మండలాలలో పంపిణీ చేసినట్లు,రెండు రోజులుగా 1315 మెట్రిక్ టన్నుల యూరియా పంపిణీ చేసినట్లు కలెక్టర్ తెలిపారు ఇంకా 1500 మెట్రిక్ టన్నుల యూరియా జిల్లా కు 4,5 రోజుల్లో రానుందని,.రైతులు ఎటువంటి ఆందోళన చెందవద్దని,స్టాక్ వచ్చిన విధంగా ఎప్పటి కప్పుడు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# నిర్మల్ పట్టణంలో భవిష్యత్తులో వరదలు రాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలి

- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్ సెప్టెంబర్ 24( సమయం న్యూస్).:** బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో లేక్ ప్రొటెక్షన్ పై సంబంధిత శాఖల అధికారులతో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇటీవల భారీ వర్షాల కారణంగా పలు కాలనీల్లో వరదలు సంభవించి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న విషయాన్ని ప్రస్తావించారు. ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా డ్రైనేజీ వ్యవస్థను బలోపేతం చేయాలని సూచించారు. వరదల నియంత్రణలో సర్వే, రెవెన్యూ, మున్సిపల్, నీటిపారుదల శాఖలు సంయుక్తంగా సమన్వయంతో ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. పట్టణంలో వరదలు సంభవించడానికి గల ప్రధాన కారణాలను గుర్తించి, వాటి నివారణకు శాశ్వత పరిష్కారాలు చూపాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ క్రమంలో పట్టణంలోని లోతట్టు ప్రాంతాలు, కాల్వలు, చెరువులు, నదీ వాగుల ప్రవాహ మార్గాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. అలాగే అవసరమైతే మాస్టర్ ప్లాన్ ఆధారంగా సవరణలు చేసి, శాశ్వత రీతిలో వరద నియంత్రణ చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఏడి సర్వే % ల్యాండ్ రికార్డ్స్ ఆర్. సుదర్శన్, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, తహసిల్దార్లు రాజు, సంతోష్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వరంగల్ ఏసీపీ కార్యాలయంను తనిఖీ చేసిన సీపీ



**వరంగల్ సెప్టెంబర్24( సమయం న్యూస్). :** వార్షిక తనిఖీల్లో భాగంగా వరంగల్ వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ బుధవారం వరంగల్ డివిజినల్ కార్యాలయంను తనిఖీ చేశారు. ఈ సందర్బంగా ఏసీపీ కార్యాలయమునకు చేరుకున్న పోలీస్ కమిషనర్ కు ఏ.ఎస్పీ శుభం పుష్పాగుచ్చాలను అందజేసి స్వాగతం పలకగా సాయుధ పోలీసులు గౌరవ వందనం చేశారు. అనంతరం కార్యాలయ పరిసరాలను పరిశీలించడంతో పాటు ఏసీపీ కార్యాలయంనాకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేయడం. తో పాటు ఏసీపి స్థాయిలో డివిజన్ పరిధిలో దర్యాప్తు చేపట్టిన కేసుల వివరాలు, ప్రస్తుత కేసుల స్థితిగతులు, నిందితుల అరెస్ట్, ఎస్.టి,ఎస్.ఎస్పీ కేసుల స్థితి గతులపై సీపీ ఏ.ఎస్పీ ని అడిగి తెలుసుకున్నారు. డివిజన్ పరిధిలో నేరాల నియంత్రణ కోసం తీసుకుంటున్న చర్యలపై సీపీ అరా తీశారు.

ఈ తనిఖీల్లో సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా తో ఏసీపీ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# వికారాబాద్ జిల్లా వ్యవసాయ శాఖ అధికారిపై ఏసీబీ వల



వికారాబాద్ జిల్లా మోమిన్‌పేట్ మండల వ్యవసాయ శాఖ అధికారి భూపతి జయశంకర్ ఏసీబీ వలలో చిక్కారు. ఫర్టిలైజర్ షాప్ అనుమతుల కోసం రూ.1 లక్ష లంచం డిమాండ్ చేసిన అధికారిని ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ప్రతి శాఖలో అవినీతి వ్యవహారాలపై ఏసీబీ దృష్టి సారించింది. ప్రత్యేకంగా వికారాబాద్ జిల్లా రెవెన్యూ శాఖపై ఏసీబీ కళ్లుపడుతున్నాయని సమాచారం.

# జీ డబ్ల్యూ ఎం సి ఆధ్వర్యం లో ప్రధాన కార్యాలయ ఆవరణ లో మొదలైన బతుకమ్మ వేడుకలు



**వరంగల్ సెప్టెంబర్24(సమయం న్యూస్).:** ముఖ్య అతిధిగా పాల్గొని బతుకమ్మ పాటలకు నృత్యాలు చేస్తున్న మంత్రి కొండా సురేఖ,. మేయర్ గుండు సుధారాణి, జిడబ్ల్యూ ఎంసీ కమీషనర్ చాహాత్ బాజ్ పాయి, వరంగల్ ఆదనపు కలెక్టర్ సంధ్యారాణి, కార్పొరేటర్లు, అదుకారులు,, మహిళా సిబ్బంది తదితరులు

# ప్రతి మహిళ స్వయం సమృద్ధి సాధించేలా ప్రభుత్వం కృషి.

**కరీం నగర్ సెప్టెంబర్24( సమయం న్యూస్).:** రాష్ట్ర మహిళా కోపరేటివ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్పర్సన్ బండ్రు శోభారాణిల మాట్లాడుతూ మహిళా ప్రాంగణాల ద్వారా ఒకే తరహా శిక్షణలు కాకుండా మహిళలు అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చెందాలని ఉద్దేశంతో విభిన్న రంగాల్లో శిక్షణ ఇస్తున్నామని అన్నారు. ప్రాంగణాల శిక్షణ ద్వారా ఎక్కువ మంది మహిళలు స్వయం ఉపాధి సాధించడమే లక్ష్యమని తెలిపారు. తెలంగాణ మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారద మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు, కార్యక్రమాల ద్వారా మహిళలు ఉన్నతంగా ముందుకు వెళుతున్నారని అన్నారు. రాష్ట్రంలో మహిళలపై నేరాలను పూర్తిగా నివారించాలని అన్నారు. తెలంగాణను జీరో క్రైమ్ రాష్ట్రంగా తీర్చిదిద్దాలని సూచించారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ ప్రతి మహిళ స్వయం సమృద్ధి సాధించాలని అన్నారు. జిల్లా యంత్రాంగం అందిస్తున్న వివిధ శిక్షణలను సద్వినియోగం చేసుకొని ఆర్థిక సాధికారత సాధించాలని సూచించారు. మానకొండూరు శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ మహిళలను కోటీశ్వరులు చేయాలన్న ముఖ్యమంత్రి ఉ సంకల్పంతో ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశపెట్టిందని తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లోనూ ముందుండాలని అన్నారు. విభిన్నంగా ఆలోచించి ఆటో డ్రైవింగ్లో మహిళలకు శిక్షణ ఇప్పించడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, ఆర్డిఓ మహేశ్వర్, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, ప్రాంగణం మేనేజర్ సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు రూ.1618 కోట్లు చెల్లింపు

### జోరుగా కొనసాగుతున్న ఇండ్ల నిర్మాణాలు

### ప్రస్తుత వారంలోనే రూ. 188 కోట్లు విడుదల

### హౌసింగ్ ఎం డి వి పి గౌతం

**హైదరాబాద్, సెప్టెంబరు 24 :( సమయం న్యూస్).:** ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా లబ్ధిదారులకు రూ. 1612.37 కోట్ల రూపాయలను విడుదల చేసినట్లు హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ వి.పి.గౌతం తెలిపారు. అర్హులైన పేదలందరికీ సొంత ఇంటి వసతి కల్పించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తున్నదని, ఈ పథకంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 2.12 లక్షల ఇళ్ల పనులు ప్రారంభం కాగా, ఇంతవరకు సుమారు ఒక లక్షా యాభై వేలకు పైగా చెల్లింపులు చేసినట్లు ఆయన బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇంటి నిర్మాణపు పనుల దశలను బట్టి లబ్ధిదారులకు విడతల వారీగా మొత్తం 5 లక్షల రూపాయలను వారి ఖాతాల్లో నేరుగా జమ చేస్తున్నామని వివరించారు. లబ్ధిదారుల్లో ఎవరికైనా బిల్లు మొత్తం జమ కానిపక్షంలో, వారు తమ అకౌంట్ ఉన్న బ్యాంకుకు వెళ్లి ఆధార్ నెంబర్ ను ఖాతాకు అనుసంధానించుకోవాలని ఆయన సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 12 వేల పైలుకు గ్రామాలు, సుమారు 4 వేల మున్సిపల్ వార్డుల్లో ఇందిరమ్మ ఇండ్ల పనులు జోరుగా సాగుతున్నాయని, అనేక ప్రాంతాల్లో ప్రతినిత్యం ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశ కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. పూర్తి పారదర్శకమైన విధానంతో, అధునాతన టెక్నాలజీ వినియోగించుకుంటూ ప్రతి సోమవారం నాడు లబ్ధిదారుల ఖాతాలకు నేరుగా డబ్బులు జమ చేస్తున్నామన్నారు. అందులో భాగంగా ఈ వారంలోనే (24 %వజు% నాటికి) ఠికార్డు స్థాయిలో 17 వేల ఇండ్ల పురోగతికి సంబంధించిన బిల్లుల నిమిత్తం రూ.188.35 కోట్లను లబ్ధిదారులకు విడుదల చేసినట్లు ఆ ప్రకటనలో తెలిపారు.

ఇంతవరకు విడుదల చేసిన బిల్లుల వివరాలు బేస్ మెంట్ స్థాయి : రూ. 1210.76 కోట్లు (1,21,076 ఇండ్లకు) రూఫ్ లెవెల్ (గోడలు పూర్తి) : రూ.252.64 కోట్లు (25,264 ఇండ్లకు)రూఫ్ క్యాస్టెడ్ (శ్లాబ్ పూర్తి) : రూ. 155.44 కోట్లు (7,772 ఇండ్లకు)ఈ మొత్తాన్ని లబ్ధిదారుల ఖాతాలకు ఆధార్ నెంబరు ఆధారంగా నేరుగా నిధులు జమ చేస్తున్నట్లు ఎండి శ్రీ వి.పి. గౌతం పేర్కొన్నారు.

# ఫీవర్ కేసులకు మెరుగైన వైద్య అందించాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- పాఠశాల అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలి
- మంథని, రామగిరి మండలాల్లో పర్యటించిన జిల్లా కలెక్టర్



**మంథని, రామగిరి, సెప్టెంబర్ -24:( సమయం న్యూస్).** ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ఫీవర్ కేసులకు మెరుగైన వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంథని, రామగిరి మండలాల్లో విస్తృతంగా పర్యటించారు. మంథని పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి, జేబీఎస్ స్కూలు, జడ్పీహెచ్ఎస్ బాలికల స్కూలు, గురుకుల పాఠశాల, రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలోని మండల పరిషత్ అప్పర్ ప్రైమరీ స్కూల్ , బేగంపేట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, మంథని ఆసుపత్రి కు వచ్చే ఫీవర్ కేసులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, సీజనల్ వ్యాధుల లక్షణాలు గల వారికి ల్యాబ్ లో నిర్ధారణ పరీక్షలు తప్పనిసరిగా నిర్వహించాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే ఓపి సేవలను పెంచాలని, ఓపి సమయంలో వైద్యులు పూర్తి సమయం అందుబాటులో ఉండాలని అన్నారు. మంథని పట్టణ కేంద్రంలోని జెబిఎస్ పాఠశాలలో కాంపౌండ్ వాల్, టాయిలెట్స్, కిచెన్ షెడ్ నిర్మాణ పనులు, బాలికల జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో కాంపౌండ్ వాల్, టైల్స్, అదనపు తరగతి గది నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలని అన్నారు. గురుకుల పాఠశాలలో డార్మటరీ మరమతు పనులు చేపట్టాలని , లైటింగ్ వ్యవస్థ ఇంప్రూవ్ చేయాలని అన్నారు. రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలోని అప్పర్ ప్రైమరీ స్కూల్ లో డి.ఎం.ఎఫ్.టి 9 లక్షల రూపాయలతో చేపట్టిన మరమ్మత్తు పనులు ప్రారంభించాలని, వర్షపు నీరు నిలవ ఉండకుండా గ్రౌండ్ లెవెలింగ్ చేయాలని అన్నారు. బేగంపేట జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో డయాస్ నిర్మాణ పనులు త్వరగా పూర్తిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.

ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మంథని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజశేఖర్, మంథని ఏఈ పిఆర్ అనుదీప్, రామగిరి ఏఈ పిఆర్ వరలక్ష్మి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# యూరియా అక్రమ రవాణా పై పటిష్ట నిఘా.

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ




**భూపాల పల్లి సెప్టెంబర్24( సమయం న్యూస్).:** బుధవారం ఐడిఓసి కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో యూరియా సరఫరా, క్రాప్ బుకింగ్, ఉద్యాన పంటలు సాగు తదితర అంశాలపై వ్యవసాయ, ఉద్యాన వన శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూజిల్లాలో యూరియా సరఫరాపై టాస్క్ ఫోర్స్ టీములు పటిష్టమైన నిఘా పెంచాలని సూచించారు. మండలాల వారీగా యూరియా ఎక్కువగా విక్రయాలు జరుగుతున్న మండలాల నివేదిక అందించాలని ఆదేశించారు. పి.ఎ.సి.ఎస్ కేంద్రాల వద్ద రైతులకు సరిపడేంత యూరియా నిల్వలు ఉంచాలని స్పష్టం చేశారు. యూరియా అక్రమ రవాణా చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో టాస్క్ ఫోర్స్ టీం లను ఏర్పాటు చేయడం జరిగిందని టాస్క్ ఫోర్స్ టీంలు ఆకస్మికంగా రిటైల్ షాపుల లో తనిఖీలు చేపట్టాలని, ప్రైవేటు డీలర్లు కొన్ని చోట్ల బ్లాక్ చేసే అవకాశం ఉందని పకడ్బందీగా తనిఖీలు చేపట్టాలని, అలాంటి వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. యూరియా కు కొరత లేదని, రాబోయే 15 రోజులు చాలా కీలకమని పర్యవేక్షణ పెంచాలని సూచించారు. వ్యవసాయ, ఉద్యాన పంటలు క్రాప్ బుకింగ్ వేగవంతం చేయాలని ఆదేశించారు. మొగుళ్ళ పల్లి మండలంలోని కొన్ని గ్రామాలలో గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారి నిర్మాణానికి భూ సేకరణ చేయడం జరిగిందని భూసేకరణ చేపట్టిన భూమిలో పంటలు సాగు చేపట్టకుండా అలాగే సాగులో ఉన్న పంటలు త్వరితగతిన పూర్తి చేసేందుకు రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. యూరియా నిల్వలు, విక్రయాలపై నివేదికలు ఏ రోజుకారోజు అందచేయాలని ఆదేశించారు. రైతు బీమా క్లెయిమ్స్ లో జాప్యం జరుగకుండా సత్వరమే విచారణ చేయాలని సూచించారు. రానున్న రోజుల్లో అవసరమైన యూరియా కొరకు నివేదికలు అందజేయాలని ఆయన స్పష్టం చేశారు. అదనపు సేల్స్ పాయింట్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు, ఉద్యానవన అధికారి సునీల్ కుమార్, వ్యవసాయ శాఖ ఏడిఏలు, హార్టికల్చర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జేఎన్టీయూ హెచ్ ఇంజనీరింగ్ కళాశాలలో బతకమ్మ ఉత్సవాలు




**మహబూబాబాద్, సెప్టెంబర్.24( సమయం న్యూస్) :** బుధవారం మహబూబాబాద్ లోని జేఎన్టీయూహెచ్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు తెలంగాణ సాంప్రదాయం ఉట్టిపడేలా బతకమ్మ ఉత్సవాలను ఇంజనీరింగ్ కళాశాలలో మొట్టమొదటిసారిగా జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని విద్యార్థిని విద్యార్థులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ బలరాం నాయక్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించే బతుకమ్మ పండుగను కళాశాలలో విద్యార్థిని, విద్యార్థులతో నిర్వహించుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో టీచింగ్ %ు% నాన్ టీచింగ్ స్టాఫ్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రాథమిక పాఠశాలల్లోని ప్రీ ప్రైమరీ విభాగం లో బోధకులు, ఆయా పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం.

**జనగాం సెప్టెంబర్ 24(సమయం న్యూస్).** తెలంగాణ ప్రభుత్వం జిల్లాలోని 12 మండలాలలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రీ ప్రైమరీ తరగతులు ప్రారంభించుటకు ప్రభుత్వం అనుమతించినందున పాఠశాలలో బోధకులుగా, ఆయాగా రెండు పోస్టులు మంజూరు చేసారని, అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తు లు కోరుతున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ఇన్చార్జి కలెక్టర్ పింకేష్ కుమార్ తెలిపారు. ప్రీ ప్రైమరీ ఇన్స్ట్రక్టర్ పోస్ట్ కు కనీస అర్హతగా ఇంటర్మీడియట్ లేదా దానికి సమానమైన అర్హత కలిగి ఉండాలని, బాల్య విద్య లేదా ప్రాథమిక బోధనలో అర్హతలు ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుందని, బోధనలో పూర్వ అనుభవం కలవారికి వెయిటేజీ ఇవ్వబడుతుందన్నారు. ఆయా పోస్ట్ కు కనీస విద్యార్హత ఏడవ తరగతి ఉత్తీర్ణత చెంది ఉండాలని, జిల్లాలోని సంబంధిత మండలానికి చెందిన గ్రామపంచాయతీ పరిధిలో నివాసం కలిగి స్థానికత పొందిన వారికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. నోటిఫికేషన్ తేదీ నాటికి అభ్యర్థులు 18 సంవత్సరాల నుండి 44 సంవత్సరముల మధ్య వయసు కలిగి ఉండాలని ప్రభుత్వ నిబంధనల ప్రకారం వయో సడలింపు వర్తిస్తుందన్నారు. నియామకాలు పూర్తిగా తాత్కాలికమని గౌరవ వేతనం గా ప్రతి విద్యా సంవత్సరానికి 10 నెలలు మాత్రమే చెల్లించడం జరుగుతుందన్నారు. బోధకులకు 8వేలు, ఆయా లకు 6వేలు గౌరవ వేతనం చెల్లించడం జరుగుతుందనిఈనెల 24వ తేదీ నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నామని, సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మండల విద్యాశాఖ అధికారి దరఖాస్తులను అక్టోబర్ 4వ తేదీ వరకు స్వీకరిస్తారన్నారు.

# ఏటీసీ భవన నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి.

**హన్మకొండ సెప్టెంబర్24( సమయం న్యూస్).:** ములుగు రోడ్డు లోని ఐటిఐ ప్రాంగణంలో నిర్మిస్తున్న అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ( ఏ టి సి ) భవన నిర్మాణ పనులను త్వరగా పూర్తిచేసి సదుపాయాలను సిద్ధం చేసి ఉంచాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశించారు. బుధవారం ములుగు రోడ్డు లోని ఐటిఐ ప్రాంగణంలో పురోగతిలో ఉన్న ఏటీసీ భవనం నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. అదేవిధంగా ఏటీసీకి వెళ్లేందుకు ఉన్న అంతర్గత రహదారిని పరిశీలించారు. భవన నిర్మాణ పనుల పురోగతి, అప్రోచ్ రోడ్డు నిర్మాణం గురించి అధికారులను, నిర్మాణ పనులు చేస్తున్న గుత్తేదారుతో కలెక్టర్ మాట్లాడి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ఏటీసీ కి సంబంధించిన అన్ని పనులు త్వరగా పూర్తి చేయాలని అన్నారు. అప్రోచ్ రోడ్డును వారం రోజుల్లో పూర్తిచేయాలని గుత్తేదారును ఆదేశించారు. ఏటీసీ ప్రారంభోత్సవానికి అన్ని ఏర్పాట్లను సిద్ధం చేయాలన్నారు. ఈ సందర్భంగా వరంగల్ బాలుర ఐటిఐ ప్రిన్సిపల్ ఎం.చందర్, హనుమకొండ ఐటిఐ ప్రిన్సిపల్ జి. సక్రు, పాల్గొన్నారు.

# లంక ఫైనల్ ఛాన్స్ క్లిష్టం



ఆసియాకప్ 2025లో గత ఎడిషన్ రన్నరప్ శ్రీలంక ప్రస్తానం దాదాపుగా ముగిసింది. చావో రేవోలాంటి మ్యాచ్ లో పాక్ చేతిలో 5 వికెట్లతో పరాజయం పాలైంది. మంగళవారం దుబాయ్ లో జరిగిన సూపర్– 4 మ్యాచ్ లో టాస్ ఫస్ట్ బ్యాటింగ్ చేసిన లంక.. బ్యాటింగ్ వైఫల్యంతో నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లకు 133 పరుగులు చేసింది. ఆల్ రౌండర్ కమిందు మెండిస్ సూపర్బ్ ఫిఫ్టీ (44 బంతుల్లో 50, 3 ఫోర్లు, 2 సిక్సర్లు)తో టాప్ స్కోరర్ గా నిలిచాడు. షాహీన్ షా ఆఫ్రిదికి మూడు వికెట్లు దక్కాయి. అనంతరం ఛేజింగ్ ను 18 ఓవర్లలోనే 5 వికెట్లకు 138 పరుగులు చేసి పాక్ పూర్తి చేసింది. ఆల్ రౌండర్ మహ్మద్ నవాజ్ (24 బంతుల్లో 38 నాటౌట్, 3 ఫోర్లు, 3 సిక్సర్లు) బాధ్యాతాయుత ఇన్నింగ్స్ తో చివరికంటా నిలిచి జట్టును విజయతీరాలకు చేర్చాడు. బౌలర్లలో మహీషా తీక్షణ, వనిందు హసరంగాకు రెండేసి వికెట్లు దక్కాయి. తాజా ఓటమితో లంక టోర్నీ నుంచి దాదాపు నాకౌట్ కాగా, ఫైనల్ ఆశలను మాత్రం పాక్ సజీవంగా ఉంచుకుంది. బుధవారం భారత్, బంగ్లాదేశ్ మధ్య సూపర్–4 మ్యాచ్ జరుగుతుంది. ఫస్ట్ బ్యాటింగ్ చేసిన లంకను షాహీన్ షా ఆఫ్రిదీ దెబ్బ తీశాడు. ఆరంభంలోనే ఓపెనర్లు పతుమ్ నిసాంక (8), వికెట్ కీపర్ బ్యాటర్ కుశాల్ మెండిస్ డకౌట్ తో పెవిలియన్ కు పంపాడు. దీంతో 18 పరుగులకే ఓపెనర్ల వికెట్లను లంక కోల్పోయింది. ఈ దశలో కెప్టెన్ చరిత్ అసలంక (20) కాసేపు వికెట్ల పతనాన్ని ఆపే ప్రయత్నం చేశాడు. మరో ఎండ్ లో మాత్రం కమిందు.. ఒంటరి పోరాటం చేశాడు. వేగంగా స్ట్రైక్ రొటేట్ చేస్తూ, వీలు చిక్కినప్పుడల్లా బౌండరీలు బాదాడు. అతనికి వనిందు హసరంగా (15), చమ్మిక కరుణరత్నే (17 నాటౌట్) చక్కని సహకారం అందించారు. ముఖ్యంగా కరుణరత్నే తో కలిసి 7వ వికెట్ కు 43 పరుగులను కమిందు నమోదు చేశాడు. ఈ క్రమంలో 43 బంతుల్లో ఫిఫ్టీని పూర్తి చేసుకున్నాడు. మిగతా బౌలర్లలో హరీస్ రవూఫ్, హుస్సేన్ తలత్ కు రెండేసి వికెట్లు దక్కాయి. ఛేజింగ్ లో తలత్ జట్టును ఆదుకున్నాడు. బౌలింగ్ లో రెండు వికెట్లను తీసిన తలత్.. బ్యాటింగ్ లో అజేయంగా నిలిచి, జట్టు విజయంలో కీలకపాత్ర పోషించాడు. అంతకుముందు చిన్న టార్గెట్ ఛేజింగ్ లో పాక్ తడబడింది. టాప్, మిడిలార్డర్ తడబడటంతో ఒకదశలో 80 పరుగులకు సగం వికెట్లు కోల్పోయింది. ఈ దశలో తలత్ (32 నాటౌట్) తో కలిసి నవాజ్ కీలక భాగస్వామ్యం నెలకొల్పాడు. ముఖ్యంగా హసరంగా బౌలింగ్ లో వరుసగా ఫోర్లతో మ్యాచ్ స్వరూపాన్ని మార్చేశాడు. అదే జోరులో అబేధ్యమైన ఆరో వికెట్ కు 58 పరుగులు జోడించాడు. దీంతో పాక్ విక్టరీని ఖాయం చేసుకుంది.

## పాకిస్థాన్ ఫైనల్ అవకాశాలు సజీవం

సూపర్ 4లో తమ రెండో మ్యాచ్‌లో నెగ్గిన పాకిస్థాన్ ఫైనల్ అవకాశాలను పాకిస్థాన్ సజీవంగా ఉంచుకుంది. తొలి మ్యాచ్‌లో భారత్‌తో ఓడిన పాక్, తాజాగా శ్రీలంకతో పోరుతో నెగ్గింది. 134 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని పాక్ అతి కష్టంమీద ఛేదించింది. చిన్న టార్గెట్‌కే పాకిస్థాన్ చెమటోడ్చింది. 18ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి పాక్ లక్ష్యాన్ని అందుకుంది. నవాజ్ (38 పరుగులు బీ 24 బంతుల్లో 3x4, 3x6), తలాత్ (32లి పరుగులుబీ 30 బంతుల్లో 4x4) పాక్ విజయంలో కీలక పాత్ర పోషించారు. లంక బౌలర్లలో తీక్షణ, హసరగం చెరో 2 వికెట్లు, చమీర 1 వికెట్ పడగొట్టారు. శ్రీలంకను తక్కువ స్కోర్?కే పరిమితం చేసిన పాకిస్థాన్, బ్యాటింగ్?లో అంత ఈజీగా రాణించలేదు. ఓ దశలో 11.1 ఓవర్లకు 80 పరుగులే చేసి 5 వికెట్లు కోల్పోయింది. దీంతో మ్యాచ్ ఆసక్తికరంగా సాగింది. కానీ నవాజ్, తలాత్ జాగ్రత్తగా ఆడారు. నెమ్మదిగా పరుగులు చేస్తూ విజయం వైపు నడిపారు. అతి కష్టంమీద విజయం అందించి, పాక్?ను ఫైనల్ రేసులో నిలిపారు. తొలుత బ్యాటింగ్ చేసిన శ్రీలంక 8 వికెట్ల నష్టానికి 133 పరుగులే చేయగలిగింది. అఫ్రిది ధాటికి 18 పరుగులకే రెండు వికెట్లు కోల్పోయింది. నిసంక (8 పరుగులు), కుషాల్ మెండీస్ (0) ఔటయ్యారు. ఆ తర్వాత ఏ దశలోనూ కోలుకోలేకపోయింది. కెప్టెన్ అసలంక (20 పరుగులు), కుశాల్ పెరీరా (15 పరుగులు) ఇన్నింగ్స్‌ను కాస్త చక్కదిద్దారు. ఆ తర్వాత మళ్లీ పట్టు కోల్పోయింది. కమిందు మెండిస్ (50 పరుగులుబీ 44 బంతుల్లో 3%ఇ4, 2ఇ%6) పోరాటంతో శ్రీలంక ఆ మాత్రం గౌరవప్రదమైన స్కోర్ చేయగలిగింది. ఓ దశలో 58 పరుగులకే 5 వికెట్లు కోల్పోయిన ఆ జట్టును కమిందు ఆదుకున్నాడు. చివర్లో హసరంగ (15 పరుగులు), కరుణరత్నే (17) తలో చేయి వేశారు. పాక్ బౌలర్లలో షహీన్ షా అఫ్రిది 3, రవూఫ్, హుస్సేన్ తలాత్ 2 వికెట్లతో ఆ జట్టును దెబ్బతీశారు.



## అమెరికా క్రికెట్‌పై ఐసీసీ వేటు!




అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ ఇటీవల అమెరికా క్రికెట్ సభ్యత్వాన్ని తాత్కాలికంగా సస్పెండ్ చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఐసీసీ తమ ప్రకటనలో ఈ సస్పెన్షన్‌కు గల పలు ప్రధాన కారణాలను స్పష్టం చేసింది. అమెరికా క్రికెట్ సంస్థ తమ సభ్యత్వ బాధ్యతలను నియమాలను సరిగా పాటించడంలో పదే పదే విఫలమైంది. ఒక పటిష్టమైన పాలనా వ్యవస్థను రూపొందించుకోవడంలో విఫలం కావడం ఈ నిర్ణయానికి ముఖ్యం కారణం. అమెరికా క్రికెట్ యునైటెడ్ స్టేట్స్ ఒలింపిక్, పారాలింపిక్ కమిటీ (USOPC) నుండి నేషనల్ గవర్నింగ్ బాడీ (NGB) హోదా పొందలేకపోయింది. ఇది ఒక జాతీయ క్రీడా సంస్థకు తప్పనిసరి.అమెరికా క్రికెట్ తీసుకున్న కొన్ని చర్యలు అమెరికాలోనూ, ప్రపంచవ్యాప్తంగానూ క్రికెట్ క్రీడకు చెడ్డపేరు తెచ్చిపెట్టాయి. ఇది కూడా సస్పెన్షన్‌కు ఒక ప్రధాన కారణం.ఈ సమస్యలను పరిష్కరించుకోవడానికి ఐసీసీ ఒక సంవత్సరం గడువు ఇచ్చినా, అమెరికా క్రికెట్ దాన్ని పాటించలేకపోయింది. అందుక, ఈ క్రీడ దీర్ఘకాల ప్రయోజనాలను కాపాడేందుకు సస్పెన్షన్ తప్పనిసరైందని ఐసీసీ పేర్కొంది.ఈ సస్పెన్షన్ అమెరికా జాతీయ జట్ల ఆటగాళ్లను ప్రభావితం చేయకుండా ఐసీసీ చర్యలు తీసుకుంది. అమెరికా పురుషుల, మహిళల జట్లు యథావిధిగా ఐసీసీ టోర్నమెంట్లలో పాల్గొనడానికి అనుమతించింది. దీనితో పాటు లాస్ ఏంజెల్స్ 2028 ఒలింపిక్స్‌లో క్రికెట్‌ను చేర్చాలనే ప్రయత్నాలు సజావుగా సాగేలా చూడటానికి కూడా ఐసీసీ హామీ ఇచ్చింది. ప్రస్తుతానికి జాతీయ జట్ల నిర్వహణ, పరిపాలన బాధ్యతలను తాత్కాలికంగా ఐసీసీ లేదా దాని ప్రతినిధులు పర్యవేక్షిస్తారు. దీని వల్ల ఆటగాళ్లకు మద్దతు లభించడంతో పాటు భవిష్యత్తు టోర్నమెంట్లకు ఎలాంటి ఆటంకాలు లేకుండా సన్నాహాలు చేసుకోవచ్చు.అమెరికా క్రికెట్ తమ సభ్యత్వాన్ని తిరిగి పొందడానికి ఐసీసీ ఓ మార్గాన్ని చూపించింది. దీని కోసం ఒక సాధారణీకరణ కమిటీని ఏర్పాటు చేస్తారు. ఈ కమిటీ అమెరికా క్రికెట్‌తో కలిసి పనిచేసి, పాలనాపరమైన, ఆర్థికపరమైన, నియమ నిబంధనలకు సంబంధించిన సంస్కరణలను అమలు చేయడానికి మార్గనిర్దేశం చేస్తుంది. ఈ సంస్కరణలు ఎంతవరకు పురోగతి సాధించాయో కూడా ఈ కమిటీ నిరంతరం పర్యవేక్షిస్తుంది. ఈ కమిటీ సూచనలను అమలు చేసి ఐసీసీకి సంతృప్తి కలిగేలా సంస్కరణలు చేపడితేనే అమెరికా క్రికెట్ సభ్యత్వం తిరిగి పునరుద్ధరించబడుతుంది.అమెరికాలో క్రికెట్‌కు సంబంధించిన వివాదాలు ఇదే మొదటి సారి కాదు. గతంలో ఉన్న యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా క్రికెట్ అసోసియేషన్ సంస్థను కూడా ఇదే తరహా పాలనా వైఫల్యాల కారణంగా 2017లో ఐసీసీ బహిష్కరించింది. దాని స్థానంలో అమెరికా క్రికెట్ ఏర్పడింది. 2024లో వెస్టిండీస్‌తో కలిసి టీ20 ప్రపంచ కప్ ను విజయవంతంగా నిర్వహించినప్పటికీ.. అమెరికా క్రికెట్ బోర్డు తమ అంతర్గత సమస్యలను పరిష్కరించుకోలేకపోయింది. గత సంవత్సరం ఐసీసీ వార్షిక సమావేశంలో దీనికి ఒక ఏడాది గడువు ఇచ్చినా.. ఆ గడువు ముగియడంతో ఈ సస్పెన్షన్ నిర్ణయం తప్పనిసరైంది. ఈ తాజా పరిణామం అమెరికాలో క్రికెట్ భవిష్యత్తును ప్రశ్నార్థకం చేసింది.




## ఐసీసీ ర్యాకింగ్స్‌లో అగ్రస్థానంలో అభిషేక్ శర్మ

### 907 రేటింగ్ పాయింట్లతో అభిషేక్ టాప్ ప్లేస్‌లో

ఆసియా కప్‌లో రాణిస్తున్న టీమ్‌ఇండియా యంగ్ బ్యాటర్ అభిషేక్ శర్మ తాజా ఐసీసీ ర్యాకింగ్స్‌లో అగ్రస్థానం నిలబెట్టుకున్నాడు. 907 రేటింగ్ పాయింట్లతో అభిషేక్ టాప్‌ప్లేస్‌లో ఉన్నాడు. అతడి తర్వాత ఇంగ్లాండ్ స్టార్ బ్యాటర్ ఫిల్ సాల్ట్ (844 రేటింగ్స్) రెండో ప్లేస్‌లో ఉన్నాడు . ఇక టీమ్‌ఇండియా మరో యంగ్ బ్యాటర్ తిలక్ వర్మ ఒక స్థానం మెరుగుపర్చుకున్నాడు. 791 రేటింగ్స్‌తో ప్రస్తుతం తిలక్ మూడో స్థానంలో కొనసాగుతున్నాడు. కెప్టెన్ సూర్యకమార్ కూడా (729 రేటింగ్స్) ఒక స్థానం మెరుగుపర్చుకొని ఆరో ప్లేస్ దక్కించుకున్నాడు. ఇలా టాప్ -10లో ముగ్గురు టీమ్‌ఇండియా ప్లేయర్లు ఉన్నారు. 25ఏళ్ల అభిషేక్ గతేడాదే అంతర్జాతీయ టీ20ల్లో అరంగేట్రం చేశాడు. అప్పట్నుంచి 21 మ్యాచ్‌లు ఆడిన అభిషేక్ 197.21 స్ట్రైక్ రేట్‌తో 708 పరుగులు చేశాడు. ఇందులో రెండు సెంచరీలు ఉన్నాయి. తాజా ర్యాంకింగ్స్‌తో అభిషేక్ అరుదైన రికార్డ్ సాధించాడు. ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్‌లో 900 రేటింగ్ పాయింట్లు సాధించిన భారత మూడో బ్యాటర్‌గా అరుదైన ఘనత సాధించాడు. అభిషేక్ కంటే ముందు సూర్యకుమార్ యాదవ్ 912, విరాట్ కోహ్లీ (909 ఆల్‌టైమ్ బెస్ట్) ఉన్నారు. భారత్ వచ్చే నెలలో ఆస్ట్రేలియా పర్యటను వెళ్లనుంది. ఈ పర్యటనలో మూడు వన్డేలు, మూడు టీ20 మ్యాచ్‌ల సిరీస్‌లు ఆడాల్సి ఉంది. ఈ క్రమంలో ప్రస్తుతం టీ20 జట్టులో ఉన్న అభిషేక్, ఈ పర్యటనతో వన్డేల్లోనూ అరంగేట్రం చేసే ఛాన్స్ ఉన్నట్లు తెలుస్తోంది. అతడి పేరను వన్డే సిరీస్‌కు పరిశీలిస్తున్నట్లు సమాచారం. అయితే మరో యంగ్ బ్యాటర్ యశస్వీ జైస్వాల్ గురించి ప్రస్తుతానికైతే ఎలాంటి అప్డేట్ లేజు. కానీ అభిషేక్?ను ఎంపిక చేస్తారని మాత్రం తెలుస్తోంది. మరోవైపు బౌలింగ్ విభాగంలో పాకిస్థాన్ స్పిన్నర్ అబ్రార్ అహ్మద్ ఏకంగా 12 స్థానాలు ఎగబాకాడు. ప్రస్తుతం జరుగుతున్న ఆసియా కప్‌లో రాణిస్తున్న అబ్రార్ ర్యాంక్‌లో భారీ మార్పు వచ్చింది. అతడు 12 స్థానాలు మెరుగుపర్చుకొని టాప్ 5లోకి దూసుకొచ్చాడు. ప్రస్తుతం 703 రేటింగ్స్?తో నాలుగో స్థానంలో కొనసాగుతున్నాడు. బంగ్లాదేశ్ పేసర్ ముస్తాఫిజుర్ రహ్మాన్ (660 రేటింగ్స్) ఆరు స్థానాలు మెరుగుపడి టాప్ 10లోకి ఎంట్రీ ఇచ్చాడు. ప్రస్తుతం అతడు 9వ ప్లేస్‌లో కొనసాగుతున్నాడు. ఇక ఈ లిస్ట్‌లో భారత్ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి (747 రేటింగ్స్)తో టాప్‌లో ఉన్నాడు.

## అబ్రార్‌కు హసరంగ స్ట్రాంగ్ రిప్లై



ప్రత్యర్థి ఎవరైనా సరే ఆసియా కప్‌లో పాకిస్థాన్ ఆటగాళ్ల తీరు మాత్రం మారడం లేదు. కవ్వింపు చర్యలు మ్యాచ్ మ్యాచ్?కూ పెరిగిపోతున్నాయి. తాజాగా శ్రీలంకతో మ్యాచ్‌లోనూ మైదానం హీట్ ఎక్కింది. శ్రీలంక బ్యాటింగ్ చేస్తున్న సమయంలో పాకిస్థాన్ బౌలర్ అబ్రార్ అహ్మద్, శ్రీలంక ప్లేయర్ వానిందు హసరంగను ఔట్ చేశాడు. అనంతరం హసరంగను రెచ్చగొట్టే విధంగా అబ్రార్ సెలబ్రేషన్ చేసుకోవడం ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్ అయ్యింది. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది.ఈ మ్యాచ్‌లో తొలుత శ్రీలంక బ్యాటింగ్‌కు దిగింది. అయితే లంక బ్యాటింగ్ అంత ఆశించిన స్థాయిలో సాగలేదు. 58 పరుగులకే 5 వికెట్లు కోల్పోయి లంక కష్టాల్లో పడింది. ఈ క్రమంలో క్రీజులోకి వచ్చిన హసరంగా, కమిందు మెండిస్‌తో జత కట్టాడు. అతడితో భాగస్వామ్యం నిర్మించే బాధ్యత తీసుకున్నాడు. 13 బంతుల్లోనే 15 పరుగులు బాది (2 ఫోర్లు) మంచి టచ్‌లో కనిపించాడు.అయితే అతడిని అబ్రార్ 12.1 ఓవర్ వద్ద ఓట్ చేశాడు. క్లీన్ బౌల్డ్ చేశాడు. దీంతో అబ్రార్ తన అహంకారాన్ని ప్రదర్శించాడు. హసరంగ సిగ్నేచర్ సెలబ్రేషన్ (ఫోన్ కాల్)ను అబ్రార్ అనుకరించాడు. హసరంగను రెచ్చగొట్టే విధంగా అతడి వైపునకు కోపంగా చూస్తూ సెలబ్రేషన్ చేసుకున్నాడు.కాగా, 134 పరుగుల స్వల్ప లక్ష్య ఛేదనలో పాక్ అంత ఈజీగా నెగ్గలేదు. ఓపెనర్లు ఫర్హాన్ (24 పరుగులు), ఫకర్ జమాన్ (17) వేగంగా ఆడడంతో పాక్ త్వరగానే నెగ్గుతుందని అనిపించింది. కానీ, ఆరో ఓవర్లో ఒక బంతి గ్యాప్‌లో ఓపెనర్లిద్దరూ పెవిలియన్ చేరారు. 5.5 ఓవర్ వద్ద జమాన్ భారీ షాక్‌కు ప్రయత్నించగా, హసరంగ సూపర్ క్యాచ్ పట్టాడు.దీంతో పాక్‌కు కౌంటర్‌గా అబ్రార్ సెలబ్రేషన్‌ను హసరంగ అనుకరించాడు. రెండు చేతులు కట్టుకొని 'పెవిలియన్‌కు వెళ్లిపో' అన్నట్లు అబ్రార్ చేసే సెలబ్రేషన్‌ను హసరంగా అనుకరించాడు. దీంతో అబ్రార్ తల కిందకు దించుకున్నాడు. ఇలా అబ్రార్‌కు హసరంగ స్ట్రాంగ్ రిప్లై ఇచ్చాడు. ఈ ఇద్దరి మధ్య జరిగిన హీట్ సీన్స్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఈ మ్యాచ్‌లో పాకిస్థాన్ కష్టం మీద నెగ్గింది. 134 రన్స్‌ను 18 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి ఛేదించింది. ఇక మ్యాత్ అనంతరం షేక్‌హ్యాండ్ ఇచ్చుకునే సమయంలో హసరంగ-అబ్రార్ ఒకరినొకరు ఎదురుపడ్డారు. మళ్లీ ఏదైనా గొడవ జరుగుతుందా అని అందరూ అనుకున్నారు. కానీ, అలాంటిది ఏమీ జరగలేదు. ఇద్దరూ క్రీడా స్ఫూర్తి ప్రదర్శించి ఇరువురు ఒక హగ్ ఇచ్చుకున్నారు.

## ఆస్ట్రేలియా గడ్డపై భారత అండర్ 19 జట్టు జైత్ర యాత్ర

### 51 పరుగుల తేడాతో ఆస్ట్రేలియాపై విజయం

### విధ్వంసం సృష్టించిన వైభవ్ సూర్యవంశీ



ఆస్ట్రేలియా గడ్డపై భారత అండర్ 19 జట్టు దుమ్మురేపుతోంది. మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా బుధవారం జరిగిన మ్యాచ్‌లో ఆయుష్ మాత్రే సారథ్యంలోని భారత కుర్రాళ్ల జట్టు 51 పరుగుల తేడాతో ఆస్ట్రేలియా అండర్ 19 టీమ్‌ను చిత్తు చేసింది. ఈ గెలుపుతో మరో మ్యాచ్ మిగిలి ఉండగానే 2–0తో సిరీస్ కైవసం చేసుకుంది. వైభవ్ సూర్యవంశీ(68 బంతుల్లో 5 ఫోర్లు, 6 సిక్స్‌లతో 70), విహాన్ మల్హోత్ర(74 బంతుల్లో 7 ఫోర్లు, సిక్స్‌తో 70), అభిజ్ఞాన్ కుందు(64 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్స్‌లతో 71) హాఫ్ సెంచరీలతో భారత విజయంలో కీలక పాత్ర పోషించారు.కెప్టెన్ ఆయుష్ మాత్రే(0, 3/27) బ్యాటింగ్‌లో విఫలమైన బౌలింగ్‌లో మూడు వికెట్లు తీసాడు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత అండర్ 19 జట్టు 49.4 ఓవర్లలో 300 పరుగులకు ఆలౌటైంది. ఆస్ట్రేలియా అండర్ 19 బౌలర్లలో విల్ బైరమ్ మూడు వికెట్లు తీయగా.. యశ్ దేశ్‌ముఖ్ రెండు వికెట్లు పడగొట్టాడు. బార్టన్, స్నిల్లర్, జాన్ జేమ్స్, ఆర్యన్ శర్మ తలో వికెట్ తీసారు.అనంతరం ఆస్ట్రేలియా అండర్ 19 జట్టు 47.2 ఓవర్లలో 249 పరుగులకు ఆలౌటైంది. జయ్‌డెన్ డ్రాపర్(72 బంతుల్లో 8 ఫోర్లు, 5 సిక్స్‌లతో 107) సెంచరీతో రాణించినా ఫలితం లేకపోయింది. ఆర్యన్ శర్మ(44 బంతుల్లో 2 ఫోర్లతో 38) పర్వాలేదనిపించగా.. మిగతా బ్యాటర్లు దారుణంగా విఫలమయ్యారు. భారత అండర్ 19 బౌలర్లలో ఆయుష్ మాత్రే(3/27) మూడు వికెట్లు తీయగా.. కాన్షిక్ చౌహాన్(2/50) రెండు వికెట్లు పడగొట్టాడు. కిషన్ కుమార్, ఆర్ఎస్ అంబ్రిష్, ఖిలన్ పటేల్, విహాన్ మల్హోత్ర తలో వికెట్ తీసారు. ఈ మ్యాచ్‌లో సూర్యవంశీ కొట్టిన ఓ సిక్సర్ స్టేడియం బయట పడింది.

ఇరు జట్ల మధ్య మూడో వన్డే శుక్రవారం బ్రిస్బేన్ వేదికగా జరగనుంది. అనంతరం ఇరు జట్ల మధ్య రెండు టెస్ట్ మ్యాచ్‌లు జరగనున్నాయి. బ్రిస్బేన్ వేదికగానే సెప్టెంబర్ 30 నుంచి తొలి టెస్ట్, అక్టోబర్ 7 నుంచి మకే వేదికగా రెండో టెస్ట్ జరగనుంది.


# సాయిపల్లవికి కలైమామణి పురస్కారం



తమిళనాడు ప్రభుత్వం ప్రతిష్ఠాత్మక కలైమామణి పురస్కారాలను బుధవారం ప్రకటించింది. సాయి పల్లవి, ఎస్‌జే సూర్యలతో పాటు- మరో 90 మందికి ప్రభుత్వం ఈ అవార్డులను ప్రకటించింది. కళారంగంలో ప్రతిభ కనబరుస్తోన్న వారికి ప్రతి ఏడాది ఈ పురస్కారాలను అందిస్తారు. 2021, 2022, 2023 సంవత్సరాలకు గాను ఏడాదికి 30 మందికి చొప్పన బుధవారం 90 మంది కళాకారులకు ప్రభుత్వం కలైమామణి అవార్డులు

ప్రకటించింది. 2021 సంవత్సరానికి గాను నటి సాయిపల్లవి, నటుడు, దర్శకుడు ఎస్.జె.సూర్య సహా ఐదుగురు అవార్డును సొంతం చేసుకున్నారు. 2023కు సంగీత దర్శకుడు అనిరుధ్‌తో పాటు- మరో ఆరుగురు కలైమామణి పురస్కారాన్ని అందుకోనున్నారు. జాతీయ పురస్కారాల విభాగంలో ప్రముఖ నేపథ్య గాయకుడు కె.జె.ఏసుదాస్‌కు ఎం.ఎస్.సుబ్బులక్ష్మి పురస్కారాన్ని ప్రకటించారు. అక్టోబరులో ఈ పురస్కారాల ప్రదానోత్సవం జరగనుంది.

## నేడు విడుదలవుతున్న
# పవన్ ఓజీ



పవన్ కల్యాణ్ హీరోగా దర్శకుడు సుజీత్ తెరకెక్కించిన చిత్రం 'ఓజీ' పై భారీ అంచనాలు నెలకొన్నాయి. పవన్ అభిమానులు ఎంతగానో ఎదురు చూస్తోన్న ఈ సినిమా గురువారం ప్రేక్షకుల ముందుకు రానుంది. తాజాగా ఈ చిత్రం కోసం 'మిరాయ్' నిర్మాత విశ్వప్రసాద్ ఒక గొప్ప నిర్ణయం తీసుకున్నారు. సెప్టెంబర్ 12న తేజ సజ్జా నటించిన 'మిరాయ్' ప్రపంచవ్యాప్తంగా విడుదలై మంచి విజయాన్ని సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. ఇప్పటికీ ఈ చిత్రం ప్రదర్శితమవుతోన్న థియేటర్స్‌లో హౌస్‌ఫుల్ బోర్డులు కనిపిస్తున్నాయి. తాజాగా ఈ సినిమా నిర్మాత విశ్వప్రసాద్ పవన్‌కల్యాణ్ కోసం గొప్ప నిర్ణయం తీసుకున్నారు. సెప్టెంబర్ 25న 'మిరాయ్' థియేటర్స్ కొన్నింటిలో 'ఓజీ'ని ప్రదర్శించేందుకు అనుమతి ఇచ్చారు. మళ్లీ సెప్టెంబర్ 26 నుంచి యథాతథంగా ఆ థియేటర్స్‌లో 'మిరాయ్'ను ప్రదర్శించనున్నారు. దీంతో విశ్వప్రసాద్ నిర్ణయంపై పవన్ అభిమానులు ప్రశంసలు కురిపిస్తున్నారు. నార్త్ అమెరికాలో ఓజీ సినిమా డిజిటల్ ప్రింట్‌లు ఇంకా అందలేదని, కొన్ని కారణాల వల్ల కెనడాలో ఓజీ సినిమాను ప్రదర్శించడం లేదని ఇటీవల నిర్మాణ సంస్థ పోస్ట్ పెట్టిన విషయం తెలిసిందే. ఇప్పుడు వీటికి లైన్ క్లియరైంది. ప్రింట్‌లు అందినట్లు- డిస్ట్రిబ్యూటర్లు ఎక్స్ వేదికగా తెలిపారు.

# నాగ్ వందో సినిమాపై సర్వత్రా చర్చ

### తమిళ డైరెక్టర్ రా కార్తీక్ దర్శకత్వంలో అంటూ చక్కర్లు

ఈ ఏడాది కుబేర, కూలీ సినిమాలతో సూపర్ హిట్స్ అందుకున్నాడు టాలీవుడ్ యాక్టర్ అక్కినేని నాగార్జున. నాగ్ ఇటీ-వలే కూలీ సినిమాతో సిల్వర్ స్కీన్‌పై మెరిసిన విషయం తెలిసిందే. ఇక నాగార్జున కెరీర్‌లో ల్యాండ్ మార్క్ సినిమాగా నిలిచిపోయే 100వ ప్రాజెక్ట్‌పై కొత్త అప్‌డేట్ ఎప్పుడెప్పుడొస్తుందా..? అని మూవీ లవర్స్‌తోపాటు- అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. వారి కోసం నాగ్ వందో సినిమాకు సంబంధించిన క్రేజీ వార్త ఒకటి తెరపైకి వచ్చింది. ఈ చిత్రాన్ని తమిళ దర్శకుడు కార్తీక్ డైరెక్ట్ చేయబోతున్నాడట. త్వరలోనే ఈ సినిమాకు సంబంధించిన అధికారిక ప్రకటన చేయబోతున్నారని ఇన్‌సైడ్ టాక్. అంతేకాదు ఈ మూవీని నాగార్జున 2026 మే నెలలో సమ్మర్ కానుకగా అభిమానుల ముందుకు తీసుకురావాలని ఫిక్స్ అయినట్టు- సమాచారం. రాబోయే రోజుల్లో నాగ్ 100 సినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలపై స్పష్టత రానుంది. యూనిక్ స్టోరీ -టె-ల్లింగ్, థ్రిల్లింగ్ కథనాలతో తనదైన మార్క్ చూపించే రా కార్తీక్ నాగార్జున కెరీర్ మైల్‌స్టోన్ సినిమాకు దర్శకత్వం వహించబోతున్నాడన్న వార్త ఇప్పుడు ఇండస్ట్రీ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. ఇంతకీ రా కార్తీక్ నాగ్ కోసం ఎలాంటి కథను సిద్ధం చేశాడు. కూలీలో తొలిసారి నెగెటివ్ షేడ్స్ ఉన్న పాత్రలో నటించిన నాగార్జున మరి రా కార్తీక్‌తో ఎలాంటి కథ చేయబోతున్నాడన్నది అందరిలో ఉత్కంఠ నెలకొంది.



# క్యూట్ లుక్స్‌తో ఆకట్టుకుంటున్న సమంత



సమంత రూత్ ప్రభు.. 'ఏమాయ చేసావే' సినిమాతో అందర్నీ మాయ చేసి పడేసింది. ఈ హీరోయిన్ ఎంట్రీ ఇచ్చిన మొదటి సినిమాతోనే టాలీవుడ్ లో ఎంతో మంచి పేరు సంపాదించింది.. అలా వరుసగా స్టార్ హీరోలతో అవకాశాలు అందుకొని అద్భుతమైన నటిగా పేరు తెచ్చుకోవడమే కాదు ఇండస్ట్రీలో ఉండే బడా ఫ్యామిలీలోకి కోడలుగా వెళ్ళింది. అలా అక్కినేని వంటి బడా ఫ్యామిలీలోకి కోడలుగా వెళ్లాక సమంత పేరు ప్రఖ్యాతలు మరింత పెరిగాయి. నాగ చైతన్యని పెళ్లి చేసుకున్న తర్వాత కూడా సినిమాల్లో రాణించిన సమంత పెళ్లైన నాలుగేళ్లకు ఏమైందో ఏమో కానీ ఇద్దరి మధ్య విభేదాలు వచ్చి విడాకులు తీసుకున్నారు. విడాకుల తర్వాత సమంత సినీ కెరీర్ చాలా వరకు నష్టపోయింది. అదే సమయంలో మయోసైటిస్ వ్యాధి ఆమె జీవితాన్ని తలకిందులు చేసింది. ఈ వ్యాధి వల్ల చాలా సంవత్సరాలు ఇండస్ట్రీకి దూరమైంది కూడా. అప్పుడప్పుడు సినిమాలతో పలకరించినప్పటికీ ఆ సినిమాలు ఆకట్టుకోలేదు. ఇదిలా ఉంటే వ్యాధి నుండి బయటపడ్డ సమంత మళ్ళీ తన అందంపై కాన్సంట్రేషన్ చేసింది. ఎప్పుడు జిమ్ లోనే గడుపుతూ మునపటి రూపాన్ని తెచ్చుకునేందుకు తెగ కష్టపడుతుంది. అటు సోషల్ మీడియాలో కూడా యాక్టివ్ గా ఉంటూ తన గ్లామర్ ఫోటోలు అలాగే తాను ప్రమోట్ చేసే ఉత్పత్తులకు సంబంధించిన విషయాలను కూడా షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటోంది. ఈ క్రమంలోనే తాజాగా సమంత తనకి సంబంధించిన కొన్ని క్యూట్ ఫొటోస్ ని సోషల్ మీడియాలో షేర్ చేసింది. ఈ ఫొటోస్ లో సమంత క్యూట్ లుక్ కి చాలా మంది ఫిదా అవుతున్నారు.

# సైయారా మోజులో కొట్టుకుపోయిన తన్వి ది గ్రేట్

### శ్రమ వృధా అయ్యిందంటూ అనుపమ్ ఖేర్ ఆవేదన

ఇటీవల విడుదలై యూత్‌లో మంచి క్రేజ్ సంపాదించుకున్న చిత్రం 'సైయారా' . చిన్న సినిమాగా వచ్చి భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. అయితే ఈ విజయం పై ప్రముఖ నటుడు, దర్శకుడు అనుపమ్ ఖేర్ కొంత అసమనంగా ఉన్నారు. కారణం తాను దర్శకత్వం వహించిన 'తన్వి ది గ్రేట్' కూడా అదే రోజు విడుదలైంది, కానీ 'సైయారా' హిట్ కావడంతో..తన సినిమా ఎవరు గుర్తించలేదు..దీంతో 'తన్వి ది గ్రేట్' కోసం నాలుగేళ్లు కష్టపడ్డాను. ఒక సంవత్సరం స్క్రిప్ట్ రాయడానికి, ఇంకో సంవత్సరం సంగీతానికి సమయం కేటాయించాను. కానీ 'సైయారా' తో పాటు- మా సినిమా విడుదల కావడం దురదృష్టం 'తన్వి ది గ్రేట్' డిజాస్టర్‌గా మిగిలిపోయింది. నా వెంట ఉన్న 200 మందికి పైగా టీమ్ సభ్యుల కష్టం వృధా అయిందని అనుపమ్ చెప్పారు. అదే సందర్భంలో ఆయన సినిమా ఎదుర్కొన్న ఇబ్బందులు గురించి కూడా ప్రస్తావించారు.. విడుదలకు ముందే ఆర్థిక సమస్యలు ఎదుర్కొన్నాం. భారీ బడ్జెట్ కావడంతో ఖర్చుల కోసం స్నేహితుల సహాయం తీసుకున్నా. ఈ చిత్రాన్ని కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్లో ప్రదర్శించాం, రాష్ట్రపతికి కూడా చూపించాం. అందరూ ప్రశంసించారు కానీ, ప్రేక్షకులు మాత్రం గుర్తించలేదు.. ఒకటి మాత్రం అర్థం అయింది. ప్రపంచం ఒక ప్రేమకథను చూడాలనుకుంది. అందుకే 'సైయారా' విజయాన్ని సొంతం చేసుకుంది. ఇండస్ట్రీలో పరిస్థితులు ఇలాగే ఉంటాయి. రెండు సినిమాలు ఒకేసారి విడుదలైతే, విజయం సాధించిన చిత్రం కోసం.. ఇంకో సినిమా 400 థియేటర్లలో రిలీజ్ అయిన కూడా పట్టించుకోరని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.




Printed, Published by **Mohammed Murthuza.** Printed at Vivek Art Printers APHP SHOP NO.12, OSMANIA UNVERSITY ROAD,HYDERABAD. PUBLISHED ROOM NO.10, Ground Flour, Budha Bhavan, M.G.Road, Secunderabad -03. Ali Publication, Hyderabad. www.samayam.net Mobile No. **98660 19778, 89789 60131**